తిరుమల తిరుపతి దేవస్థానములు

సప్తగిరి

సచిత్రమాసపత్రిక

ఏప్రిల్ 2017 వెల రూ.5/-





ఒంటిమిట్ట
శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు

2017 ఏప్రిల్ 04 నుండి 13 వరకు

04-04-2017 మంగళవారం
పగలు: వ్యాసాభిషేకం
రాత్రి: అంకురార్పణం

05-04-2017 బుధవారం
పగలు: ధ్వజారోహణం
రాత్రి: శేషవాహనం

06-04-2017 గురువారం
పగలు: వేణుగానాలంకారం
రాత్రి: హంసవాహనం

07-04-2017 శుక్రవారం
పగలు: వటపత్రశాయి అలంకారం
రాత్రి: సింహవాహనం

08-04-2017 శనివారం
పగలు: నవనీత కృష్ణాలంకారం
రాత్రి: హనుమత్సేవ

09-04-2017 ఆదివారం
పగలు: మోహినీసేవ
రాత్రి: గరుడసేవ

10-04-2017 సోమవారం
పగలు: శివధనుర్బాణాలంకారం
రాత్రి: ఎదుర్కోలు, కల్యాణోత్సవం, గజవాహనం

11-04-2017 మంగళవారం
పగలు: రథోత్సవం

12-04-2017 బుధవారం
పగలు: కాళీయమర్దనాలంకారం
రాత్రి: అశ్వవాహనం

13-04-2017 గురువారం
పగలు: చక్రతీర్థం
రాత్రి: ధ్వజావరోహణం

భగవద్గీత



శ్లోకం : విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పణ్డితాః సమదర్శినః ॥
(అధ్యాయం - 05, శ్లోకం - 18)

ప్రతిపదార్థం :

విద్యావినయసంపన్నే= విద్య, వినయము గలిగి యున్నట్టి; బ్రాహ్మణే= బ్రాహ్మణునియందును; గవి= గోవునందును; హస్తిని= ఏనుగునందును; శుని చ ఏవ= కుక్కయందును; శ్వపాకే చ=కుక్క మాంసము వండి తిను చండాలునియందును; సమదర్శినః = సమదృష్టి కలవాడు (వారిని సమముగా చూచువాడు); పండితాః=జ్ఞానులు అని చెప్పబడుతారు.

భావం :

విద్య, వినయంకల్గియున్న బ్రాహ్మణునియందును, గోవునందును, ఏనుగునందును, కుక్కయందును, కుక్కమాంసాన్ని వండుకొని తిను చండాలుని యందును సమదృష్టి కలవారే (వారిని సమంగా చూసేవారే) జ్ఞానులు (ఆత్మానుభవం కలవారు) అని చెప్పబడుతారు అని భావం.

- శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారి 'గీతామకరందము'నుండి

పరమాన్నమున పరగ జనించిన పరబ్రహ్మము

రాముడు రాఘవుడు రవికులుడితడు
భూమిజకు పతియైన పురుష నిధానము

అరయ పుత్రకామేష్టియందు పరమాన్నమున
పరగ జనించిన పరబ్రహ్మము
సురల రక్షింపగ నసురల శిక్షింపగ
తిరమై ఉదయించిన దివ్యతేజము

చింతించే యోగీంద్రుల చిత్త సరోజములలో
సంతతము నిలిచిన సాకారము
వింతలుగా మునులెల్ల వెదక నే యట్టి
కాంతుల చెన్ను మీరిన కైవల్యపదము

వేద వేదాంతములందు విజ్ఞానశాస్త్రములందు
పాదుకొన పలికేటి పరమార్థము
పోదితో శ్రీవేంకటాద్రి పొంచి విజనగరాన
ఆదికి అనాదియైన అర్చావతారము

(సంపుటం - 04, సంకీర్తన - 169)



సూర్యవంశతేజుడైనవాడూ, భూమండలాన్నంతా ఏలిన ఘనచక్రవర్తీ, కౌసల్యా దశరథులకు పుత్రకామేష్టియాగంలో తీసుకొన్న పరమాన్న ప్రసాదవరంలో ఆవిర్భవించిన పరమదైవతమూర్తీ, సన్మార్గరక్షణ దుర్మార్గశిక్షణకై అవతరించిన దివ్యతేజోమయమూర్తీ, నిత్యమూ యోగీశ్వరుల మనమున నిలిచియుండే ధ్యానమంత్ర సాకారమూర్తీ, రామదర్శనానికి తపించే మునులకు ముక్తిని ప్రసాదించే దర్శనాభయప్రదాతమూర్తీ, వేదవేదాంగాలు, విజ్ఞానశాస్త్రాలందు పరమార్థస్వరూపమైయున్న ఓంకార ప్రణవమూర్తీ, సృష్టి ఆదికే ఆదియైనవాడూ ఐన 'శ్రీరాముడు' అర్చావతారమూర్తియై శ్రీవేంకటాద్రిపై కొలువై ఉన్నాడు అంటూ అన్నమయ్య ఘనంగా ఈ కీర్తనలో కీర్తించాడు.

పవిత్రాతిపవిత్రమైనరోజు

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిసన్నిధానంలో ప్రతి సంవత్సరం చైత్రశుద్ధనవమీశుభదినంనందు శ్రీరామస్వామి వారికి ఆస్థానం జరుగుతుంది.

త్రేతాయుగంనందు శ్రీమహావిష్ణువు అయోధ్యపురవాసుల పూర్వజన్మఫలంవల్ల, కౌసల్యాదశరథుల తపోఫలంతో సూర్య వంశంనందు, చైత్రశుద్ధనవమీశుభదినంనందు, పునర్వసు నక్షత్రంలో, కర్కాటకలగ్నమందు శ్రీరాముడిగా అవ తరించాడు. అందుకే చైత్రశుద్ధనవమీదినం ఎంతో పవిత్రాతిపవిత్రమైంది. ఈ రోజున సాయంకాలం శ్రీరామస్వామివారికి నాల్గువీథుల్లో, సర్వపరివారా లతోనూ, మంగళవాయిద్యాలతోను హనుమద్వాహనోత్సవం జరుగుతుంది.

ఆ తర్వాత శ్రీస్వామివారి బంగారువాకిలిముందు సర్వ భూపాలవాహనంలో శ్రీరామస్వామివారు, శ్రీసీతాదేవి, శ్రీలక్ష్మణ స్వామివారు ఆస్థానానికై వేంచేస్తారు. శ్రీఆంజనేయస్వామి మరొక పీఠంమీద దక్షిణాభిముఖంగా వేంచేస్తారు. ఆ సమయంలో ఆస్థానమండపం శ్రీస్వామివార్లతోను, సపరివారంతోను, కైంకర్య పరులతోను, అధికారులతోను, భక్తజనంతోను నిండుగా ఉంటుంది. చూపరులకు అది అయోధ్యానగరమందు శ్రీరాముని ఆస్థానంలాగా కనువిందు చేస్తుంది. అంతట శ్రీరామస్వామి వారికి ఆరాధనం జరుగుతుంది. ప్రసాదం నివేదిస్తారు. అక్షతారో పణం జరుగుతుంది.

ఏప్రిల్ - 05
శ్రీరామనవమి ఆస్థానోత్సవం సందర్భంగా...

తర్వాత శ్రీరామస్వామివారి పాదారవిందములయం దుంచిన శ్రీరామాయణాన్ని ఆరాధకులు, మిరాశీదార్లకు ఇస్తారు. వారు సంప్రదాయానుసారంగా శ్రీరామజన నాన్ని అతి మనోహరంగా, శ్రావ్యంగా పురాణ కాలక్షేపం గావిస్తారు. పిమ్మట వారికి బహు మానమిస్తారు. ఆ తర్వాత శ్రీస్వామివారికి హారతులైన పిమ్మట శ్రీజియ్యంగారువారికి, సర్కారువారికి మర్యా దలు జరుగుతాయి. ఆస్థానమర్యాదలప్రకారం గోష్ఠికి చందన తాంబూలప్రసాద వినియోగం జరుగుతుంది. తర్వాత శ్రీరామ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామివారలు కొలువుచాలించి శ్రీవారి సన్నిధికి వేంచేస్తారు. ఇదీ తిరుమలలో జరిగే శ్రీరామనవమి ఆస్థానోత్సవం.

శ్రీరామపట్టాభిషేకోత్సవము చూతము రారండి!!

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిసన్నిధానంలో ప్రతిసంవత్సరం చైత్రశుద్ధదశమీశుభదినం శ్రీరామస్వామివారికి పట్టాభిషేకోత్సవాస్థానం జరుగుతుంది.

శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రాతఃకాలారాధనం, మాధ్యాహ్నికారాధనం పూర్తైన తర్వాత సాయంకాలం శ్రీసీతా రామలక్ష్మణులను ఒక బంగారుతిరుచ్చిలోను, ఆంజనేయస్వామి వారిని ఇంకొక తిరుచ్చిలోను వేంచేపు చేస్తారు. ఆ సమయంలో విశేషాభరణాలు, వస్త్రాలు, పుష్పమాలికలతో అలంకరి స్తారు. శ్రీరామస్వామివారికి, శ్రీఆంజనేయస్వామి వారు అభిముఖంగా ఉండేట్లు ఏర్పాటు చేస్తారు. అలా నాలుగువీథుల్లో, సర్వపరివారాలతో, మంగళ వాద్యాలతో ఉత్సవం జరుగుతుంది. పిమ్మట శ్రీస్వామివారు బంగారువాకిలి ముందున్న ఆస్థానమండపంలో సర్వభూపాల వాహనంలో వేంచేస్తారు. కపికులచక్రవర్తి సుగ్రీవుడు, యువరాజు అంగదుడు, శ్రీఆంజనేయస్వామివారు శ్రీవారికి ఎడమవైపు దక్షిణాభిముఖంగా వేరు పీఠాలమీద వేంచేస్తారు. ఆస్థానమందు ఆరాధనం, ఆరగింపు జరుగుతుంది. లోకరక్షణార్థమై శ్రీసీతా దేవితో రత్నఖచితసింహాసనం అలంకరించిన శ్రీరామచక్రవర్తి యొక్క పట్టాభిషేకమంగళములను పౌరాణికులు శ్రీరామచంద్రుని పాదారవిందములవద్దనున్న శ్రీమద్రామాయణంలోని శ్రీరామ పట్టాభిషేకఘట్టాన్ని పురాణ కాలక్షేపం చేస్తారు. ఆ సమయంన శ్రీరామచక్రవర్తిపాదాలవద్దనున్న పుష్పమాలికలను, రత్నహారా లను సుగ్రీవాంగద ఆంజనేయస్వామివారలకు సమర్పి స్తారు. మర్యాదలు జరుగుతాయి. ఆపై హార తులు జరుగుతాయి. తర్వాత చందన తాంబూల ప్రసాదవినియోగం జరుగుతుంది.

ఏప్రిల్ - 06
శ్రీరామపట్టాభిషేకాస్థానోత్సవం సందర్భంగా..

ఆస్థానమర్యాదపూర్వకంగా గోష్ఠి జరుగుతుంది. ఆ తర్వాత శ్రీవార్లు శ్రీస్వామివారిసన్నిధిలోకి వేంచేస్తారు. ఇదీ తిరుమల ఆలయంలో జరిగే శ్రీరామస్వామివారి పట్టాభిషేకోత్సవాస్థానం.

సవరణ

గత నెల మార్చి పత్రికలో 49వ పుటలో తెప్పోత్సవ దృశ్యాలు 30వ పుటకు బదులు 55వ పుట అని ముద్రించబడింది. అలాగే 53వ పుటలో ప్రశ్నావళిలో 3వ ప్రశ్న జవాబులో చైనాకి బదులుగా చెన్నై అని పాఠకులు చదువుకోగలరు.

తిరుమల తిరుపతి దేవస్థానముల సచిత్ర మాసపత్రిక

సప్తగిరి

సంపుటి : 47 ఏప్రిల్, 2017 సంచిక : 11



వేంకటాద్రిసమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన ।
వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి ॥

గౌరవ సంపాదకుడు
డా॥ డి. సాంబశివరావు, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి, తి.తి.దేవస్థానములు.

పర్యవేక్షకుడు
శ్రీ ఎన్.ముక్తేశ్వరరావు, ఐ.ఏ.ఎస్. (విశ్రాంత),
విశేషాధికారి, ప్రాజెక్టులు, తి.తి.దే.

ప్రచురణకర్త-ప్రధాన సంపాదకుడు
డా॥ కె.రాధారమణ, ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.,

ఉపసంపాదకులు
డా॥ అల్లాడి సంధ్య,
ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.జి.డిప్లొమా ఇన్ జర్నలిజం
డా॥ కంపల్లె రవిచంద్రన్,
ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.,
శ్రీమతి మొలకా ఉత్తరఫల్గుణి,
ఎం.ఏ., ఎం.ఇడి., ఎం.సి.జె., ఎల్.పి.టి.,

ముద్రాపకుడు
డా॥ టి. రవి, ఎం.ఏ., పిహెచ్.డి.,
పౌరసంబంధాధికారి, తి.తి.దే., తిరుపతి &
ఉపకార్యనిర్వహణాధికారి
(ప్రచురణలు & ముద్రణాలయం) ఎఫ్.ఏ.సి., తి.తి.దే., తిరుపతి

చిత్రకారుడు
శ్రీ పి.శివప్రసాద్, తి.తి.దే., తిరుపతి.

ఫోటోలు
శ్రీ పి.ఎన్.శేఖర్, ఫోటోగ్రాఫర్, తి.తి.దే.
శ్రీ పి.వెంకట్రమణ, సహాయఫోటోగ్రాఫర్, తి.తి.దే.,

సప్తగిరి మాస పత్రిక

ఇతర వివరాలకు
0877-2264543

విడి ప్రతి : రూ. 5/-
సం॥ చందా : రూ. 60/-
జీవిత చందా : రూ. 500/-
విదేశాలకు సం॥చందా : రూ. 850/-

ఈ నెలలో....

ముఖచిత్రం : ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామివారు, సీతమ్మవారు
వెనుక చిత్రం : శ్రీరామపట్టాభిషేకం

వెబ్‌సైట్- www.tirumala.org, www.tirupati.org; ఆన్‌లైన్ సేవలు/వసతిసౌకర్యం కొరకు- www.ttdsevaonline.com

మానవాళికి మార్గదర్శనం!

సృష్టి మొదలునుంచి ఇప్పటిదాకా దేవతలలో, ఋషులలో, మానవులలో కోటానుకోట్ల పెళ్ళిళ్ళు జరిగాయి. సంబరాలు జరిగాయి. కాని కల్యాణం అనే మాట వస్తే మాత్రం అందరి నోటా సీతారాముల కల్యాణం గురించిన మాటలే మాట్లాడే వారు. మన సంప్రదాయంలో చాల ప్రాంతాలలో రామయ్యతండ్రికి సీతమ్మ తల్లికి గుప్పెడు అక్షతలు పడిన తర్వాతే అన్ని ఊళ్ళలోను, ఇళ్ళలోను పెళ్లిసంబరాలు మొదలౌతాయి.

ఉగాది ప్రారంభంనుండే వసంతఋతువుప్రారంభంతో మానవజీవితంకూడా నవవసంతంగా నిరంతరం శోభిల్లాలనే ఆకాంక్షతో వసంతనవరాత్రులను మనం జరుపుకుంటాం. ఈ వసంతనవరాత్రులలో చివరిరోజైన నవమిరోజును పురస్కరించుకుని లోకకల్యాణం కోరుతూ సీతారాముల కల్యాణం జరపటం ఒక ప్రసిద్ధ ఆచారంగా ఉంది. శ్రీరామచంద్రునికి నిండుపున్నమివేళ కల్యాణవేడుకలు జరపటం ఒంటిమిట్టక్షేత్ర ప్రత్యేకత. జాంబవంతునిచే ప్రతిష్ఠించబడిన ఒంటిమిట్ట శ్రీకోదండరామ ఆలయంలో శ్రీరామనవమినుంచి తొమ్మిదిరోజులపాటు బ్రహ్మోత్సవాలు తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యవంలో రాష్ట్రప్రభుత్వ అధికార లాంఛనాలతో వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. చూసేవారికి అవి కన్నుల పండుగే.

యుగయుగాన, జగజగాన రామయ్యకథ మానవాళికంతటికీ మార్గదర్శనం చేస్తూనే ఉంటుంది. ఒక పరిపూర్ణవ్యక్తిత్వంగలవానిగాను, పుత్రునిగా, అన్నగా, భర్తగా, మిత్రునిగా, వీరునిగా, రాజుగా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన మర్యాదాపురుషోత్తముడు రాముడు. అంతేకాదు, కుటుంబ జీవితానికి, ఆదర్శ దాంపత్యానికి, సత్యపరాక్రమానికి, సుపరిపాలనకు, శరణన్న సమస్త జీవకోటికి అభయహస్తం ఇచ్చి ఆదుకోవటానికి... ఇలా ఎన్నిటికో కొండగుర్తు శ్రీరాముని దివ్యచరితం.

కష్టాలకడలిని దాటి సత్యం, ధర్మం ఇరుప్రక్కల నడుస్తుండగా లోకపావనియైన సీతను చేపట్టి లోకకంటకుడైన రావణాసురుని సంహరించి, తండ్రికిచ్చిన మాట చెల్లించుకుని, రాజంటే రాముడే, రాజ్యం అంటే రామరాజ్యమే అని నేటికీ గుర్తుండిపోయేటట్లుగా భారతీయులందరి మనసులలోను చెరగనిముద్ర వేసుకున్నది శ్రీరామపట్టాభిషేక చిత్రం. ఇది చూసిన మానవజాతికి నిరంతరం కొండంతస్ఫూర్తిని అందిస్తూనే ఉంటుంది.

భగవద్రామానుజుల సహస్రాబ్దిఉత్సవాలుకూడా ఉజ్జ్వలసమారోహంవైపు నడుస్తున్నాయి. శ్రీరామానుజులు సమస్తప్రాణులకు శరణాగతియే మోక్షోపాయమని చాటిచెప్పినరోజైన సౌరమాన పంగుని ఉత్తర నక్షత్రం కూడా ఈ నెలలోనే రావటం మరింత విశేషం.

ఈ నెలలో ఆరంభమైన వసంతఋతువు అందరి జీవనాలలో భక్తిసుమపరిమళాలను వెదజల్లాలని, అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కలియుగవరదుడైన శ్రీవేంకటాద్రిరాముని కరుణాకటాక్షాలకు అందరూ పాత్రులు కావాలని సప్తగిరి సభక్తికంగా ప్రార్థిస్తున్నది.



రాజీవలోచనుడు

- కే.శే. డా॥కరుణశ్రీ

ఏప్రిల్ - 05
శ్రీరామనవమి
సందర్భంగా...

ఊన షోడశ వర్షో మే రామో రాజీవలోచనః
న యుద్ధయోగ్యతా మస్య పశ్యామి సహ రాక్షసైః ॥

ఇది 'మధురం మధురాక్షర'మైన వాల్మీకి రామాయణంలోని శ్లోకం. దశరథమహారాజు విశ్వామిత్ర మహర్షితో అన్నది.

విశ్వామిత్రుడు కార్యార్థి అయి దశరథుని దగ్గరకు వస్తాడు. దశరథుడు "మీకేం కావాలో చెప్పండి. ఇస్తాను" అంటాడు.


విశ్వామిత్రుడు "రాక్షసులు నా యజ్ఞాన్ని ధ్వంసం చేస్తున్నారు. మీ రాముణ్ణి నాతో పంపు. రాక్షససంహారం గావించి, యజ్ఞసంరక్షణ చేసి వస్తాడు" అని చెబుతాడు.

అప్పుడు దశరథుడు "నా రాముడు చిన్నవాడు. నేనే వచ్చి రాక్షసులను చంపి, మీ యజ్ఞాన్ని కాపాడుతాను" అంటాడు.

"ఆ పని నీవల్ల అయ్యేది కాదు. వాగ్దానం చేసిన ప్రకారం రాముణ్ణి పంపితీరాలి. పని పూర్తి కాగానే మీ రామభద్రుణ్ణి నీకు భద్రంగా అప్పగిస్తాను" అంటాడు విశ్వామిత్రుడు.

ఆ సందర్భంలో దశరథుడు విశ్వామిత్రుణ్ణి బతిమాలుతూ పై శ్లోకంలో చెప్పినట్లు ఈ విధంగా అంటాడు.

"పదహారేళ్ళు కూడా సరిగా రాని నా రాముడు - కమలాలవంటి కన్నులున్న - నా శ్రీరాముడు ఆ రాక్షసులను ఎదిరించి యుద్ధం చేస్తాడనే నమ్మకం నాకే మాత్రమూ కలగటం లేదు" అని ప్రాధేయపడతాడు ఆ మహారాజు.



ఈ శ్లోకంలో చాలా చమత్కారం ఉంది. వాళ్లు రాక్షసులు. మా రాముడో రాజీవలోచనుడు. వాళ్లతో మా వాడు ఎట్లా యుద్ధం చేస్తాడని దశరథుని ఆందోళన. రాక్షసులు రజనీచరులు-నిశాచరులు-అంటే రాత్రిళ్లు సంచరించేవారు. మరి మా రాముడే రాజీవలోచనుడు అంటే పద్మాలవంటికన్నులు గల పసివాడు. పద్మాలు పగలంతా వికసించిఉంటాయి. రాత్రి రాగానే ముకుళించుకుపోతాయి.

రాజీవలోచనుడైన మా రాముడు రాత్రి రాగానే కళ్లు మూసుకొని నిద్రపోతాడు. ఇంతటి పసివాడు రాత్రి పడగానే కన్నులు మూసుకొని నిద్రించే రాజీవలోచనుడు రాత్రించరులైన రాక్షసులను రణరంగంలో ఢీకొని యుద్ధంచేసి జయించటం అసాధ్యం, అసంభవం-అని దశరథుని భావం,

ఈ ధ్వని చమత్కారమంతా "రామో రాజీవలోచనః" అన్న మాటల్లో ఉంది. ఇంతటి అల్పాక్షరాలలో అంతటి అనల్పార్థాన్ని ఇమిడ్చిచెప్పాడు ఆదికవి వాల్మీకి. అందుకనే-

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం
ఆరుహ్య కవితా శాఖాం వందేవాల్మీకి కోకిలమ్॥

- అని ఆ మహాకవికి తరువాతి కవులు అంజలి ఘటించారు.

సీతారామలక్ష్మణులు ఒకే శిలలో మలచబడ్డారనీ, ఒకే పీఠంలో కొలువై ఉన్నారనీ, రాముడు ఒకటే మాట, ఒకటే బాణం, ఒకటే సతి అని చాటాడనీ, ఒకే ఒక్క బాణంతోనే దాహార్తికై ఒక తీర్థాన్నే సృష్టించాడనీ, కొండకోనల మధ్య మిట్టపైన దేవాలయం నిర్మింపబడిందనీ, ఈ స్థలంలోనే మృకండుముని యజ్ఞ యాగాదులను భగ్నం చేసే రాక్షసులందరినీ కూడా ఒకే ఒక బాణంతోనే సంహరించాడనీ, ఇలా అనేక కథనాలతో వివరించబడింది కాబట్టి దీనికి ఒంటిమిట్ట అనే పేరు సార్థకమైందనీ పురజనులమాట. ఒక్కసారి ఈ పవిత్రక్షేత్రాన్ని దర్శిస్తే చాలు పరమపుణ్యప్రాప్తి కల్గుతుందని పెద్దలమాట. అలాంటి ఈ క్షేత్రాన్ని తిరుమలతిరుపతిదేవస్థానము పురాతన ఆలయ పరిరక్షణలో భాగంగా పురోభివృద్ధిదిశగా ఎన్నో అభివృద్ధి ప్రణాళికలు చేపట్టింది. శరవేగంగా జీర్ణోద్ధరణపనులు గావిస్తూ ఒంటిమిట్టకు ఎనలేని ప్రాచుర్యాన్ని కల్పించటానికై సమాయత్తమౌతోంది. ఆ కోవలో ఒంటిమిట్ట ఆలయవిశేషాలు కొంత తెలుసుకుందాం.



ఒంటిమిట్ట క్షేత్రం - దర్శనీయ పవిత్రం

– శ్రీమతి మొలకా ఉత్తరఫల్గుణి

ఏప్రిల్ 05నుండి 13వరకు ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలసందర్భంగా...

ఒంటిమిట్ట ఎక్కడుందంటే....

శ్రీరాముని పాదస్పర్శతో పవిత్రమైనప్రదేశాల్లో కడపసమీపంలో దండకారణ్యప్రాంతంలో ఉన్న ఒంటిమిట్ట ఒకటిగా చెప్పుకోవచ్చు. మహారాజైన పరీక్షితుణ్ణి క్షణికావేశంలో శపించానే అంటూ శృంగిముని పశ్చాత్తాపంతో తపమాచరించడానికి ఈ కొండకే వచ్చాడు. అందుకే దీనికి శృంగిశైలమని పేరు. ఒంటిమిట్ట కోదండరామాలయంలో సీతారామలక్ష్మణులు ఒకేశిలపై ప్రతిష్ఠించబడ్డారు. కాబట్టి ఈ గ్రామానికి ఏకశిలానగరమని మరోపేరు. సుప్రసిద్ధ ప్రాచీన శ్రీరామదేవాలయాల్లో గొప్ప పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచింది ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయం. ఇది వై.యస్.ఆర్. కడపజిల్లా, ఒంటిమిట్టగ్రామంనందుంది.


రమణీయశిల్పసంపద

ఈ ఒంటిమిట్ట అనేది కడపనుండి రాజంపేట వెళ్లేమార్గంలో ఉంది. చాలాదూరంనుండే ఎత్తైన గోపురాలతో, సువిశాలమైనప్రాంగణంలో సుందరశిల్పాలతో రమణీయమైన నిర్మాణం మనకు కనిపిస్తుంది. ఈ ఆలయం చూపరులకు ఎంతో నయనానందకరంగా ఉంటుంది. ఈ ఆలయం గర్భగుడిలో ఒకేశిలపై సీతారామలక్ష్మణుల నిలువెత్తువిగ్రహాలు సుందరంగా మలచబడి శోభాయమానంగా ఉన్నాయి.

దేవాలయ ముఖద్వారానికి ఎదురుగా శ్రీసంజీవరాయస్వామి ఆలయం ఉంది. ఇది మూడు దఫాలుగా నిర్మించినట్లు ఆలయముఖమండపంలో దేవాలయ చరిత్ర తెలిపే శాసనాలు, 11వశతాబ్దంనాటి శిల్పాలు, శ్రీకోదండ రామాలయ మహాగోపుర ఉత్తరభాగంలో రెండు శాసనాలున్నాయి. ఆలయముఖమండపంలో రామాయణ, మహాభారతకథలు మరియు దశావతారాలు, వటపత్రశాయి, ఆంజనేయస్వామి వారధికట్టడానికి గుండ్రాళ్లు వేస్తున్నట్లున్న దృశ్యం, బాలకృష్ణుడు గోవర్ధనగిరినెత్తినట్లున్నదృశ్యం, లక్ష్మణుడు

విజయం సాధనతోనే సాధ్యమవుతుంది

మూర్ఛపోయినట్లున్నదృశ్యం, సీతాదేవికి ఆంజనేయస్వామి అంగుళీయకమిచ్చేదృశ్యం, శ్రీకృష్ణుని కాళియమర్దనం, బాలకృష్ణుడు పూతనను సంహరించే దృశ్యం, ఇంకనూ ఎన్నోరకాలైన నర్తకీనర్తకుల చిత్రాలు చూడముచ్చటగా ఉన్నాయి. ఎత్తైన కల్యాణ మంటపంలో సీతారాముల వివాహానికి ముందు జరిగే ఎదురుకోలు మండపాలు, 160అడుగుల ఎత్తైన గాలి గోపురం, ముఖమండపంలో ఒకే రాతిపై ఏనుగు, ఆవు మొదలైన శిల్పాలున్నాయి.



పాపం జంతువులకు దాహమేస్తే....

త్రేతాయుగకాలంలో మృకండుమహర్షి, శృంగి మహర్షి అనేవారు యాగం చేయ తలపెట్టారు. అలా ఎప్పుడు చేయాలన్నా రాక్షసులొచ్చి ఆ యాగానికి భంగం కలిగించేవారు. అప్పుడు వారు బాధపడ్తూ శ్రీరామునితో తమ యాగాన్ని పరిరక్షించుమని మొరపెట్టుకున్నారు. ఆ మొరనాలకించి శ్రీరాముడు సీతాలక్ష్మణులతో కలసి కోదండము, అమ్ములపొది, ఒక పిడిబాకును ఆయుధాలుగా తీసుకొచ్చి ఆ రాక్షసులను సంహరించి యాగాన్ని సంరక్షించాడు.

ఆ కోవలో ఆ పరిసరప్రాంతాల్లో సంచరిస్తూండగా సీతాదేవి రామునితో స్వామీ! పాపం జంతువులకు దాహమేస్తే తాగడానికి నీళ్లు కూడా లేవే ఇక్కడ అని బాధపడింది. ఆ మాటలకు సీతకు దాహంగా ఉందేమోనని రాముడు ఒకేఒక్క బాణంతో పాతాళంలో నీటిని పైకి రప్పించాడు.

ఆ ధారకు 'రామతీర్థం' అనీ, లక్ష్మణుడు వేసిన బాణధాటికి వచ్చిన నీటిధారకు 'లక్ష్మణతీర్థం' అనే పేర్లొచ్చాయి.

జాంబవంతప్రతిష్ఠ

అలా ఆ తర్వాత జాంబవంతుడు ఆంజనేయునితో కలిసి సీతారామలక్ష్మణమూర్తులను ఒకేరాతిపై ప్రతిష్ఠింపజేశాడు. అలా జాంబవంతుడు ప్రతిష్ఠించాడు కాబట్టి దీనికి 'జాంబవంతప్రతిష్ఠ' అని పేరు. ఆంజనేయుడికన్నా జాంబవంతుడు పెద్దవాడు. ఇక్కడ ఆంజనేయస్వామి విగ్రహ ముండదు.

సదాశివరాయలకాలంలో....

ఇక చారిత్రకంగా చెప్పుకున్నట్లైతే విజయనగర పరిపాలనాధీశుడు సదాశివరాయలకాలంలో ఈ క్షేత్రం మహావైభవంగా ఉండేదని పదహారవశతాబ్దంనాటి రెండు శిలాశాసనాలు ఈ రఘునాథస్వామి ఆలయప్రాంగణంలోనే ఉన్నాయి.

క్రీ.శ.15వశతాబ్దికి చెందిన ప్రౌఢదేవరాయల ఆస్థానకవి అయ్యలరాజ త్రిపురాంతకుడు "ఒంటిమిట్ట రఘువీరజానకీనాయక" అనే మకుటంతో శతకం రచించి ఇక్కడి స్వామిని సేవించారు. ఇకపోతే మహాకవి పోతన భాగవత రచన కూడా ఒంటిమిట్టలోనే గావించాడని కొందరిమాట.

మంచిమనిషి ఆలోచన ఎప్పుడూ వృథా కాదు

ఇక్కడే పోతనవిగ్రహాన్ని "ఇమ్మనురాజేశ్వరాధముల" అనే పద్యం చెక్కించి ప్రతిష్ఠించారు. ఈ ఆలయం సమీపంలోనే 'పోతనమడి' అనే ఒక పొలము ఈనాటికీ ఆ పేరుతోనే పిలువబడుతోంది. శ్రీరామాభ్యుదయకర్త అయ్యలరాజు రామభద్రుడు ఒంటిమిట్ట నివాసియే. ఈయన చిన్నతనం లోనే సీతమ్మవారి కృపకు పాత్రుడైనాడని చెప్తారు.

'ఇమాంబేగ్' అనే ముస్లింప్రభువు, హరిజనుడైన 'ఓబన్న' అనే భక్తుడు స్వామివారి మహిమల్ని లోకానికి తెలియజేశారని వారిపేరిట "ఇమాంబేగ్‌బావి", "ఓబన్న స్తంభము" అని నేటికీ వారి స్మృత్యర్థంగా చిహ్నాలుగా నిలిచి యున్నాయి. శ్రీరఘునాయకస్వామిఆలయానికి అభి ముఖంగా ఉన్న ఆంజనేయుడు 'సంజీవరాయుడు'గా ఇక్కడ వెలసియున్నాడు.

టెంకాయచిప్పే భిక్షాపాత్రగా....

ఇకపోతే ఈ కాలంలో ఒంటిమిట్ట రఘునాథ స్వామిని సేవించిన మహాతపస్వి వాసుదాసుగా ప్రఖ్యాతి గాంచిన ఆంధ్రవాల్మీకి 'శ్రీవావిలికొలను సుబ్బారావు' ఒకరు.

ఈయన ఆంధ్రదేశమంతటా సంచారం చేసి వేల కొద్దీ ధనం సేకరించి ఈ ఆలయ మరమ్మతులు చేయించిన ధన్యులు. ఈయన ఒంటిమిట్ట రామాలయ పునరుద్ధరణకై శ్రీముడిపిరి వేంకటసుబ్బారాయుడు అనే వ్యక్తి కొబ్బరి బొండమును రంపంతో కోసి కమండలాకృతిగా చేసిచ్చిన టెంకాయచిప్పతో ఆంధ్ర దేశమంతా కాలినడకనే భిక్ష చేసి సేకరించిన ధనంతో దేవాలయ పునరుద్ధరణ గావించాడు.

ఇంకనూ రథము, రథశాల, స్వామి ఉత్సవ వాహనాలు, ఆభరణాలు మొదలైన కైంకర్యాలన్నీ కూడా గావించాడు. ఆ కోవలోనే వీరు తన పర్యటనలో భాగంగా ఆయా గ్రామ, పట్టణప్రజలు తనపట్ల వ్యవహరించిన తీరును తెలుపుతూ ఒక శతకాన్ని కూడా రచించారు. దానికే 'టెంకాయచిప్ప శతకమ'ని పేరు.


ఇది 06-04- 1925వసంవత్సరంలో ఆలయంలో స్వామి ఎదుట చదివి స్వామికి సమర్పించినట్లు శతకా రంభంలో తెలిపి ఉన్నారు. ఒక పద్యం తానెందుకు భిక్షకు వెళ్తున్నాడో అని ఇలా చక్కగా వ్యక్తీకరించాడు.

అల్ల శ్రీనాథుఁడాదిగా నాంధ్రకవులు
దిగ్విజయమానం దిరిగిరి దేశమెల్ల
రామభిక్షకునై యాంధ్రరాజ్యమెల్ల
గాలినడ సంచరింతుం టెంకాయచిప్ప

అంటే శ్రీనాథుడు మొదలైన కవులంతా కూడా భారతదేశమంతా తిరిగారు. కాని, నేడు శ్రీరామకైంకర్యా నికి రామభిక్షకు ఆంధ్రరాజ్యంలోని పల్లెలు, పట్టణాలు కాలినడకన సంచరిస్తున్నానని తెలిపాడు.

అలా ఒంటిమిట్ట ఆలయ జీర్ణోద్ధరణకు వాసు దాసు సల్పిన కృషి ఎంతో గొప్పది.

అలాంటి శిల్పకళానిలయమైన చారిత్రకప్రాధాన్యం గల ఒంటిమిట్టను ప్రపంచ అగ్రగామి యాత్రాకేంద్రంగా రూపొందించటం ఎంతైనా అవసరం.




పచ్చతోరణం

రామాయణం - మానవతావికాసం

- డా॥ టి.సునీత

శ్రీమద్రామాయణం. ఇతిహాస శ్రేష్ఠం. మన జాతికి మొదటి కావ్యం. దీని రచనకు మూలకారణం క్రౌంచ పక్షి వియోగం. దాని శోకం వాల్మీకిముని గుండెను కదిలించగా ఆయన శోకం శ్లోకం అయింది. అలా ఆ పిట్టకథను పుట్టముని నారద మునీంద్రుని ప్రేరణతో శ్రీమద్రామాయణంగా అందించాడు. వల్మీకభవుడు ఇచ్చిన పట్టుతేనెను ఆస్వాదించినవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు.

వైదికాలైన సామాన్య విశేషరూపాలకు, ధర్మములకు ఎన్నింటికో అద్దం పట్టిన మహాగ్రంథం రామాయణం. ఈ 21వ శతాబ్దంలో మానవుడు చంద్రమండలం మీద అడుగు పెట్టాడు. అంగారకగ్రహం మీదికి ఉపగ్రహాలను పంపిస్తున్నాడు. రేడియోలు, టెలివిజన్లు, విమానాలు, కార్లు, ఫోన్లు వీటితో ఆధునిక మానవుడు సరిక్రొత్త జీవితం గడుపుతున్నాడు. ఈ కాలంలో కూడా యువతీయువకులు తప్పనిసరిగా రామాయణాన్ని చదువవలసిన ఆవశ్యకత ఉన్నది.



కుటుంబ వ్యవస్థ - రామాయణం


భారతదేశంలో కుటుంబవ్యవస్థకు ఒక ప్రాధాన్యత ఉన్నది. భార్యా, భర్త, పిల్లలు, తల్లిదండ్రులు అంతా కలిసి జీవించడమే దాని యొక్క ప్రత్యేకత. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించి, ఒకే మాట మీద జీవిస్తారు. తరాలు మారినా, ఆధునిక భావాలెంతగా వ్యాప్తి చెందినా, కుటుంబంలో తండ్రి పట్ల గౌరవం మిగిలే ఉంది. కుటుంబ యజమానికి ఒక ప్రత్యేక స్థానముంది. ఇక్కడే రామాయణం గుర్తు చేసేది రాముని పితృవాక్య పరిపాలన.

కుటుంబానికి పెద్ద కొడుకుగా, దూరదృష్టితో కుటుంబ గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని, బాధ్యతాయుతమైన ప్రవర్తన రాముడిలో కనిపిస్తుంది. తండ్రి ప్రతిజ్ఞను నెరవేర్చటానికి, ధర్మ బద్ధుడై సత్యాన్ని అతిక్రమించలేక, తనను ప్రేమతో పెంచి, పెద్దచేసి తనవల్ల ఈ విధంగా దుఃఖిస్తున్న తల్లి బాధను చూడలేక మనసులో కలిగిన సంఘర్షణను తనలోనే అణచుకుంటూ తల్లిని ఊరడిస్తాడు.

తనంతటివాడైన లక్ష్మణుడికి, తనకు మధ్య కైక నిర్ణయంతో భేదాభిప్రాయం వస్తే, సహనంతో దూరదృష్టితో ఆలోచించి, శాంతంగా కార్యనిర్ణయం చేసి, తమ్ముడి యొక్క అభిప్రాయాలను మారుస్తాడు. అన్నదమ్ముల మధ్యనున్న భేదాన్ని ఈ విభిన్నమనస్తత్వాలను చూస్తే రామలక్ష్మణులెవరో కాదు మన కుటుంబసభ్యులే అనిపిస్తుంది. అందువల్లనే రామాయణం మనకంత సన్నిహితంగా తోస్తుంది.

రామాయణగాథ నిత్యజీవితంలో మానవుల మీద ఎంత ప్రభావం చూపిస్తుందో చెప్పటానికి ఒక యథార్థసంఘటన ఉదాహరణ. ఒక ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కెనడాదేశంలో మాంట్రీల్ నగరంలో రామాయణోపన్యాసాలిస్తున్నాడు. అచ్చట నివసిస్తున్న భారతీయులు అత్యధికసంఖ్యలో వచ్చి వింటున్నారు, వారిలో ఇరువురు భార్యాభర్తలున్నారు. వారికి ఒక కొడుకు గలిగిన తరువాత 23 ఏళ్ళకు విడాకులు తీసుకున్నారు. అప్పటి నుండి వేరు వేరుగా ఉంటున్నారు. కొడుకు తల్లి దగ్గరే ఉంటున్నాడు.

ప్రసంగంలో భాగంగా ఆఖరు రోజున శ్రీరామపట్టాభిషేకం. ఆనాడు దంపతులైనవారు వచ్చి సీతారాములకు హారతిచ్చి



ఇంతలో రైలు వచ్చింది. జనం కిటకిట లాడుతున్నారు. రైల్లోకి ప్రవేశించడం కష్టంగా ఉంది. ఆ వృద్ధుడు ఎలాగో ఎక్కేశాడు. ఆ యువకుడు గూడా అదే పెట్టెలో ఎక్కాడు. రైలు కదిలింది. అపుడు తేరిపారజూచు కున్నాడా యువకుడు. తన భార్య ఎక్కనే లేదు. ప్లాటు ఫారం మీదనే దిగబడిపోయింది. ఆదుర్దాతో అతడు గొలుసులాగాడు. రైలు ఆగింది. అపుడు దిగివెళ్ళి భార్యతో సహా రైలు ఎక్కాడు.

వృద్ధుడు ఆ యువకునితో "రామా యణం గనుక నీవు చదివిఉంటే ఈ తప్పు చేసేవాడివి కావు. రామాయణంలో సీతా రామలక్ష్మణులను గంగానది దాటించడానికై గుహుడు పడవ తీసుకువచ్చాడు. రాముడు ముందు సీత నెక్కించి తరువాత తాను పడవ ఎక్కాడు. భర్త అయిన వాడు ముందు భార్య క్షేమం విచారించి తరువాత తన అవసరాలు చూచుకోవాలి. ఇది మన సంప్రదాయం. రామాయణం చదివితే నీకు తెలిసేది" అన్నారు. సీత దగ్గరున్నంత వరకు రాముడు గాని, రాముని చెంత నున్నంత వరకు సీతగాని వనవాసక్లేశానికి బాధపడలేదు.

ఇలా కుటుంబంలో తల్లి, తండ్రి, తమ్ముడు, భార్య తనకు ప్రతికూలంగా ఉన్న వ్యక్తులు– వీళ్ళందరి మధ్య, వీళ్ళ వ్యక్తిగత అభిప్రాయాల మధ్య, మమతల మధ్య తాను నిర్ణ యించుకున్న ధర్మమార్గాన్ని విడువని ధీరత్వం రాముడిలో కనిపి స్తుంది. ఏదైనా ఒక సమస్య వచ్చినపుడు, దాన్ని పరిష్కరించటం అంత సులభం కానప్పుడు వ్యక్తి ఏవిధంగా ప్రవర్తించాలో దీని వల్ల తెలుస్తుంది.

దేవుని ఆశీస్సులు పొందవలసినదిగా గురూజీసభలో ప్రకటించారు. ఈ సదవకాశం కోల్పోవడం ఆ భర్తకు ఇష్టంలేదు. వెంటనే మహిళల విభాగంలో కూర్చుని ఉన్న తన ఇది వరకటి భార్య వద్దకు వెళ్ళి మరునాడు హారతివ్వడానికి తన వెంట ఉండమ న్నాడు. "మొదట మీరు ఇంటికి రండి. తర్వాత హారతిద్దాం" అన్న దామె. అతడు మారుమాట్లాడకుండా ఆమె ఇంటికిపోయాడు. కుమా రుడితో భార్యతో కలిసి భోజనం చేశాడు. విడిపోయిన దంపతు లిద్దరూ కలిశారు. మరునాడు శ్రీసీతారాములకు హారతిచ్చారు. విడాకులిచ్చి దూరమైపోయిన దంపతులను కలిపింది రామకథ.

ఇంకొక ప్రత్యక్షసంఘటన. ఉత్తర భారతదేశంలో ఒక రైల్వేస్టేషనులో రైలెక్కడానికి ఇరువురు నవదంపతులు వచ్చారు. రైలు ఇంకారాలేదు. ఎదురుగా స్తంభం దగ్గర ఒక ముసలాయన ఏదో గ్రంథం పారాయణం చేస్తున్నాడు. ఆ యువకుడు మీరేమి పుస్తకం చదువుతున్నారు అని అడిగాడు. ఆయన 'తులసీరామా యణం' ఇప్పటికి నూరుసార్లకుపైగా చదివాను అన్నాడా వృద్ధుడు. ఆ యువకుడు హేళనగా "వేరే పనిలేదా, చదివిన పుస్తకాన్నే ఎన్ని సార్లు చదువుతారు?" లోకంలో ఎన్నో మంచిపుస్తకాలున్నాయి. ఇంత కంటే చాదస్తం ఏముంటుంది?" అన్నాడు. ఆ వృద్ధుడు ఇతని వంక చూసి చిరునవ్వు నవ్వి మరల గ్రంథపఠనంలో మునిగిపోయాడు.

ప్రతివ్యక్తి సత్ప్రవర్తనతో మెలిగితే సమాజం ఎంత సుదృఢంగా ఉంటుందో రామరాజ్యం వల్ల తెలుస్తుంది. రామా యణకాలంలో శ్రీరాముడు పరిపాలనను ధర్మబద్ధంగా చేసినందు వల్ల ఆనాటి సమాజం ఎంత సుభిక్షంగా ఉండిందో అవగతమౌ తుంది. ఆనాటి సమాజం మనకు ఆదర్శప్రాయమైంది.

వ్యక్తులలో మార్పు రావాలంటే, మానవీయ విలువలు పెంపొందాలంటే, మానవతా వికాసం అభివృద్ధి చెందాలంటే అత్యంత ఆవశ్యకమైంది వ్యక్తిత్వ నిర్మాణం, కుటుంబవ్యవస్థ, సమాజ వ్యవస్థ, స్వవృత్తి ధర్మాచరణ, విశ్వజనీనమైన దృష్టి ఈ ఐదుఅంశాలు రామాయణంలో నిరూపించబడ్డాయి. వీటిని

యువత అధ్యయనం చేసినట్లయితే సమాజంలో మార్పురావడం తథ్యం.

వ్యక్తిత్వ నిర్మాణం - రామాయణం

రామాయణం కొన్నివేల సంవత్సరాల క్రిందటి కావ్యం. ఇన్ని శతాబ్దాలుగా అది గ్రామ గ్రామాన, వాడ వాడలా గానం చేయబడుతూ రావటానికి కారణం అందులో అన్ని కాలాలాకు పనికి వచ్చే సందేశం ఉన్నది. అదే దాని శాశ్వతత్వానికి కారణం. **"రాముని గుణములే రాముని సందేశం".**

వాల్మీకి మహర్షి అందరూ చెప్పినట్లు 'సూర్యచంద్రులున్నంత వరకూ రామాయణం ప్రచారంలో ఉండాలని కోరలేదు. వారిద్దరూ ఆకాశవాసులు కదా అందుకనే భూమిపైన కొండలున్నంత వరకూ, ఆ కొండలపై నుండి వెల్లువలై పారే నదులున్నంత వరకూ ఈ రామాయణం లోకంలో ప్రచారంలో ఉంటుందన్నాడు.


శ్రీరాముని గుణములను బాలకాండలో వాల్మీకి వర్ణించాడు. అందులో కొన్ని-

1) **'ప్రశాంతాత్మా'** - అంటే ఎట్టి సమయంలోనూ కల్లోల పడక ప్రశాంతమైన మనస్సు కలవాడు.

2) **'పూర్వభాషీ'** - ఎవరినైనా తానే ముందుగా పలకరించే వాడు.

3) **'న చ అనృత కథా'** - అసత్యమగు కథలల్లి చెప్పదు

4) **'న చ కాలవశానుగః'** - సమయానుకూలంగా మాట్లాడే వాడు కాదు. అనగా ఏ ఎండాకా గొడుగు పట్టేవాడు కాదు.



ఈ గుణములన్నీ కలిగిన రాముని యొక్క వ్యక్తిత్వం మహోన్నతమైనది. ఈ గుణాలవల్లనే రాముడు ప్రజల పూజలందు కొంటున్నాడు. ఈ గుణాలలో కొన్నింటినైన నేటి యువత పాటించినట్లయితే సమాజంలో పొరపాట్లు జరుగవు. రామునికి పితృసేవ అనేది సహజలక్షణం. అందుకే ఈ నాటికీ పితృవాక్య పరిపాలన అనగానే గుర్తుకొచ్చేది శ్రీరాముడే. ఈ పితృవాక్య పాలనకోసం రాముడు తన జీవితంలోనే ముఖ్యమైన ఘట్టం వనవాసం చేశాడు. పట్టాభిషేకం కోసం రథమెక్కి తండ్రి వద్దకు పోవునపుడుగాని, నారవస్త్రములు ధరించి పాదచారియై అడవులకు ప్రయాణమైన పుడుగాని, శ్రీరాముని ముఖం ఒకేరీతిలో ఉన్నది అని వాల్మీకి వర్ణించాడు. సుఖంలోనూ, కష్టంలోనూ ఆ మహనీయుడు ఒకే విధంగా ఉన్నాడు.

శివధనుర్భంగం తరువాత వచ్చిన పరశురాముడు తనను పరాక్రమం లేనివాడిగా, క్షత్రియ ధర్మాన్ని అనుసరించే సామర్థ్యం లేనివాడిగా భావించి అవమానకరంగా మాట్లాడినందుకు రాముడికి కొన్ని క్షణాలు కోపం వచ్చింది. ఐనా నిగ్రహించుకుని, పరశురాముడు బ్రాహ్మణుడు, తన గురువైన విశ్వామిత్రుని సన్నిహితుడు కావటం వల్ల తన కోపాన్ని ప్రదర్శించక, పరాక్రమాన్ని మాత్రం ప్రదర్శించాడు. రాముని పరాక్రమాన్ని ప్రత్యక్షంగా చూసిన భార్గవ రాముడు అతడిని స్తుతించి వెళ్ళిపోయాడు.

రాముడు హనుమంతుని యొక్క గొప్పతనాన్ని గుర్తించి తన తమ్మునికి ఈ విధంగా పరిచయం చేస్తాడు.

నానృగ్వేద వినీతస్య
నా యజుర్వేద ధారిణః
నా సామ వేద విదుషః
శక్య మేవం విభాషితుం

అంటే తమ్ముడూ! వేదత్రయం అధ్యయనం చేసి, శాస్త్రాలు అవలోకించి, నవవ్యాకరణాలు కంఠపాఠం చేసినవాడు తప్ప ఇలా మాట్లాడతాడు. మాట్లాడటం అనే విద్య హనుమంతుడికే తెలుసు కాబట్టి ఇంతటి ధీమంతునితో చాలా జాగ్రత్తగా ఆచి తూచి మాట్లాడాలి సుమా అని హెచ్చరించాడు రాముడు. ఎక్కువగా అనవసరంగా మాట్లాడే మానవులందరికి అవసరమైన సూత్రాలు ఇవి -

అవిస్తరం అసందిగ్ధం
అవలంబితం అవ్యథం

చెప్పవలసిన విషయం ఎంత క్లుప్తంగా చెప్పాలో అంతే చెప్పాలి. సందిగ్ధత, సాగతీతలు ఉండరాదు. శ్రీరాముడు వినీతుడు. రాజ్యంలోని పౌరులందరినీ పలకరించి, వారి యోగక్షేమాలను

విచారించేవాడు. పెద్దలపట్ల మహర్షుల పట్ల అతడు చూపిన వినయవిధేయతలు అతనిలోని వినీత స్వభావానికి అద్దం పదుతున్నాయి. ఇక భార్య అభిప్రాయానికి విలువనివ్వటం అనేది ఈనాడు మనం ఆధునికంగా భావిస్తున్నాం కానీ, అది రామాయణ కాలం నుండీ ఉన్నదే. వాస్తవానికి అక్కడే మొదలైనదని చెప్పవచ్చు. సీతరామునితో పాటు తానూ వనవాసానికి వస్తానని తనంత తానుగా అంది. కానీ రాముడు అనేక విధాలుగా నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తాడు సీత తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. ఆమె అభిప్రాయాన్ని స్పష్టంగా తెలుసుకున్న తరువాతనే రాముడామెను తనతో రావడానికి ఒప్పుకున్నాడు.

రావణుడు ఉద్ధతుడైనా, తన భార్యను అపహరించిన వాడైనా, యుద్ధరంగంలో రావణుని చూసి రాముడతని తేజస్సును ప్రశంసిస్తాడు.

అహో దీప్తో మహా తేజా రావణో రాక్షసేశ్వరః

ఆహా! రాక్షసరాజైన రావణుడు తేజస్సుతో ఎంత గొప్పగా ప్రకాశిస్తున్నాడు. (యు.కాం. 59-26)

సాధారణంగా మానవులు ఇతరుల లోపాలను గ్రహించినంత త్వరగా మంచి గుణాలను గ్రహించరు. ఒకవేళ గ్రహించినా ప్రశంసించరు. ఇతరుల లోపాలను వదిలివేసి, వారి యొక్క మంచిగుణాలను ప్రశంసించగలిగినట్లయితే మన మనస్సు, బుద్ధి చాలావరకు పరిణతి చెందినట్లే.

ఈవిధంగా కావ్యనాయకుడైన రాముడికి, రామాయణంలోని ఇతర పాత్రలను సహజంగా తీర్చిదిద్ది, సగటు వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని ఏవిధంగా మలచుకోవాలి, ఏ సమయంలో ఏది, ఎలా చేయాలో, చెయ్యకూడదో చక్కని కవితా రీతితో చెప్పటం వాల్మీకి విశిష్టత. మనం కూడా ఈ విషయాల్ని గమనించి, మన జీవితాలకు అన్వయించుకుని, మన వ్యక్తిత్వ నిర్మాణాన్ని చక్కని అవగాహనతో చేసుకున్నట్లయితే మన జీవితంలో పొరపాట్లకు అవకాశం లేకుండా హాయిగా, సంతోషంగా జరిగిపోతుంది.


సమాజవ్యవస్థ - రామాయణం

'సమాజం' అంటే ప్రత్యేకంగా ఎక్కడా ఉండదు. మనందరం కలిస్తేనే సమాజం. వ్యక్తి, కుటుంబం, సంఘం, దేశం ఇలా ఇవన్నీ ఒకదాని కంటే ఒకటి విశాలమైనవి. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా 'వ్యక్తి'లో మార్పు రావాలి. వ్యక్తి తనను తాను సంస్కరించుకోవాలి. ఉన్నతంగా ఆలోచించాలి. తనలోని లోపాలు, బలహీనతలు గుర్తించి సరిదిద్దు కోవటానికి ప్రయత్నించాలి. అప్పుడా వ్యక్తి నడవడిక అతని కుటుంబంలో ఒక విశిష్టస్థానాన్ని పొందుతుంది. అతని వల్ల అతని కుటుంబానికి, తద్వారా సమాజానికి అతని జీవితం ప్రయోజనకరమౌతుంది. వ్యక్తిగతమైన సద్గుణాలు, సంస్కారాలు సమాజశ్రేయస్సుకు తోడ్పడుతాయి. ఆ సమాజం సుఖశాంతులకు నిలయమవుతుంది. ఏ సమాజమైనా పటిష్టంగా, శాంతియుతంగా ఉండాలంటే కొన్ని కట్టుబాట్లు, సంప్రదాయాలు అవసరం. ఇవి లేకపోతే యువతకు స్వేచ్ఛ ఎక్కువైపోయి విశృంఖలతకు దారితీస్తుంది.

సామాజిక జీవితానికి సంబంధించిన అనేక ధర్మాలు, వృత్తులు, ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు మొదలైనవన్నీ రామాయణంలో ఉన్నాయి.

రాముడు తన సోదరులతో గాని, రాజ్యాధిపతులతో గాని, ప్రజలతో గాని ఇలా నడుచుకోవాలని ఎన్నడూ ఎవరినీ ఆదేశించలేదు. తాను స్వయంగా ఆచరించి చూపాడు. అందుకే 'రామో విగ్రహవాన్ ధర్మః' అన్నారు. కొడుకుగా, అన్నగా, భర్తగా, స్నేహితుడిగా, రాజుగా ఎలా ఉండాలో తాను ప్రవర్తించి చూపాడు. రాముని గుణాలను గురించి చెపుతూ వాల్మీకి స్వధర్మ రక్షకుడని, పాలకుడని చెపుతాడు. ఈ స్వధర్మరక్షణ, పాలన అనేవి ఏ కాలంలోనైనా సాంఘిక వ్యవస్థ పటిష్టతకు తోడ్పడుతాయి.

తమ్ముడైన లక్ష్మణుడు, సర్వకాలసర్వావస్థల్లోనూ అన్నకు తోడు నీడగా ఉన్నాడు. అన్న పాదసేవే తన కర్తవ్యమనుకొని,



అన్నతో పాటు వనవాసం చేశాడు. ఇక భరతుడు రాజ్యం ధర్మాను సారంగా జ్యేష్ఠ కుమారుడిదే అన్నాడు. నమ్మాడు. అందుకే చేతికి వచ్చిన రాజ్యాన్ని పాలించాలనే కోరిక కూడా లేకుండా ఉన్నాడు. రాముని పాదుకలను సింహాసనం మీద పెట్టి, రాజ్య వ్యవహారా లన్నీ వాటికే నివేదిస్తూ తాను తాపసియై కేవలం ప్రతినిధిగా రాజ్య పాలన చేశాడు.

సంఘంలో వివిధకులాలు, వర్గాలు, ఆచారవ్యవహా రాలు, జీవనపద్ధతులు మొదలైన తేడాలున్నప్పుడు మనుషుల మధ్య అంతరాలుండక తప్పదు. ఏకాలంలోనైనా ధనికులు, పేదలు మాత్రం ఉంటారు. ఈనాడు వీరి మధ్య దూరం మరింత పెరి గింది. ధనికులు మరింత ధనికులు అవుతున్నారు. పేదలు మాత్రం ఇంకా దిగజారిపోతున్నారు. దీనితో సంఘంలో సమ తుల్యత దెబ్బ తిని ప్రజలలో అసహనం, అసంతృప్తి, ద్వేషం మరింత పెరిగిపోయాయి.

దైనందిన జీవనం ప్రశాంతంగా సాగాలంటే ప్రజలు ఎవరి వృత్తులను వారు సక్రమంగా నిర్వహించాలి. అందులో నైపుణ్యం సంపాదించాలి. సమగ్రమైన సాంఘిక వ్యవస్థకు వృత్తు లన్నీ అవసరమైనవే. అయోధ్యానగరంలో ఎందరో శిల్పులు, కమ్మరం, కుమ్మరం, వడ్రంగంవంటి వృత్తులవారు ఉండేవారు. ఎవరి వృత్తిలో వారు ఆనందం పొందేవారు. ఈ విధంగా సాంఘిక మైన అనేకవిషయాలను తెలుపుతూ, శాంతిసౌఖ్యాలతో విలసిల్లే సమాజవ్యవస్థను సూచిస్తుంది రామాయణం.

స్వవృత్తి, ధర్మాచరణ - రామాయణం

మన ప్రజాపాలకులు, రాజకీయ నాయకులు పరిపాలన గురించి, ప్రజాపాలన గురించి మాట్లాడుతూ 'రామరాజ్యం' అని ప్రస్తావిస్తారు. ఎందుకంటే సుభిక్షమైన, సుఖకరమైన రాజ్యం అంటే 'రామరాజ్యం' అనే మాటే గుర్తుకొస్తుంది. ఆనాటి నుండి నేటివరకు సమర్థుడైన పాలకుడు రాముడు. కేవలం ప్రజల సుఖంకోసం, రాజ్యంకోసం పాటుపడుతూ తన సుఖాన్ని సంతోషాన్ని అధికారాన్ని త్యాగం చేసిన గొప్ప సమర్థుడైననాయకుడు రాముడు. ఇటువంటి నాయకులు మనకు చరిత్రలో కనబడరు. అతని పాలన ఏనాటికీ అనుసరణీయమే.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః

అని చెప్పుకుంటున్నాం. రాజులు న్యాయంగా, ధర్మంగా పాలించినపుడే ప్రజలకు సుఖశాంతులు. రాజు ధర్మజ్ఞుడు, సమ ర్థుడు అయినప్పుడు అమాత్యాదులు, ఇతర అధికారులూ తదను గుణంగానే ఉంటారు.

దాశరథీ శతకము

తల్లివై పెంచు, తండ్రివై చెడుస్నేహాల
బారిన పడకుండా రక్షించు,
వైద్యుడవై ఇంద్రియ వ్యాధులు
నయము చేయి, నీ కరుణతో
నాకు మోక్షాన్ని ఖరారు చేయి,
ఇహమునకు తగిన మంచి సంపదలివ్వు,
అన్నిటికీ నీవే దిక్కు స్వామీ!

రాముడు అడవిలో ఉండగా చిత్రకూటానికి భరతుడు వచ్చినపుడు రాజ్యపాలన గురించి కొన్ని ప్రశ్నలడిగాడు. అవి ఈనాటికి అనుసరింపదగియున్నవి.

1) భరతుడా! నీయొక్క అమాత్యులు ఉపధాతీతులుగా ఉన్నారా? అని అడిగాడు. అంటే వారు కానుకలకు లోబడని వారుగా ఉన్నారా? అని అర్థం. ఎంత చక్కని ప్రశ్న ఇది.

2) సైన్యమునకు, ఉద్యోగులకు వేతనము సమయానికి అంద జేయబడుచున్నదా? అట్లుగాక ఆలస్యమైనచో వారు విశ్వాస పాత్రులుగా ఉండరు. చెడిపోతారు. దాని వలన కలిగే అనర్థం అపారం అని పలికాడు రాముడు. ఇంతకంటే పరిపాలకునికి చేయదగిన హెచ్చరిక ఏముంటుంది?

పాలనకు ముఖ్యంగా ఉండవలసిన లక్షణం 'పరా క్రమం'. రాముని పరాక్రమం విశ్వామిత్ర యాగ రక్షణ నుండి అశ్వమేధయాగం చేయటం వరకు అనేక చోట్ల కనిపిస్తుంది. జీవితాంతం ఆయన క్షత్రియ ధర్మానుసారంగానే ప్రవర్తించాడు. లోకహితం కోరి, ప్రజలకు అనుగుణంగా పాలించే ప్రభువుకు సహజం గానే ప్రజలు వశులై ఉంటారు. దానికి తోడు రాముడు సత్యవ్రతంతో ప్రజల నమ్మకాన్ని పొందాడు.

సేవకులను వారి వారి యోగ్యతను బట్టి తగిన విధుల్లోనే నియమించాలి. ఉన్నత పదవుల్లో నియమింపబడే వారిని అనేక విధాలుగా పరీక్షించాలి. సేనాపతి బుద్ధిమంతుడు, నిజాయితీ కలవాడు, ధైర్యవంతుడు, సమర్థుడు, రాజభక్తి కలవాడు అయి ఉండాలి.

ఇలా అన్ని విషయాల్లోనూ రాజు జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే ఆ రాజ్యం సుభిక్షంగా, పదికాలాలపాటు సుస్థిరంగా ఉంటుంది.

(గతసంచిక తరువాయి భాగం...)

హైమసరోజాంగి! అలమేలుమంగ!
జీమూత సంకాశ! శ్రీవేంకటేశ!
వనమాలి! అవధారు! వరదానశీలి!


దక్షిణభారతదేశంలోని నదుల్లో 'కావేరి' ఒకటి. ఈ 'కావేరికి సరి కావేరే. ఈ నదీతీరప్రాంతమంతా చోళదేశమే. ఈ చోళనాడులోనే 'మండంగుడి' అనే అగ్రహారం.

మండంగుడి శ్రీవైష్ణవులకు కేంద్రం. ఈ గ్రామంలో 700మంది బ్రాహ్మణుల కుటుంబాలున్నాయి. వారందరు ఆగమశాస్త్రవేత్తలు. వారికి శ్రీహరే సర్వస్వం. వారంతా 'నడినెత్తి పిలకలవారు'. సర్వస్వం దైవమని విశ్వసించేవారు గనుక వారు 'విధిని' లెఖ్ఖపెట్టరు. వారు వేదవిద్యలో బ్రహ్మను తలదన్నేవారు. బంగారుపర్వతాన్నైనా గడ్డిపోచలా చూసేవారు.

ఆ మండంగుడిలో ఒక నిష్ఠాగరిష్ఠుడయిన బ్రాహ్మణునికి జిష్ణుతారలో స్వామి వనమాలికాంశతో మార్గశీర్షంలో సుపుత్రుడు పుట్టాడు. ఆ కుమారుడు పెరిగి పెద్దవాడ యాక అతనికి ఉపనయన సంస్కారం చేశారు. సకల వేదవిద్యాపారంగతుడయిన బిడ్డకు 'విప్రనారాయణు'డని పేరు. అతణ్ణి చూచేవారంతా పరాశరుడనో సర్వజ్ఞుడనో అనుకుని నమస్కరించేవారు.

అతనిదృష్టిలో 'సంసారం' అసారం. శ్రీరంగపతిసేవే శ్రీరామరక్ష. సుందరాంగు డైన విప్రనారాయణుని చూచినవారంతా అతనికి దాసులుగా సేవచేయాలని తపిస్తారట.

అతనిది నియమపూర్వకజీవనం. అతనిది 'మధుకరవృత్తి'. అతని కైంకర్యం 'ఘననీలతమకైంకర్యం' పుష్పమాలాకైంకర్యం. ఆ కైంకర్యం బాగా జరగాలని ఆశించాడు. అతనికి కావేరీతీరాన శ్రీమకుటాంతరీపము అనే ఒక దీవి కనబడింది. ఆ దీవిలో 'ఉద్యానవనం' ఏర్పాటుచేద్దామని చిల్లర చెట్టుచేమలను నరికి కల్లగా వేశాడు. పాదులు చేశాడు. కావేరీనదీజలాన్ని కాలు వలద్వారా పారించాడు. పూలవనానికి తగి నట్టు సర్వం సన్నద్ధంచేసి రకరకాల పూల జాతులు పెంచాడు.



ఆ తోటలో పొన్నలు, పొగడలు, బొండు మల్లియలు, గన్నేరులు, మల్లెలు, కురు వేరు, మరువం, పారిజాతం, సంపంగి, తులసి, కేతకి, అశోకం ఎన్నో పూల మొక్కలు.

ఆ మొక్కలన్ని విరబూసినాయి.

విప్రనారాయణుడు ఉదయమే లేచి 'అష్టాక్షరిని' జపించి పూలతోట చేరేవాడు. పూలుకోసి నేర్పరి అయిన 'మాలాకరి' లాగా దండలుగుచ్చి వాటిని శ్రీరంగనగరుకు చేర్పించి కనులార దర్శనం చేసుకొనేవాడు. తీర్థప్రసాదాలు స్వీకరించాక వైష్ణవుల ఇంట 'మధుకరం' పుచ్చుకొని తన తోటకు వెళ్ళి 'పవిత్రాన్నం' సమర్పించి కైంకర్యాలతో కాలం గడిపేవాడు.

రంగనాథుడు విప్రనారాయణుల 'పూజా కైంకర్యానికి' మెచ్చి మురిసిపోయాడు. బ్రహ్మ, శంకరాది దేవేంద్రుల పూజలు విప్ర నారాయణుల పూజముందు దిగదుడుపే అని మనసారా మెచ్చుకొన్నాడు.

కాలం గడచిపోతూ ఉంది.

రంగనాథుడు తన లీలావినోదం ప్రద ర్శించాలనుకొన్నాడు.

మనసులో ఒక 'అప్సరస'ను తలచాడు.

ఆ అప్సరస సాక్షాత్కరించింది రంగ నాథునెదుట.

'ఓ కన్యకామణి! నిన్నెందుకు పిలిచానో విను. కావేరికి ఉత్తరభాగంలో వర్ణజ్ఞ విఖ్యాత దేవాలయముంది. ఆ దేవదేవుని నిలయం దగ్గరివీధుల్లో నాట్యమణుల వంశంలో జన్మించు. అతిలోకసుందరిగా నీకు ప్రఖ్యాతి వస్తుంది. ఆ తరువాత నేను కథ నడుపుతా'నన్నాడు.

ఆ అచ్చర ఆలాగే నర్తకపుత్రిగా పుట్టింది. దిన దిన ప్రవర్ధమానమవుతుంటే వయసుతోబాటు వంపుసొంపులమరాయి. జగన్మోహనాంగి అయింది. దేవదేవిగా ప్రసిద్ధి పడసింది.

నాట్యవిద్యలో అసమానురాలుగా ప్రజ్ఞ గడించింది.

అనేక రాజాస్థానాలలో నాట్యంచేసి సత్కారాలు స్వీక రించింది. అయినా ఆవిడకు ఒక కోరిక. ఎందరో రాజుల మెప్పు పడసిన తాను 'నిచుళేంద్రుని' దగ్గర నేర్పులు ప్రదర్శించే వేళ రాలేదేమని?

ఆ శుభసమయం కూడా రానే వచ్చింది.

రసికుడు, విద్యాభిమాని, కళాకోవిదుడు అయిన నిచు ళేంద్రుడు దేవదేవికి అసంఖ్యాక బహుమతులిచ్చాడు. ఆ బహు మతులు స్వీకరించి దేవదేవి తన అక్కతో తన ఊరికి పయనం గట్టింది.

మార్గమధ్యంలో విప్రనారాయణులతోట దగ్గర ఆగింది.

ఆ తోట అందచందాలకు ఆదమరచింది.

'చెల్లెలా! చూశావా? శ్రీరంగనాథుడు పార్వేటకువచ్చి వేటాడి అలసి విశ్రమించే ఆరామం ఇది. జగన్నాథుని బడలికనే తీర్చే ఉద్యానవనం ఇదే. మన బడలికను తీర్చడంలో వింత ఏముంది?' అని మాటాడు కొంటూవుంటే విప్రనారాయణులు తోటలో అడుగుపెట్టాడు. ఆచ్చరలిద్దరు కళ్ళార్పక ఆ విప్రనారా యణుల్ని చూచారు. అతని సోయగానికి ముగ్ధలయ్యారు.

సూర్యబింబంలాంటివాడు, ఊర్ధ్వపుండ్రాలవాడు, నిడు వాలు గడ్డమువాడు, తెల్లని దంతాలవాడు, తులసి పూసలదండల వాడు, ప్రతిపాదు దగ్గర నీళ్ళను వంగివంగి పోస్తున్నాడు. పాదులు సరిచేస్తున్నాడు. తోటపనులు చేస్తున్నా వనమాలిని కీర్తిస్తూ అలసట పోగొట్టుకొంటున్నాడు.

ఆ విప్రనారాయణుని చూచి దేవదేవి–

"అక్కాక్క! చూశావటే! వీడు మగవాడేనా? మనవైపు కళ్ళెత్తి చూడడం లేదే. ఎంత పొగరే. అయినా వయసువాడు కదా. మిసిమిరంగులవాడు కదా! యతీశ్వర వేషమేమిటి? ముందుగా నన్ను చూసివుంటే నీరుగారిపోడా? మనం వచ్చి ఎంత సేపైంది? ఒకసారైనా మనవైపు చూచాడా? ఎవరు? ఎక్కడనుండి వచ్చారని పలుకరించడం లేదే? బహుశః ఈ మగవాడు మందుడు. జడుడు. సోమరి. హెగ్గడి?" అన్నది.

అందుకు అక్క "శ్రీరామ శ్రీరామ" అంటూ వినరానిది విన్నట్టు చేతులతో చెవులు మూసుకొంది. "ఓసి పోవే? పెద్దవాళ్ళను మందుడు, జడుడు, సోమరి అనవచ్చా? నీవిందాక చెప్పిన వాళ్ళలో ఈ దివ్యతేజస్సు అసలు ఉంటుందా?

తుమ్మెద తామరను కోరుకొంటుంది గాని ఉమ్మెత్తను ఆశపడుతుందా? రంగేశకైంకర్యరతుడైనవాడికి రమణీయలయిన రామలను కోరతాడా" అని గద్దిస్తుంటే దేవకీదేవి గర్వంతో–

'అక్కా! బలే చెప్పొచ్చావులే! ఆహారం మానేసి గాలి మాత్రం పీల్చుకొంటూ శ్రద్ధతో సూదిమీద నిలబడి హఠయోగ సాధనం చేసిన శాండిల్య, పరాశర, కౌశికులు గతంలోనూ లేరా? చాల్లే! గోచి బాపణ్ణి చూచి కొండంత చెప్పడమెందుకు?' అంది. ఈ మాటలతో అక్క అహం దెబ్బతింది.

'సోదరీ! చాల్లే. ఈ యోగినాయకుని నీ రూపంతో, సౌందర్యంతో, నీ చాకచక్యాలతో ఆకర్షించి చొక్కించి వలపుల కుమ్మరించి వలపించేలా చేసినట్టయితే నేను నీకు 'తొత్తు' అవుతాను.' అంది. దేవదేవి–

'అక్కా! ఆలాగే. ఈ మాట మరచిపోవద్దే. నీవు మరచినా నేను గుర్తుపెట్టుకొంటానులే. అలివేణి! నా నేర్పుతో ఆ బాపని ఆకర్షించి నావైపుకు తిప్పుకొంటానులే. ఆలా చేయకపోతే నేను నీకు దాసినవుతానులే' అని ధీటు సమాధానం చెప్పింది.

తదనంతరం దేవదేవి పథకం పన్నింది.

తన నాట్యోచితవేషధారణను వదలింది.

ఒక భక్తురాలిగా వేషం మార్చుకొంది. నడిముక్కు మెర సేలా 'నామం' పెట్టింది. నడుమ పసుపువన్నె గీత గీసుకొంది. పరమవైష్ణవురాలిగా, వైకుంఠంనుండి దిగిన వైష్ణవమే ఇదే కదా అని ఇతరులను కొనేటట్లు అలంకారాలను 'కైసేసి' తోటలోకి అడుగుపెట్టింది.

విప్రనారాయణులను చూచింది.

చేతులు జోడించింది. తలవంచింది. భయంతో తొట్రు పాటుతో అడుగులు వేసింది. చెట్లచాటున వణుకుతూ నిలిచింది. కన్నీళ్ళు చెక్కిళ్ళపై జారుతుంటే ఆ మునియోగి దగ్గరికి వెళ్ళి దైన్యంతో రెండు చేతులతో కాళ్ళుపట్టుకొని వెక్కి వెక్కి ఏడ్వ సాగింది.

"ఆర్తరక్షక! యోగినాథ! నేను అనాథను. నన్ను కాపా డవయ్యా' అంటూ పలవడించడం మొదలెట్టింది.

మునియోగి ఆమెను చూచాడు. అంతా నిజమను కొన్నాడు.

"తరుణీ! లే. లే. అన్నాడు.

'ఎక్కడనుండి వచ్చావు. నీ పేరేమిటి? ఏ నెపంతో నాతోటకు వచ్చావు. నాకు సవిస్తరంగా చెప్పు' అన్నాడు.

దేవదేవి తన పాచిక పారిందని లెఖ్ఖ వేసుకొంది.

'చిక్కినాడులే! ఎక్కడికి పోతాడు' అంటూ చుప్పనాతిలా నంగనాచిలా మాటలు కలిపింది.

'స్వామీ! ఏమని చెప్పను? జన్మలలో హీనాతిహీనం ఆడ జన్మ. ఈ ఆడజన్మంలో కూడా హేయం గణికాజన్మం అయినా నా ఖర్మ. ఆ పుట్టుక నా పుట్టుక. రోత పుట్టుక. నేను సంపాదించే డబ్బంతా తల్లి తానే దాచుకొంటుంది. ఆ డబ్బులో కాసంతయినా దేవతలకు అర్పించదు. విప్రులకు దానాదులుగా ఇవ్వదు. సంపా దించడం ఒకటే ఆమె ధ్యేయం. అయినా బంగారంవల్ల లాభమే మిటి? బతుకంటే బంగారం మాత్రమేనా? నేను విసిగి వేసారి పోయాను. అంచేత తల్లిని నా వృత్తిని వదలిపెట్టి వచ్చాను. మీకు దాసిగా ఉంటూ మీ పదపద్మాలు సేవిస్తూ కాలం గడుపుతాను' అంది ఏడుస్తూ.

'స్వామీ! నా కేదయినా ఒక పని అప్పగించండి. మీ చరణదాసిగా పడివుంటాను. అంతేకాదు ఈ తోటకు కావలికాస్తు మొక్కలు పెంచుకుంటూ కాలం గడుపుతాను. మీరే నన్ను భరిం చాలి. సకలసంపదలకు ఆత్మకర్తవు. దయ చూపండి' అని ప్రాధేయపడుతుంటే మాయలాడి మాటలన్ని నిజమని తతల పోశాడు యోగి.

'నిజమే! ఈ తోటకు కాపలా అవసరం. కనకచేలాంగుని కైంకర్యానికి ఒక సధర్మిణిగా తోడు మంచిదే. సరే' అన్నాడు.

భర్తృహరి సుభాషితాలు

ప్రార్థించకుండానే సూర్యుడు
తామర కొలనును వికసింపజేస్తున్నాడు.

చంద్రుడూ అలాగే కలువలకు
వికాసం చేకూరుస్తున్నాడు.

మేఘుడు కూడా ఎవరూ
తన్ను అడుగకపోయినా
నీటిని ఇస్తున్నాడు.

సత్పురుషులు తమంతట తామే ఎప్పుడూ
పరులకు మేలు చేయడానికి సిద్ధపడుతుంటారు.

– డా॥ సముద్రాల లక్ష్మణయ్య

యథాప్రకారం శ్రీరంగేశుని సేవించి మధుకరవృత్తితో సంపాదించిన భిక్షాన్నం రంగపతికి అర్పించి తాను ప్రసాదంగా స్వీకరించి ఆ ప్రసాదాన్ని రోజూ దేవదేవికి ఇచ్చేవాడు.

దేవదేవి కావేరీనదీజలాన్ని కుండలకెత్తి పూదీగలకు పోసేది. పాదులు సరిచేసేది. ఇద్దరు కళ్ళను కాపాడు కొన్నట్టు తోటను కాపాడుకొంటున్నారు. రాత్రివేళ దేవదేవి ఒక పొదరింట్లో కాలం గడిపేది.

రోజులు దొరలి పోతున్నాయి. ఒక ఏడు గడిచింది. దేవదేవి ఒక రాత్రి పర్ణశాలలో దుఃఖంతో

"నేనెందుకు ఇక్కడికి వచ్చాను? వచ్చానుబో! ఈలాంటి స్పందనలేని వానిని చూడనేల? చూచితిని పో! యోగి మనస్తత్వం తెలిసి నా దారి నేను పోవడం కదా ధర్మం'. అయినా ప్రతిజ్ఞ చేశానెందుకు? శ్రీరంగ రంగా! సరివారిలో నాకు నగుబాటు' అని ఏడుస్తుంటే శ్రీరంగవిభుడు

'దేవదేవి! సారంగనేత్రా! రేపు ఈ పొద్దుకల్లా నీ మనసు చల్ల జేస్తాను' అని చెప్పినట్లయింది.

దిగ్గన లేచింది దేవదేవి. రాత్రి గడిచింది. మరునాడు యథాప్రకారం తోటలో తనపనిలో తాను ఒడలు మరచింది.

ఈ లోగా సాయంత్రమైంది. ఇంద్రజాలకుడు బంతివేసి నట్టు బంతిలాగేసినట్లు గగనయాంత్రికుడు భానుడనే బంతిని లాగాడు. చీకట్లు ముసురుకొంటున్నాయి. ఆకాశంలో మబ్బులు కమ్మాయి. కన్నుమిన్ను ఏకంగా ధారలు పడసాగాయి. పొదరి ల్లంతా తడిసిపోయింది.

దేవదేవికి తలదాచుకోవడానికి కాసంతచోటయినా లేక పోయింది. మేఘాలలోని మెరుపులే దారి చూపుతుంటే మెల్లగా అడుగులు వేసుకొంటూ మునియోగి సదనం వాకిలి దగ్గరికి చేరింది. దట్టమయిన ఆకులపై దట్టమయిన ఆకులు కమ్మిన చెట్లనీడ నిలబడింది.

వాన ఆగలేదు. వానతోబాటు చలిగాలి కూడా తోడైంది. మనసులో అలజడి. ఆ అలజడితో ఈ 'జడి' కూడా ఏ రావిచెట్టు కింద ఈలాగా ఉండవలసివచ్చిందే శ్రీరంగరంగ' అంటూ శ్రీరంగ నాథుని స్మరించుకోసాగింది.

వర్షం భోరున కురుస్తుంటే విప్రనారాయణులు లేచారు.

వాన వెలిసిందా లేదా భోరున కురుస్తుందా? చూద్దామని వాకిట వచ్చి నిలబడ్డారు.

ఆకాశం వైపు తేరిపార జూచాదు. రావిచెట్టుకింద నిల బడ్డ అలవేణి కంటబడింది. ఆకాశంనుండి మెఱపు ఏమయినా

పడ్డదా అన్నట్లున్న దేవదేవిపై దృష్టిపడింది. కటకటా! బయటేమో వాన. వానలో దేవిదేవి. లోపల రమ్మందునా! ఏకాంతంలో ఎల నాగలను లోపలికి రమ్మనడం న్యాయమా? అయినా ఎవరయినా చూస్తే దయమాలిన వాడని ఆడిపోసుకోరా? అని ఆలోచించుకొని 'తరళాక్షి! వానలో తడవవద్దు. మా పర్ణశాలలోపలికి రా! అని ఆహ్వానించాడు. ఇదే సందని ముందు దాచిన సొమ్ములు దుస్తులతో పర్ణశాలలో అడుగుపెట్టింది.

తలతడి తడుచుకొనేలా కొమ్ముడి విదిల్చింది. పాపట కనబడేలా దువ్వడం మొదలెట్టింది. జారుకొప్పు సవదరించింది. అవయవ సౌందర్యమంతా చూచేవారికి పంచి యివ్వడానికి తాను సిద్ధమన్నట్లు కులికింది. పర్ణశాలలో ప్రవేశించిన దేవదేవిని తదేకంగా చూస్తున్న విప్రనారాయణుడు చంద్రకాంతశిలలాగా కరిగిపోయాడు.

వాలుచూపుతో మునివాలకం కనిపెడుతున్నా దేవదేవి చెవులలో తేనె సొనలు జారినట్లుగా

'స్వామీ! తోటలో ఎండలో చాల చాపు తిరిగారు. బాగా బడలి పోయారు. మీ పాదాలు ఒత్తనా' అంటూ తన తొడలపై ఆ మౌని పాదాలను లాగి పడవేసుకొంది. పాదాలను కళ్ళతో ఒత్తుకొంటూ మత్తుగా మాటలాడసాగింది.

'మౌనిచంద్ర! మీరు కొండగా అండగా ఉంటారని వచ్చాను. ఒకనాడైనా 'పడుచా! రమ్మన్నారా? చేతులెట్టుకొని లాలించారా? నాకు నచ్చేవి, వింటే పరవశించే మాటలేవైనా ఏనాడైనా చెప్పారా? పోనీ! ఇకనైనా నాతో మాటలు కలపండి' అంది.

అపుడే చలిగాలి వీచింది చల్లగా మెల్లగా

'మోహనాంగి చేయంటుతో' మౌని ఒళ్ళంతా పులికించింది. చివరకు యోగి దేవదేవికి దాసుడైపోయాడు. ఆ తోటలోనే కొన్ని రోజులు గడిచాయి.

దేవదేవికి తన ప్రతిజ్ఞ గుర్తుకు వచ్చింది. ఇదే అదనను కొంది. ఇంక ఈ వనవాసానికి స్వస్తి చెప్పాల్సిందే అని తీర్మానించుకుంది. వేశ్యాంగనలు విభాండకుని పుత్రుడైన ఋష్యశృంగుని తమ వెంబడి వచ్చేలా చేసినట్లు విప్రనారాయణుని తన వెంటరానిచ్చి అక్క ముందు నిలిపింది.

ఈ దృశ్యం చూడగానే 'మోహనాంగి' నివ్వెరపోయింది.

'నిజమే! ప్రతిజ్ఞ చేయడంలోనూ, ప్రతిజ్ఞ నిలబెట్టుకోవడంలోనూ నీవే సమర్థురాలివి' అంది.

'అంతేకాదు. మాటొకటి సేతొకటి కాకుండా పంతం చెల్లించుకొన్నావు. నీకు నీవే సరి. నీకు సాటి మరెవరూ ఈ లోకంలో లేరు. మేము స్త్రీలమే. అయినా నీ చాతుర్యం, నీ సొబగు నీ నేర్పు ఏవైనా మాకున్నాయా? ఆటదానివయినా నిజంగా ఆడించావు' అని కావలించుకొంది.

దేవదేవి కూడా 'అక్కా! నా మాట పెద్దగా పట్టించుకోకు' అని సముదాయించింది. చెలికత్తెలందరు భేషన్నారు. కొన్ని రోజులు 'దేవదేవి' మునియోగిని భక్తితో సేవించింది. అయినా సరివారలకు ఈ అనుబంధం నచ్చలేదు.

'ఒకని మీద మనసుపడి ఒకరితోనే గడపడం మన ధర్మంకాదు. ఈ విధంగా వుంటే విటులు మన ఇంటికేసి చూడరు. ఈలాగయితే వెచ్చసచ్చాలకు దబ్బేది? అంచేత మునియోగిని వదలించుకోమని సలహాలిచ్చారు. మునియోగిని ఇంటినుండి ఏలా తరమాలో అని ఆలోచిస్తుంటే దేవదేవి తల్లి కూతురిని పిలిచింది.

'అమ్మా! ఏమిటీ నీ వాలకం వెర్రిబిడ్డా! ఇది న్యాయమా.. నీ లాంటి గణికలు ఏలావున్నారో చూడు. పోయి పోయి కొఱమాలిన 'బాపనిని' పట్టుకొన్నావేమి? వయసు వాలకముందే జాగ్రత్తపడాలి. ముదిమి వచ్చాక వయస్సు మరల వస్తుందా? ఈ బాపడు నీకు ఏమిచ్చాడో నాకు తెలియదు. అయినా మన ఇంట్లో వుంటూ పులి బోతులా మారాడు. వలసింది కాసులు గుంజుకోవడమే మన నీతి. ఇన్నాళ్ళు ఓర్చుకొన్నాను. ఇంక వానిని వదలించుకో. నేను చెప్పినట్లు నడచుకో. నీ ఇష్టం వచ్చినట్టు ఆడితే నిన్నూ వాణ్ణి అంటగట్టి చంపేస్తాను' అంది.

అంతేకాదు. తన మాట వినేలా అనేకరకాల సాధించడం మొదలెట్టింది. దేవదేవి కడా విసిగిపోయింది. దేవకీదేవి తల్లి విప్రనారాయణుని దగ్గరికి వెళ్ళి 'నా కూతురు బంగారు కొండ. నా మాట జవదాటేది కాదు. నీవేం చేశావేమో' మత్తుమందు చల్లావా? నీతో సావాసం పెరిగాక నా బిడ్డ నా మాట వినడం మానేసింది. వట్టిమాటలే నీవి. కూతురికి ఏవీ కానుకగా ఇవ్వవు. అయినా మా ఇంటి సొమ్ములు తింటుంటే మాకేం గతి? మా ఇంట్లో ఉండొద్దు. పద పద అంటూ యోగి చేతులు పట్టి లాగి మెడదొబ్బి గామిడితొండ' అంటూ తిడుతూ తలుపుగొళ్ళెం పెట్టింది. విప్రనారాయణుడు వీధిలో పడ్డాడు.

'రంగ రంగా! వ్రతంచెడినా సుఖందక్కలేదు. అయినా అపురూప లావణ్యవతి దేవదేవిని వదలి వెళ్ళిపోవడానికి మన సొప్పడం లేదు. అయినా ఎక్కడికని వెళ్ళాలి' అని ఆలోచించాడు.

దేవదేవి ఇంటి పరిసరాల్లోని ఒక ఇంటివాకిట అరుగుపై తలకింద చేయొట్టుకొని పడుకొన్నాడు. చీకట్లు కమ్ముతున్నాయి.

(ఇంకా ఉంది)



ఏప్రిల్ 12నుండి 20వరకు నాగులాపురం
శ్రీవేదనారాయణస్వామి బ్రహ్మోత్సవాలసందర్భంగా..
శ్రీవేదనారాయణస్వామి దేవాలయంపై విశేషవ్యాసం

వేదోద్ధారకా..! మత్స్యావతారా..!

– కీ.శే. డా॥ కోరాడ రామకృష్ణ

ఆంధ్రదేశంలో మహావిష్ణువు వేదనారాయణస్వామి అనేపేరుతో నాగులాపురమనే క్షేత్రంలో స్వయంభువుగా వెలశాడు.

ఇది చెన్నై–తిరుపతి రహదారిలో ఊత్తుకోట్టై మార్గంలో పుత్తూరునుంచి 35కి.మీ.లదూరంలోనూ, తిరుపతినుంచి 75కి.మీ.లదూరంలోనూ ఉంది. ఈ ఆలయాన్ని ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు నిర్మాణం కావించాడు.

దశావతారాల్లో బుద్ధ, కల్కి అవతారాలకు ఆలయాలే లేవు. వరాహ, కచ్ఛప, మత్స్య అవతారాలకు ఆలయాలు అరుదుగా ఉన్నాయి. అందులో తిరుమలలో వరాహస్వామి ఆలయం, శ్రీకూర్మంలో కూర్మనాథ ఆలయం, నాగులాపురంలో మత్స్యావతారరూపంలో వేదనారాయణుడి ఆలయాలు వెలశాయి.

నాగులాపురంలో మత్స్యావతారరూపం ధరించి సోమకాసురుడినుంచి వేదాలను తెచ్చిన విష్ణుమూర్తి వెలసి ఉన్నాడు. కాబట్టి ఇది వేదనారాయణస్వామి ఆలయంగా ప్రసిద్ధి పొందింది.

కృష్ణదేవరాయల కలలో....

ఓసారి శ్రీకృష్ణదేవరాయలు హరిగండపురానికి వచ్చి విడిదిచేశాడు. ఆ రాత్రి శ్రీహరి వేదనారాయణస్వామి రూపంలో ప్రభువుకు కలలో కనబడి, తనకు ఇక్కడ సప్తప్రాకారాల ఆలయాన్ని నిర్మించాల్సిందిగా చెప్పాడట. ఆ వాక్కులకు కృష్ణదేవరాయలు ఆలయనిర్మాణానికిగాను ఆ హరిగండపురాన్నే దానంగా ఇచ్చేశాడు. పూజాదికాలకోసం ఆలయానికయ్యే ఖర్చుకు కావల్సిన సొమ్మునిచ్చి ఆ హరిగండపురానికి తనతల్లి నాగులాంబ జ్ఞాపకార్థం నాగులాపురమనే పేరు పెట్టాడు. ఆ గ్రామంలోనే హరిదాసుడనేవాణ్ణి స్థానత్తారు (ధర్మకర్త)గా చేసి, అతనికే ఆలయనిర్మాణాన్ని అప్పజెప్పాడని ఒక శాసనంలో ఉంది. నాటి హరిగండపురమే నేటి నాగులాపురంగా ప్రసిద్ధికెక్కింది.

ఆ తర్వాత రాయలు రెండవసారి సందర్శనకు వచ్చాడు. అప్పుడు ఆలయంలో దొంగతనం జరిగిందనే వార్త తెలిసింది. అందుకు రాయలు పూర్వంలాగానే పూజలన్నీ యథావిధిగా జరగాలనీ, అలాగే దొంగలను పట్టుకొని వారి నుండి ఆ ధనాన్నంతా వసూలుచేయాలని ఇంకొక రెండు శాసనాలు కూడా వేయించాడు. ఇవి రెండూ కన్నడంలో ఉన్నాయి.

ఈ ఆలయం కుడ్యాలపై తెలుగు, కన్నడం, తమిళం, సంస్కృతం భాషల్లోనున్న శాసనాలున్నాయి.

శాసనాల్లో ఏముందంటే...

ఈ శాసనాల్లో ఎక్కువగా ఆలయనిర్వహణకోసం, నిత్యనైమిత్తికపూజలకోసం, ఉత్సవాలనిర్వహణకోసం కృష్ణరాయలు దానంచేసిన వివరాలున్నాయి. ఇందులో రాయలు కళింగయుద్ధానంతరం కుంభకోణంలో జరుగుతున్న మహామఖ ఉత్సవానికి వెళ్తూ, తిరుమల వేంకటేశ్వరుని దర్శించుకుని, నాగులాపురంలో విడిదిచేసినట్లున్న శాసనముంది. అలాగే వేదపఠనానికి, ద్రావిడప్రబంధపారాయణకుగాను ఏర్పాట్లు గావించినట్లుకూడా శాసనాధారాలున్నాయి.

ఆలయనిర్మాణం చూద్దాంరండి!!

నాగులాపురం ఆలయంలోని స్వామి మత్స్యావతారంలోని విష్ణువు. ఈయన ఉభయపార్శ్వాల్లో శ్రీదేవి, భూదేవి ఉన్నారు. ద్వారపాలకులుగా వినాయకుడు, దుర్గ ఉన్నారు. మునుపు స్వామికి ఎదురుగా గరుత్మంతుడు ఉండేవాడు కాదు.

క్షమాగుణం అన్నిటికంటే ఉత్తమగుణం

2007వసం॥ ఫి(బ్రవరిలో గరుత్మంతుని (ప్రతిష్ఠ జరిగింది. ఇక్కడ స్వామి పశ్చిమాభిముఖంగా ఉండటమే ఒక విశేషం.

మునుపు నాలుగువైపులా (ప్రాకారగోపురాల్లో (ప్రాకారమే రాజ కోటలాగా ఉండేది. ఈ ఆలయాన్ని పశ్చిమం వైపున్న ద్వారంనుండి మా(త్రమే (ప్రవేశించవచ్చు. తిరుమలతిరుపతిదేవస్థానం పరిపాలనలోకి ఈ ఆలయం వచ్చిన తర్వాత పశ్చిమద్వారగోపురాన్ని ఎత్తుగా కాకుండా వెడల్పుగా పునర్నిర్మించారు. 1976వసం॥లో ధ్వజస్తంభాన్ని కూడా మార్పుచేసి శిథిల(ప్రాంగణమాళిగను జీర్ణోద్ధరణ కావించారు. మిగిలిన గోపురాలన్నీ కూడా జీర్ణోద్ధరణం గావించబడ్డాయి.

రెండవ(ప్రాకారం పడమటిగోపురంద్వారా లోపలికి వెళ్లగానే నాలుగువైపులా మండపాలున్నాయి. ఈ ఆలయనిర్మాణం వైశాల్యం మరియు నేలను నిర్మించిన విధానమంతా కూడా విజయనగరవాస్తురీతిని అనుసరించే ఉన్నాయి. ఇక్కడ కుడివైపు వేదవల్లిఅమ్మవారి (ప్రత్యేకమైన గుడి ఉంది. ఇది వేదనారాయణస్వామివారి ఆలయానికి ఎదురుగా నైరుతి దిక్కున ఉంది. వేదవల్లిఅమ్మవారు తూర్పుముఖంగా ఉన్నారు. ఇక్కడే గరుత్మంతుని పెద్దవి(గ్రహం నిల్చున్నట్లున్న భంగిమలో ఉంది. చుట్టూ ఉండే (ప్రాకారమండపాల్లో నాలుగు మూలల్లోను వివిధోపయోగ గదులున్నాయి. రెండోఆవరణలో ఎడమవైపు వీరాంజనేయ, లక్ష్మీనర సింహ, సీతాలక్ష్మణసమేత కోదండరాముని ఆలయాలు మూడున్నాయి. ఆగ్నేయ దిశలో వంటశాల ఉంది.

మూడో(ప్రాకారంలోపల (ప్రధానాలయం ఉంది. ఆలయం ముందు వేదవల్లిఅమ్మవారిగుడికి కుడివైపు (ప్రాంగణం మధ్యలో వేద నారాయణస్వామి ముఖ్యాలయం ఉంది. ఆలయద్వారాల్లో గణపతి, దుర్గ మూర్తులున్నాయి. లోపల ముఖమండపం. దీని తరువాత ఒక అంత రాళం. అంతరాళంనుండి సుకనాసి గర్భగుడులచుట్టూ ఒక (ప్రదక్షిణపథం ఉంది. దీంట్లో మూడువైపులా ఒక కందకం ఉంది. అంటే నాల్గవవైపు అంతరాళంనుండి గర్భగుడివైపు వెళ్ళే(త్రోవ. ఎడమవైపు స్వామివారి, అమ్మవారి ఉత్సవవి(గ్రహాలు చిన్నగదిలో ఉన్నాయి. ఆళ్వార్ల వి(గ్రహాలన్నీ కూడా చక్కని నల్లనిరాతితో మలచబడి ఉన్నాయి. ఇవి ఆలయంలో తవ్వకాలు జరిపినపుడు దొరికాయి.

స్వామివారి గర్భగుడి వెలుపల అంతర(ప్రదక్షిణపథంలోని గోడల్లో వీణాధారి దక్షిణామూర్తి, నిలుచున్న గణపతి, దుర్గ, లక్ష్మీవరాహ స్వామి, (బ్రహ్మ, హయగ్రీవుడి వి(గ్రహాలున్నాయి.

(ప్రత్యేక సూర్యపూజలో....


స్నపనమండపం దాటిన తర్వాత గర్భగుడిలో వేదనారాయణ స్వామి వి(గ్రహముంటుంది. ఈ వి(గ్రహం కిరీట, కర్ణకుండల, కంఠ హారా లతో అలంకరణ చేయబడి ఉంటుంది. ఉభయదేవేరులతో దర్శనమిస్తాడు. స్వామి నడుము(క్రిందిభాగంనుండి మత్స్యరూపంతో ఉంటుంది. స్వామికి నిత్యపూజలు సు(ప్రభాతంతో (ప్రారంభమై ఏకాంతసేవవరకు జరుగుతాయి. మధ్యాహ్నం నాలుగుగంటలు వి(శ్రాంతి. తెప్పోత్సవం, వైకుంఠఏకాదశి, (బ్రహ్మోత్సవం, సూర్యపూజ మొదలైన ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. స్వామికి శనివారం అభిషేకం జరుగుతుంది. (ప్రత్యేకించి స్వామివారికి జరుపబడే సూర్యపూజ మరియు (బ్రహ్మోత్సవాలు మా(త్రం అంగరంగవైభవంగా జరుగుతాయి.

అపూర్వం!!



(ప్రతి ఏటా మార్చినెలలో
సూర్యుడు అస్తమించే సమయంలో
మొదటిరోజు స్వామివారి మత్స్యపుచ్ఛంమీద,
రెండోరోజు నాభిపైనా,
మూడోరోజు కిరీటంపైనా
కిరణాలు (ప్రసరిస్తాయి.

అదే ఇక్కడి (ప్రతిష్ఠాత్మకమైన
గొప్ప సంఘటనగా చెప్పకోవచ్చు.
ఈ ఉత్సవాలకంతా కూడా భక్తులు
తండోపతండాలుగా వచ్చి
స్వామివారి కృపకు పాత్రులౌతారు.



తెలుగునాట శిష్టులైనా, జానపదులైనా ప్రతిఒక్కరూ రామాయణగాథను తడివినవారే అనక తప్పదు. శిష్టులకన్నా జానపదుల పందిరికి అల్లుకున్న రామాయణలతకు ఆద్యంతాలు లేవు. ఆ సీతారాములతో జానపదులు తాదాత్మ్యం చెందారు. రామాయణకథనేకాక వారి జీవితవిశేషాలను కూడ సీతారాములకు ముడివేసి పాటలు అల్లుకుని మురిసిపోయారు మన జానపదులు. జానపదరామాయణపాటల్లో వారు సీతమ్మవారిపాత్రను ధైర్యశాలిగా, శక్తిసంపన్నురాలిగా తీర్చిదిద్దారు.

జానపదుల సీతమ్మ

– శ్రీ ఎం.సి. శివశంకర్

నీవెంటే నేనునూ....

జానపదుల సీతకు ఓ ప్రత్యేకత ఉంది. చెప్పాలంటే రామునికన్నా సీతమ్మను వారు చాలా చక్కగా చిత్రించారు. శిష్టసాహిత్యంలోని సీతమ్మవారిలా జానపదుల సీత అమాయక ప్రవృత్తి కలది కాదు. ఓ వంక గడుసుదనం, మరో ప్రక్క కోమలత్వం, చక్కని సంభాషణాచాతుర్యం జానపదుల సీతమ్మ సహజగుణాలు. పినతల్లి కైకేయివల్ల శ్రీరాముడు అరణ్యవాసానికి బయలుదేరుతూండగా సీతకూడా శ్రీరాముని నీవెంటే నేనూ వస్తానన్నది. రాముడు వద్దన్నాడు. అపుడు సీత ఏమంటుందో జానపదుల మదిలోని భావంద్వారా తెల్సుకుందాం.

జనకుడు ఏమని చేసె పరిణయము
అగ్నిహోత్రము తోడ సూత్రముగట్టి
అంగనరొ విడువనని శపథంబు జేసె
బెల్లము; జిలకర శిరమునందుంచి
చేసిన బాసలు అడవి గలసినవా
మానుబారిన తీగ మానుతోగాని
మానుబోయినతీగె మరి బ్రతుకగలదా?

ఇలా వివాహప్రాశస్త్యంతోపాటు శ్రీరామచంద్రునికి సతీపతులసంబంధాన్ని కూడ వివరించి చెప్పింది సీతమ్మ.

గడుసరివదిన ఏమన్నది?

అంతేకాక ఆడపడుచులతో కలసి ఒకరినొకరు హాస్యమాడేవేళ కూడ సీతాదేవిదే పై చేయి. ఆమె మాటలకు వారు నోరెత్తలేరు. ఒకసారి ఆడపడుచు శాంత సీతను, తోటి వదినెలను హాస్యమాడుతూ "మా తమ్ములను వలపించు సౌందర్యశాలురు మీరు, కావున మీకు దృష్టిదోషం తగులుతుంది" అని అంది. ఆ మాటలకు వెంటనే సీతమ్మ శాంతతో ఏమన్నదో చూద్దాం.

మాయన్న ఋష్యశృంగుని వనములో
కూడి ఎడబాయకుండ
ఏమీ యెరుగని తపసిని ఓ వదినా
కేళించి విడిచితివే ఓ వదినా!!

అంటూ వదినెగారినోటికి తాళమేసింది. దీన్నిబట్టి జానపదుల సీతమ్మ గడుసరితనం, చాకచక్యం ఎలాంటివో తెలుస్తోంది.

రాములవారు అరణ్యవాసానికి వెళ్ళేముందు గుహుడు, భరతుడు కలసి వారిని సాగనంపుతూ "పదు నాలుగేండ్లతర్వాత మీరాక ఏమాత్రం ఆలస్యమైనా మేము అగ్నిప్రవేశం చేస్తాము" అని రామునితో అన్నారు. అలా అన్నట్టుగానే రాకకు ఆలస్యం కావడంతో రాముడు హనుమంతుని పిలచి భరతునికి మా రాక తెలిపి రమ్మని పంపాడు. అపుడు సీత రామచంద్రునితో గుహుని విషయం గుర్తుచేసింది.

పదునాలుగేండ్లకు రాకుంటిరైన
అనలము దూకు ననుమానము లేదు
అని ఇట్లు శపథంబు చేసియున్నాడు
అంపుడు హనుమంతు నక్కడికి వేగ!!

అని అన్నది. ఈ విషయంలో జానపదుల సీత మేధాశక్తి ఎంత గొప్పదో తెలుస్తుంది. ఆ సమయంలో రామునిచెంత సీతమ్మ గనుక లేకుండి ఉంటే కథ అడ్డం తిరిగి శ్రీరామచంద్రుడు భక్తజనరక్షకుడన్న మాట కలసి పోయేది కదా!

ఊర్మిళాదేవివద్దకు లక్ష్మణుని పంపే సమయంలో కూడ సీతమ్మ ప్రధానపాత్ర వహించింది.

తిమ్మనాచార్యుని సత్యభామ అలుకకన్నా జాన పదుల సీతాదేవి అలుకేమిన్న. ఐతే సత్యలాగ ఈ సీత అతి గడుసరి కాదు. మహాసాధ్వి. పతి లేని లోకం ఆమెకు లేదు. తన పెంపుడుచిలుక "రఘురాము వొంట్లో లఘువు తప్పింది" అని పలుకగానే అతివ సీతమ్మ దిగ్గున లేచి విషయం వివరించుమని చిలుకను వేడుకున్నదట.

రాముడు, సీతమ్మ వామనగుంటలాడు కునే సమయంలో కూడ సీతమ్మదే పై చేయి. రామ చంద్రుడు ఓడిపోయినపుడు ఆట కట్టిపెట్టి మెల్లిగా లేచిపోతూండగా చిరుకోపాన సీత ఇలా అన్నది.

పిటపెట్లుమని బొంకి పారిపోదురా
మీమాటకు విలువెట నున్నది
దోలి గట్టక అడుగుదాటి నిను
కదలనివ్వను నిలు నిలువుమా!!

అంటూ రాముణ్ణే శాసించి నిలదీసింది. అబ్బో! జానపదుల సీత ఎంతటి ఘటికురాలు. ఎంత ధైర్యశాలి. ఇలాగే జానపదుల సీతమ్మపాత్రను ఎంత చక్కగా చిత్రించారో వివరించుకోడానికి ఎన్నెన్నో నిదర్శనాలున్నాయి. శిష్టులసీతమ్మ మహా సాధ్వీమణియైనా, జానపదులదృష్టిలో స్త్రీమణి యైనా, స్త్రీ సహజ మనస్తత్వం గల ఆంధ్రపురంధ్రి మనకు దర్శనమిస్తుంది.

ఒకసారి సీతాదేవి సమస్తభూషణాలు ధరించి అద్దంలో చూసుకుంటూండగా నీ అంత అందగత్తె వేరొకరు లేరు లెమ్మని రాముడన్నాడు. ఐతే వేరొకరిని గూడ చూస్తున్నావా! అని రాముని శంకిస్తూ ఇలా అన్నది.


ఏకపత్నీవ్రతుడని ఇచ్చెను తండ్రి
ఏకపత్నీవ్రతంబు ఇంపుగా తెలిసె

అని రామచంద్రునే దూషించింది. అందుకు రాముడు నవ్వి తాను ఏకపత్నీవ్రతుడైన రాముడనేనని చెప్పి తన అక్కున చేర్చుకున్నాడు. అపుడు సీత తన అనుమానాన్ని పోగొట్టుకున్నది. ఆహా! జానపదుల సీత ఎంత గడుసరి! ఎంతటి సౌందర్యరాశి!! స్త్రీ సహజమనస్తత్వం జానపద సీతాగానంలో మనకు అద్దంపట్టి చూపినట్టు అగు పిస్తుంది.

ఏడాదికోమారే...

నిజరూపదర్శనభాగ్యం

- శ్రీ కె.మల్లికార్జున



నరసింహస్వామి యోగమార్గంలో- అనాహతానికి, విశ్వచిత్రంలో సూర్య మండలానికి, దేవలోకాల్లో సుదర్శన చక్రానికి ప్రతీక. వరాహస్వామి-భూతత్త్వానికి, మూలాధారానికి, విశ్వచైతన్య మూలానికి ప్రతీక. వరాహమూర్తి ఎదిగి వచ్చి అనాహతంలోకి చేరుకున్నప్పుడు కుండలిని ఆత్మతత్త్వాన్ని దర్శిస్తుంది. ఇదే వరాహ నరసింహతత్త్వం. ఈ తత్త్వానికి ప్రతీకగా సింహాచలంలో శ్రీవరాహనరసింహ స్వామి ఆవిర్భావం జరిగింది. ఉభయ ఉపాసకులు ఈ స్వామివల్ల అభీష్టసిద్ధిని, ముక్తిని, ఆత్మానందాన్ని పొందుతారు.

దక్షిణభారతదేశంలోని వైష్ణవాలయాల్లో ప్రముఖంగా చెప్పుకోదగింది సింహాచలపుణ్యక్షేత్రం. శ్రీమహావిష్ణువు వరాహనారసింహ అవతారాలకలయికతో వెలసిన దివ్యక్షేత్రం సింహాచలం. ఇది విశాఖనగరానికి 16 కి.మీ.దూరంలో, సముద్రమట్టానికి 800అడుగులఎత్తులో కొండపై వెలసిన దైవం శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి. చందనాచ్ఛాదితుడైన స్వామి అశేషభక్తకోటికి ఇలవేలుపు.

విశేషచరిత్రగల సింహాచలంలో వరాహవదనంతో మానవశరీరంతో సుందరమనోహరరూపంతో స్వామి విరాజిల్లుతున్నాడు. ఈ రూపాన్ని “నిజరూపం” అని అంటారు. “వైశాఖశుద్ధతదియ” రోజున చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూపదర్శనభాగ్యం భక్తులకు లభిస్తుంది. మిగిలినరోజుల్లో చందనంపూత తోనే స్వామి దర్శనమిస్తాడు.

హిరణ్యకశిపునిబారినుండి బాలభక్తుడైన ప్రహ్లాదుణ్ణి రక్షించడానికి సింహ గిరిపై శ్రీమన్నారాయణుడు అసురుడితో సింహాచలేశ్వరరూపం ధరించి అతణ్ణి సంహరించాడు. ఆ సింహాచలేశుడే సింహాచలంలో వరాహనృసింహుడై జగద్వి ఖ్యాతిగాంచాడు.

చందనోత్సవం సహస్రఘటాభిషేకం

శ్రీవారి ఆనతిమేరకు పురూరవుడు స్వామికి పంచామృతాభిషేకం, సహస్ర ఘటాభిషేకం చేయించి, షోడశోపచారాలతో అర్చన చేసి, చందనలేపనం సమర్పించి అత్యంత వైభవంగా ఆరాధించాడు. కేవలం చందనోత్సవంతోనే సరిపెట్టక ఎన్నో మాసోత్సవాలను కూడా ఏర్పాటు చేశాడు పురూరవుడు. నాటినుండి నేటివరకు ఆన వాయితీగా అక్షయతృతీయనాడు చందనోత్సవం అత్యంత వైభవంగా జరుగుతోంది.

నాలుగువిడతలుగా చందనం సమర్పణ

వైశాఖశుద్ధతదియరోజున చందనోత్సవం సందర్భంగా స్వామి నిజరూపదర్శనభాగ్యం భక్తులకు జరుగుతుంది. అనంతరం స్వామికి తొలి విడతగా మూడు మణుగులచందనం పూస్తారు. తరువాత వైశాఖపౌర్ణమి, జ్యేష్ఠపౌర్ణమి (దీనినే గిరిపౌర్ణమిగా, గిరిప్రదక్షిణగా భక్తులు కీర్తిస్తారు) ఆషాడపౌర్ణమిరోజుల్లో మూడేసిమణుగుల శ్రీచందనం సమర్పణ చేస్తారు. ఇదికాక ప్రతి రోజు చందనం ముద్దలను మరలా విరాట్టుకు సమర్పించి నివేదన చేస్తారు.



శ్రీ కోదండరామస్వామి ఆలయం, తిరుపతి

- తలుపూరు రామరమేష్ కుమార్

శ్రీ కోదండరామాలయం ప్రఖ్యాతమైనదే కాక ప్రాచీనమైనది కూడ. ఇందులోని మూలమూర్తులు శ్రీకోదండరాములవారు, సీతాదేవి, లక్ష్మణ స్వామివారు. ఈ ఆలయం ఎదురుగానే శ్రీ భక్తాంజనేయస్వామి వారి ఆలయం ఉంది.

తిరుపతి పట్టణం నడిబొడ్డున తిరుమలకు కాలినడకన అలిపిరికి వెళ్ళేదారిలో ఈ ఆలయం వెలసి ఉండడం విశేషం! పట్టణం మధ్యలో ఉండటంవల్ల ఆటోల ద్వారాగాని, మరే ఇతర వాహనాల ద్వారా గాని ఈ ఆలయాన్ని చేరుకోవచ్చు. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్ నుండి సుమారు 1.5 కి.మీ.ల దూరంలో ఈ ఆలయం ఉన్నది.

"కలియుగ వైకుంఠ"ముగా పేరుపొందిన తిరుమల దివ్యక్షేత్ర మునగల "పుష్కరిణి" అన్ని యుగాలలోనూ వెలసివున్నదని అనేక 'పురాణాల' ఆధారంగా తెలుస్తూ ఉంది. అంటే కృత, త్రేతా, ద్వాపర యుగములలో కూడా తిరుమల క్షేత్రము దివ్యత్వమునొంది 'స్వామి పుష్కరిణి' ఆ యా కాలాలలోని పుణ్యమూర్తులచే దర్శించబడినది. అలాగే 'భవిష్యోత్తరపురాణం'లో దశరథపుత్రుడైన శ్రీరాముడు సీతాన్వేషణ సఫల మగుటకు శ్రీవారి పుష్కరిణిలో స్నానమాచరించినట్లు చెప్పబడింది. ఆనాటి కాలంలో ప్రస్తుతము స్వామివారి ఆలయం ఉన్న ప్రదేశంలో ఒక గుహ వెలసి ఉండేదని ప్రతీతి. అందుండి వెలువడుతున్న తేజస్సు గూర్చి వానరులు ప్రశ్నించగా (అంతఃకరణంలో తానే శ్రీహరియన్న విషయం తెలుపక) శ్రీరాములవారు ఈ ప్రదేశమంతా అంతటి తేజోమయమైనదేనని వారికి తెలిపారు! అలా రామాగమనం గుర్తుగా సీతా, రామ, లక్ష్మణుల అర్చామూర్తులతో ఈ ఆలయం ప్రతిష్ఠించబడిందనీ, దీనిని "జనమేజయ చక్రవర్తి" పునరుద్ధరించెనని "సవాల్ యే జవాబ్ పట్టీ"లోని ఈ ఆలయం గురించిన ఆధారాలు తెలిపాయి! ఈ ఆలయంలోని మూర్తులను "జాంబ వంతులవారు" ప్రతిష్ఠించిరని, తరువాత కాలంలో "జనమేజయ చక్రవర్తి" పునరుద్ధరించిరని (ఈ గాథల ఆధారంగా ఈ ఆలయం "పురాణ పురుషుల ప్రతిష్ఠ") స్థానికుల అభిప్రాయం. స్థానిక "రామచంద్ర పుష్కరిణి"లో ఈ ఆలయమునందలి మూర్తులు "జనమే జయ చక్రవర్తికి" లభించినట్లు భావిస్తున్నారు.

స్థానిక శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలోని "కూరత్తాళ్వార్ మండపం" ఉత్తరగోడ లోపలి భాగంలో లభ్యమైన శాసనం ప్రకారం ఈ ఆలయాన్ని "శక సంవత్సరము 1402 (క్రీ.శ. 1480)లో శఠగోపదాసర్ నరసింహమొదిలియార్– "నరసింహ ఉడయ్యార్" కాలంనాటి సంస్కృతి, సంప్రదాయల చిహ్నంగా–"రఘునాధుడు" అను పేరుతో శ్రీరామచంద్రుని విగ్రహాన్ని ఇచ్చి ఈ ఆలయాన్ని నిర్మించెనని తెలుస్తున్నది. కీ.శే.సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి గారి ఉద్దేశ్యం ప్రకారం ఈ "నరసింహ ఉడయ్యార్" గారే సాళువనరసింహరాయలు.

స్వామివారి ఆలయం నిర్మించినపుడే తిరుచానూరు సబ్బైయ్యర్ శ్రీ భక్తాంజనేయస్వామివారి ఆలయాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తున్నది.

ఆలయ నిర్మాణ విశేషాలు

ఆగమశాస్త్రానుసారంగ నిర్మింపబడిన ఈ ఆలయము చాలవరకు తిరుమల శ్రీవారి ఆలయాన్ని పోలివుంది! ఈ ఆలయంలోని శిల్పకళ విజయనగరకాలంనాటిదిగా గుర్తించవచ్చు. ప్రతిస్తంభంపై కూడా అనేక భాగవత ఘట్టాలు, రామాయణ ఘట్టాలు, దేవతామూర్తులు, దర్శనమిచ్చి, యంత్ర రూపంగా భక్తుల మనోభావాలను పునీతం చేస్తాయి!

గర్భగుడి విశేషాలు

శయనమందిరం నుంచి స్వామిని అతి దగ్గరగా చేరువ నుంచి దర్శించవచ్చు. శ్రీ కోదండరామస్వామివారు, దక్షిణభాగంలో శ్రీ సీతామహాలక్ష్మీ, వామభాగంలో శ్రీ లక్ష్మణస్వామివారు స్థానకభంగిమలో అర్చామూర్తులుగా ఆలయములో వెలసిఉన్నారు. ఇలా దక్షిణభాగంలో అమ్మవారు ఉండడం వైఖానస ఆగమశాస్త్రనిర్ణయంగా ఇక్కడి అర్చకులు చెప్తారు! తిరుమలలో శ్రీవారిఆలయంలోని సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాల అమరిక ఇలానే ఉంటుంది!

స్వామి వారు ఇంచుమించు శ్రీవేంకటేశ్వరస్వామివారి వలె దర్శనమిస్తున్నారు! శ్రీ వేంకటేశ్వరస్వామివారి వక్షఃస్థలమునందలి శ్రీమహాలక్ష్మీ, సీతామాతలాగా, అలానే స్వామివారి నాగాభరణములు శ్రీలక్ష్మణ స్వామివారిలాగా, శ్రీవారు మధ్యన శ్రీ కోదండరామస్వామివారిలాగా, అవతరించినట్లు అనిపిస్తుంది.

వైకుంఠద్వారాలను తలపింపచేసే విధంగా సువర్ణమయమై ఉన్న ఈ గర్భగుడి ద్వారాల ముందు, జయవిజయులు ద్వారపాలకులై సాక్షాత్ శ్రీమహాలక్ష్మీ, ఆదిశేషుని సమేతుడైన శ్రీహరిని తలపింపచేస్తున్నారు.

ఈ ఆలయంలో తిరుమలలో వలె పంచ బేరమూర్తులు ఉన్నారు. వైఖానస ఆగమములో పంచ బేరమూర్తుల ఆరాధన ప్రత్యేకంగా తెలుపబడి ఉన్నది. వీటిని మూలవర్లు, కౌతుకమూర్తులు, ఉత్సవమూర్తులు, స్నపనమూర్తులు, బలిమూర్తులుగా చెప్తారు. ఇవి నిత్యపూజలలో ఉన్నవి. ఇంకనూ శ్రీభక్తాంజనేయ స్వామివారి ఉత్సవమూర్తి, శ్రీ చక్రత్తాళ్వార్, పాన్పుసేవకు పరుండబెట్టే శ్రీతాండవకృష్ణునిమూర్తి మనకు దర్శనమిస్తాయి.

దక్షిణభాగంలో (కుడిప్రక్కన) అమ్మవారు ఉండేలా దర్శించటం వల్ల మోక్షప్రాప్తి కలుగుతుందని, వామభాగంలో (ఎడమ ప్రక్కన) అమ్మవారు ఉండేలా దర్శిస్తే ఐశ్వర్యం సిద్ధిస్తుందని పూర్వీకుల నమ్మకం! శ్రీరంగంలోని శ్రీ కోదండరామాలయంలోని సీతారామాలక్ష్మణుల అమరిక ఇలానే ఉండి అక్కడి వారు అలాంటి అమరికను కల్యాణరామునిగా కొలవడం విశేషం.



జగద్గురు ఆదిశంకరులు

- విద్వాన్ పి.చెంచుసుబ్బయ్య

మహాపురుషుల ఆశ్రయం లేనిదే మానవుల అజ్ఞానాంధకారం తొలిగి, యథార్థజ్ఞానం కలుగదు. భగవంతుడు సమస్త ప్రపంచాన్నీ సృష్టించి- సంసారబంధవిముక్తికై తానే స్వయంగా- అవతారపురుషులుగా, మహాపురుషులుగా రూపొంది, ముక్తి సాధనకు తోడ్పడుతున్నాడు. బ్రహ్మవిద్యామార్గాన్ని విస్తృతంగా బోధించి, మనుషుల్ని మనీషుల్నిగా చేస్తున్నాడు.

ఈ కలియుగంలో దాదాపు 2000ల సంవత్సరాలకు ముందు పరమశివుడు శంకరాచార్యులుగా అవతరించి, వేదాంత విరుద్ధమైన మతాల్ని దూరంచేసి, అద్వైతమతాన్ని లోకానికి ప్రబోధించారు. ముఖ్యంగా జ్ఞానబోధమే ఆదిశంకరులధ్యేయమైనా- అందుకు అవసరమైన కర్మనూ, భక్తినీ, వైరాగ్యాన్నీ కూడ సామాన్యులనుండి మాన్యులవరకూ గ్రహించేందుకు వీలుగా రచనలూ, ప్రబోధాలూ చేశారు. జీవించింది 32 సంవత్సరాలే అయినా - శాశ్వతమైన కీర్తిని సాధించారు. అల్పకాలంలోనే ఆసేతు హిమాచలం సంచరించి, దేశసమైక్యతకు, ధార్మిక జ్ఞానానుభవానికి ఎంతో కృషి చేశారు. షణ్మతాచార్యులై అందరికీ పూజ్యుడయ్యాడు. శైవం, వైష్ణవం, శాక్తం, గాణాపత్యం, సౌరం, కపాలం అనే ఆరాధనా విధానాలూ, పంచాయతన పూజలూ స్థాపించారు.


శివావతారుడు కనుక బాల్యంలోనే వేదవేదాంగాలూ, స్మృతులూ అలవోకగా అవగతాలయ్యాయి. తల్లిని ఒప్పించి- సన్యాసం స్వీకరించి, గోవిందపాదాచార్యులు వద్ద శిష్యత్వం చేశారు. వైదికేతర సిద్ధాంతాల్ని ఖండించి, సనాతన ధర్మస్థాపనకు స్థిరమైన పునాదులు వేశారు. వ్యాసుని తర్వాత అంతటి ధార్మిక జ్ఞానసేవలు చేసి, నరుల్ని, నారాయణుల్నిగా తీర్చిదిద్దడంలో శంకరులే ముఖ్యులు.

పరమశివుడు కదలని (స్థాణువు) మూర్తి కాగా- ఆది శంకరులు కదిలే శివుడన్నారు - పెద్దలు.

శ్రుతి స్మృతి సమ్మతమైన శంకరుల వారి 'అద్వైత సిద్ధాంతం' సాధన చేస్తే - తప్పక సిద్ధించే దివ్యానుభూతే! ఇది మాటలకూ, వ్రాతలకూ అందదు. కేవలం ఆత్మైకవేద్యం - అది. జీవించి ఉండగానే ముక్తుడై ప్రవేశించవచ్చుననే భగవద్గీతా సిద్ధాంతాల్ని - శంకరులు చక్కగా, ప్రామాణికంగా వివరించారు.

ప్రస్థానత్రయమైన వేదాలూ, ఉపనిషత్తులు, భగవద్గీత మూడింటినీ చక్కగా సమన్వయించి, భారతీయుల జ్ఞానవిజ్ఞానాల ఐశ్వర్యాన్ని లోకానికి చాటారు- ఆదిశంకరులు. అనేకమంది శిష్యుల్తో యావద్భారతదేశం సంచరించి, దేశం నలుమూలలా నాల్గుమఠాలు స్థాపించి- భారతదేశం ఒకే ధార్మిక, తాత్త్విక సంపదలతో అలరారుతుండాలని నిర్విరామంగా కృషి చేశారు.

కర్మ కంటే జ్ఞానమే అధికమనే విశిష్టార్థాన్ని ప్రామాణికంగా నిరూపించారు. సకలశాస్త్రపారంగతుడై, కాశ్మీరులోని శ్రీశారదాపీఠాన్ని అధిరోహించి - 'జగద్గురువు' అనే ఉన్నతోన్నత స్థితిని పొందాడు. ఎన్నో ఉపదేశ గ్రంథాలూ, స్తోత్రాలూ, ప్రకరణ గ్రంథాలు- మున్నగునవి శంకరుని రచనలు. భగవద్గీతకూ, విష్ణు సహస్రనామావళికీ, లలితా త్రిశతికి, సనత్సుజాతీయానికీ. ఇలా ఎంతో ప్రామాణికమైన వ్యాఖ్యానాలు సంతరించారు. వీరు రచించిన స్తోత్రాల్లో దక్షిణామూర్తిస్తోత్రం, సౌందర్యలహరి, శివానందలహరి, భజగోవిందస్తోత్రం, లక్ష్మీనృసింహకరావలంబ స్తోత్రం విశేష వ్యాప్తినొందాయి. మొత్తం దాదాపు 200లకు పైబడి వీరి రచనలు కన్పిస్తున్నాయి. శ్రీరాముడూ, శ్రీకృష్ణుడూ, వేదవ్యాసుడూ, ఆదిశంకరాచార్యులూ- ఈ నల్గురూ లేకపోతే- మన సనాతన ధర్మం- ఏమై ఉండేవో ఊహించలేం! కనుక శంకరులు అవతరించిన వైశాఖశుద్ధపంచమిని మనం చిరకాలం స్మరించి, వారి బోధల్ని గ్రహించి, జ్ఞానులమై తరించాలి.





తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామివారికి (మార్చి 08 నుండి 12 వరకు) జరిగిన తెప్పోత్సవ దృశ్యం



శ్రీ కుమారధారతీర్థ ముక్కోటిలో (తిరుమల) పాల్గొన్న భక్తులు (12-03-2017)

ఫిబ్రవరిలో జరిగిన

శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ దృశ్యమాలిక

(శ్రీనివాసమంగాపురం)



పెద్దశేషవాహనం



ఉభయదేవేరులతో శ్రీ స్వామివారు



హంసవాహనం



గజవాహనం



హనుమద్వాహనం



ముత్యపుపందిరివాహనం



సూర్యప్రభవాహనం



చంద్రప్రభవాహనం

ఫిబ్రవరిలో జరిగిన
శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ దృశ్యమాలిక
(తిరుపతి)



చిన్నశేషవాహనం



అధికారనందివాహనం



కల్పవృక్షవాహనం



ఆదిదంపతులు



నందివాహనం



భూతవాహనం



శ్రీచంద్రశేఖర, కామాక్షిఅమ్మవారు



వ్యాఘ్రవాహనం





తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి
గౌ॥ మాన్యశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు
22-02-2017న శ్రీ స్వామివారికి, అమ్మవారికి
సమర్పించుకున్న దివ్యాభరణాలు

శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించిన
తి.తి.దే. పాలకమండలి అధ్యక్షులు, సభ్యులు,
తి.తి.దే. అధికారులు





అంతర్జాతీయ మహిళాదినోత్సవం (మార్చి 08) సందర్భంగా తిరుపతి మహతి కళాక్షేత్రంలో జరిగిన తి.తి.దే. మహిళా ఉద్యోగుల కార్యక్రమం


పరశురాముని క్షాత్రతేజం - శ్రీరాముని దివ్యతేజం

- డా॥ రేవూరి అనంతపద్మనాభరావు

దశావతారాల్లో మొదటి ఐదుఅవతారాలు ఒక వర్గానికి చెందినవి. మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామనావతారాల్లో జీవపరిణామక్రమవికాసం కన్పిస్తుంది. రెండవవిభాగంలోని తొలి అవతారం పరశురామావతారం. ఇది క్షాత్రతేజానికి ప్రతీక. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు పరిపూర్ణావతారాలు. శ్రీమద్భాగవతంలో ఆదిపురుషావతారం మొదలు కల్కిఅవతారంవరకు 28అవతారాలు చెప్పబడ్డాయి.

అవతార సంక్రమణంలో....

శ్రీమద్రామాయణ బాలకాండలో పరశురామ రామ సంవాదం అద్భుతంగా వర్ణించబడింది. ఒక రామావతారం నుండి మరొక రామావతారానికి మారే సంక్రమణాన్ని ప్రత్యక్షంగా మనం దర్శించవచ్చు. పరశురామునిలోని క్షాత్రతేజము - శ్రీరామునిలోని వినయవిధేయతలు దివ్యతేజం మహాద్భుతంగా చిత్రించబడ్డాయి.



శివధనుర్భంగం చేసి సీతాస్వయంవరానంతరం తండ్రి దశరథునితో కలిసి అయోధ్యకు ప్రయాణమయ్యాడు శ్రీరాముడు. మార్గమధ్యంలో హఠాత్తుగా, దిగ్భ్రమచెందేలా పరశురాముడు ఎదురుపడ్డాడు.

రామ! దాశరథే వీర వీర్యం తే శ్రూయతే అద్భుతం
ధనుషో భేదనం చైవ నిఖిలేన మయాశ్రుతం

(బాలకాండ 75-1)

అంటూ రాముని శివధనుర్భంగవిశేషాన్ని తాను విన్నట్లు పరశురాముడు చెప్తూ, ద్వంద్వయుద్ధం చేద్దాం రా! అంటూ సవాలు విసిరాడు. శివధనుస్సు, విష్ణుధనుస్సుల పూర్వగాథలను వివరించాడు.

తన కుమారుల పట్ల దాక్షిణ్యం చూపుమంటూ దశరథమహారాజు ముకుళితహస్తాలతో పరశురాముని ప్రార్థించాడు. ఆ మాటలను పరశురాముడు లెక్క చేయలేదు. రామునితోనే ముఖాముఖిగా మాట్లాడాడు. "ఓ దశరథరామా! నీవు చేసిన తాటక సంహార, శివధనుర్భంగాలను గూర్చి విన్నాను. ఇదిగో ఈ విష్ణు ధనుస్సును తెచ్చాను. ఇది నా తండ్రి జమదగ్నిమహర్షిద్వారా నాకు సంక్రమించింది. దీన్ని ధరించడానికి నీవు పరాక్రమవంతుడవైతే, నేను నీకు ద్వంద్వ యుద్ధం సమకూరుస్తాను. ఈ ధనుస్సును దేవతలు విష్ణువుకిచ్చారు. విష్ణువు భృగు కుమారుడైన రుచీకమహర్షికి, ఆయన తన పుత్రుడైన జమదగ్నికి ఇచ్చాడు. మా తండ్రియైన జమదగ్ని నాకిచ్చాడు.

కార్తవీర్యార్జునుడు మా తండ్రిని చంపాడు. దానికి కోపించిన నేను 21సార్లు భూమిని చుట్టి క్షత్రియవంశ నాశనం చేసి భూతలాన్ని నా వశం చేసుకొన్నాను. తర్వాత యజ్ఞంచేసి ఆ భూమి కశ్యపమహర్షికి దానం చేశాను. నేనిప్పుడు మౌన వృత్తిలో మహేంద్రపర్వతంపై నివసిస్తున్నాను. శివధనుర్భంగ వార్తవిని ఇక్కడికొచ్చాను. నీ క్షత్రియత్వాన్ని నిరూపించి శివ ధనుస్సును విరిచినట్లే ఈ విష్ణుధనుస్సును కూడా ఎక్కుపెట్టు. ఆ పిమ్మట నీతో ద్వంద్వయుద్ధం చేస్తానని" పరుషంగా మాట్లాడాడు పరశురాముడు.

తనతండ్రి తనపక్కనే ఉండడంవల్ల రాముడు వినయంతో మాట్లాడాడు. పెద్దలయెడ గౌరవం పాటించడం రాముని సహజలక్షణం.

శ్రుతవానస్మి యత్కర్మ
కృతవానసి భార్గవ!
అనురుధ్యామహే బ్రహ్మన్
పితురానృణ్యమాస్థితః **(బాలకాండ 76-2)**

రామునిలోని పౌరుషం పెల్లుబికింది. 'ఓ భార్గవరామా! నీవు పితౄణం తీర్చుకొన్నందుకు ప్రశంసార్హుడవు. కానీ, నేను వీర్యహీనుడననీ, ఈ ధనుస్సును ఎక్కుపెట్టలేననీ, క్షత్రియత్వానికి అనర్హుడననీ నీవు ప్రకటించడం అర్థరహితం.'

అవజానాసి మే తేజః
పశ్యమే అద్య పరాక్రమం **(బాలకాండ 76-3)**

అన్నాడు రాముడు.

ఇంతవరకు రామ పరశురాములు అందరితో కలిసి ఉన్నారు. ఇప్పుడు వారికి దూరంగా ఇద్దరూ పరస్పరాభిముఖులై ఆయుధం విసరడానికి తగినంత దూరంలో నిలుచున్నారు. వారిద్దరిమధ్య జరిగిన ఘర్షణ దశరథునికి, వసిష్ఠునికి, రామ లక్ష్మణులకు తప్ప ఇతరులకెవ్వరికీ తెలీదు. ఇలాంటి సన్నివేశమే మహాభారతంలో గీతోపదేశసమయంలో కన్పిస్తుంది. శ్రీకృష్ణుడు బోధించిన సన్నివేశం దివ్యదృష్టిగల ఒక సంజయునికి మాత్రమే తెలుసు. ఇతరులకు తెలీదు.

శ్రీవారి ఆలయంలో ఉన్నప్పుడు
మౌనంగా - మనస్సులో 'ఓం శ్రీవేంకటేశాయ నమః'
అని ధ్యానించుకోండి.

శ్రీరాముడు క్రుద్ధుడై భార్గవరామునిచేతిలోని ధను ర్బాణాలు స్వీకరించాడు. వాటితోబాటు పరశురామునిలోని అవతారదివ్యత్వాన్ని కూడా సంగ్రహించాడు. రాముని హస్తానికి ఆ దివ్యత్వం ఉంది. ఆయన కరస్పర్శ సీతాలక్ష్మణ హనుమంతు లకు, ఉడుతకు మాత్రమే లభించాయి. ఒక వారలో రెండు కత్తులు ఇమడవన్నరీతిలో అవతారసమాప్తి జరిగింది.

దశరథరాముడు కోపంగా బాణాన్ని సంధించి - 'ఓ భార్గవరామా! విశ్వామిత్రసంబంధంచేత నీవు నాకు గౌరవ భాజనుడవయ్యావు. అందుచే ఈ బాణాన్ని నీపై వదల లేనన్నాడు.'

ఇమాం పాద గతిం రామ! తపోబల సమార్జితాన్ ।
లోకాన్ అప్రతిమాన్ వా తే - హనిష్యామి యదిచ్ఛసి ॥
(బాలకాండ 76-7)

"నీవు ఋషిత్వంతో సంపాదించిన స్వర్గలోకాన్ని లేదా తపోబలాన్నిగాని నేను హరిస్తాను. ఈ విష్ణుబలం వృథాకారాదు" అన్నాడు రామచంద్రుడు.

ఈ సమయానికి బ్రహ్మాదిదేవతలు, గంధర్వాప్సరో గణాలు ఆకాశపథంలో నిలిచారు. పద్మపత్రనేత్రుడైన శ్రీరాముని దర్శిస్తూ పరశురాముడు "ఈ భూమి కశ్యపాధీనం. అందువలన నేనార్జించిన స్వర్గాన్ని హరించు. నీవు ధనుస్సును ఎక్కుపెట్టిన విధానం చూసి నీలోని మధువైరిని దర్శించాను. నేను మహేంద్ర పర్వతానికి వెళ్లిపోతాను. నీవు బాణాన్ని వదలిపెట్టు" అన్నాడు.

శ్రీరాముడు బాణప్రయోగం చేసిన మరుక్షణం పరశు రాముడు మహేంద్రపర్వతసానువులు చేరుకున్నాడు. ఆయన చేతిలోని పరశువు అదృశ్యమైపోయింది. ఈ విధంగా సాగిన రామపరశురామసంవాదంలో రెండు అవతారాల మాహాత్మ్యం స్పష్టమైంది. తన గురువైన విశ్వామిత్రసంబంధంచేత పరశు రామునితో రాముడు మర్యాదపూర్వకంగా మాట్లాడటం, తండ్రి సమక్షంలో తన గొప్పదనాన్ని ప్రకటిస్తూ మాట్లాడకపోవడం శ్రీరామచంద్రుని ఆర్షతేజోవికాసమని చెప్పొచ్చు.



తిరుమలలో వసంతోత్సవాలు

- కీ.శే. పండిత వేదాన్తం జగన్నాథాచార్యులు

తిరుమల ఆలయంలో వసంతోత్సవం క్రీ.శ.1360వ సం॥లో ప్రారంభమైంది. తిరుమలలో జరిగే వసంతోత్సవాలు ముఖ్యంగా మూడున్నాయి. అందులో మొదటిది బ్రహ్మోత్సవసమయంలో జరిగే కార్యక్రమం. రెండవది వసంతఋతువులో జరిగే ఉత్సవం. మూడవది భక్తాదులు 'ఆర్జితసేవ'గా జరిపించే ఉత్సవం.

తిరుమలపై వెలసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారికి, ప్రతి సంవత్సరం వసంతఋతువునందు చైత్రమాసంలో శుద్ధ త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమ అనే ఈ మూడు తిథులందు వసంతోత్సవాలు జరుగుతాయి. ఇందు-

> **ఏప్రిల్ 08నుండి 10వరకు తిరుమల శ్రీవారి వసంతోత్సవాల సందర్భంగా...**

మొదటిరోజు శ్రీవారికి ప్రాతఃకాలారాధనం, మాధ్యాహ్నికారాధనమైన తరువాత శ్రీమలయప్ప స్వామివారు శ్రీభూదేవులతో బంగారుతిరుచ్చిలో వేంచేస్తారు. అలా తిరువీథుల ఉత్సవంలో ఆలయానికి పశ్చిమ భాగంలో ఉన్న వసంతమండపానికి చేరుకుంటారు. అక్కడ శ్రీవారికి ఆరాధనం, అభిషేకం, అలంకారం జరుగుతాయి. ఈ రోజు సాయంకాలం ఆస్థానం జరిగి తిరువీథుల ఉత్సవంలో తిరిగి శ్రీవారి సన్నిధానానికి చేరుకుంటారు.

రెండోరోజు శ్రీమలయప్పస్వామివారికి శ్రీభూదేవులతో కూడా ఆరాధనం జరుగుతుంది. ఈ రోజున వెండితేరును అధిరోహిస్తారు. ఆ రథోత్సవం పూర్తైన తర్వాత ఆ రథాన్ని వీడి వసంతమండపానికి చేరుకుంటారు. అచ్చట ఆరాధనం, అభిషేకం, అలంకారం జరుగుతాయి. ఈ రోజున సాయంకాలం ఆస్థానం జరిగి తిరువీథుల ఉత్సవంలో తిరిగి శ్రీవారి సన్నిధానానికి చేరుకుంటారు.

మూడోరోజు ఆరాధనమైన తర్వాత ఒక తిరుచ్చిలో శ్రీభూదేవులతో కూడా శ్రీమలయప్పస్వామివారు, రెండోతిరుచ్చిలో శ్రీసీతారామలక్ష్మణులు, మూడోతిరుచ్చిలో శ్రీరుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామివారు, నాల్గోతిరుచ్చిలో శ్రీఆంజనేయస్వామివారు బయలుదేరి తిరువీథుల ఉత్సవంలో వసంతమండపానికి చేరుకుంటారు. అచ్చట శ్రీవార్లకు ఆరాధనం, అభిషేకం, అలంకారం జరుగుతాయి. ఈ రోజున సాయంకాలం త్రేతాయుగావతారమైన శ్రీరామచంద్ర చక్రవర్తిస్వామివారు, ద్వాపరయుగావతారమైన శ్రీకృష్ణస్వామివారు, కలియుగ ప్రత్యక్ష అర్చావతారమైన శ్రీవేంకటేశ్వరస్వామివారు ఆస్థానంలో వేంచేసి ఉంటారు. ఆ దేవతామూర్తులందరినీ ఒకేచోట భక్తకోటి దర్శించి జన్మసాఫల్యం పొందుతారు. ఇదొక అపూర్వసంఘటనగా భక్తకోటి తలుస్తారు. అలా ఆస్థానం పూర్తైన తర్వాత సమస్తపరివారంతో, భక్తబృందంతో తిరువీథుల ఉత్సవంలో వేంచేసి శ్రీవారిసన్నిధానాన్ని ప్రవేశిస్తారు. ఈ ఉత్సవం వసంతఋతువునందు జరుగుతుంది. కాబట్టే దీనికి 'వసంతోత్సవం' అనిపేరు. అలాగే సమస్త కోరికలను కూడా సమకూర్చేదని ఆగమాలు చెప్తున్నాయి.

ఇదీ తిరుమలలో జరిగే మూడురోజుల వసంతోత్సవ వైభవం.

కైంకర్యమే.. తనువు దాల్చితే....

12

– డా॥ కంపల్లె రవిచంద్రన్



(శ్రీరామానుజులు శ్రీయామునాచార్యులవారి గురించి తెలుసుకోవాలని తిరుమలనంబిని అభ్యర్థించడం ఈ సంచికలో చదువవచ్చు.)

ఇదిలా ఉండగా తిరుమలనంబికి మరో మేనల్లుడు గోవిందుని విషయం కలవరపాటు కలిగించేది.

కాశీయాత్ర సందర్భంగా గోవిందునికి గంగలో ఒక శివలింగం లభించింది. అతడు శివలింగంతో గ్రామం చేరుకున్నాడు. శివలింగ అర్చనలో నిమగ్నుడయ్యాడు.

ఒకనాటిరాత్రి శివుడు కలలో దర్శనం ఇచ్చాడు. గోవిందుని శ్రీకాళహస్తి చేరుకొమ్మని ఆదేశించాడు. ఆ ప్రకారం గోవిందుడు శ్రీకాళహస్తి చేరాడు. శివార్చనతో కాలం గడుపుతున్నాడు.

తిరుమలనంబి తిరుమలస్వామిని సేవిస్తున్నారు. వారు తరచుగా శ్రీకాళహస్తి వెళుతున్నారు. మేనల్లుడు గోవిందుని కలుసుకుంటున్నారు. వైష్ణవం బోధిస్తున్నారు. కానీ అంతగా ఫలితం కనిపించడం లేదు.

రామానుజుల మనసు ఆనాడు ఎందుకనో గతం వైపుకు పరుగుతీసింది.

సంధ్యాసమయంలో భోజనానంతరం ఇంటి ముంగిట పండువెన్నెల్లో ఆరుబయట చాపలు పరచుకుని, తల్లిదండ్రులు, మేనమామ కూర్చుని ఆత్మీయంగా మాట్లాడుకుంటూ ఉన్నారు.

మేనల్లుని నడవడికకు, అతని విద్యాకౌశల్యానికి శ్రీశైలపూర్ణులు సంతృప్తి చెందారు. ఆయన మేనల్లునికి కొన్ని ప్రోత్సాహకరమైన మాటలు చెప్పి ఆశీర్వదించారు. రామానుజులు ఆళ్వారుల దివ్యచరిత్రలన్నీ తల్లిదండ్రుల ద్వారా విని ఆనందించేవారని తెలుసుకుని ఎంతో సంతోషపడ్డారు.

ఇలా మాట్లాడుకుంటూ ఉన్నసమయంలోనే యామునాచార్యుల ప్రతిభ, శిష్యవర్గం గురించి ప్రసక్తి వచ్చింది. ఇదివరకే తండ్రి సందర్భానుసారంగా రామానుజులకు యామునాచార్యుల ఘనతను గురించి చెప్పే ఉన్నాడు. అయినా యామునల గురించి ఇంకా విస్తారంగా తెలుసుకోవాలని కుతూహలపడ్డారు రామానుజులు. తన మేనమామ యామునాచార్యుల శిష్యవర్గంలోని వారు కావడం వల్ల వారినుండే నేరుగా యామునులవారి గురించి అనేక విషయాలు తెలుసుకోవడం యుక్త మని భావించిన జిజ్ఞాసువు రామానుజులు. "మామగారూ! మీ ఆచార్యులూ, యావద్వైష్ణవాచార్యులు అయిన శ్రీయామునాచార్యుల గురించి పూర్తిగా మీ నుండి తెలుసు కోవాలనుకుంటు న్నాను" అని అడిగారు తిరుమలనంబిని. ఆయన ఎంతో ఉప్పొంగిపోయారు. నిజమైన శిష్యునికి తమ గురువు గురించి గొప్పగా చెప్పడం కన్నా ఆనందమేముంటుంది.

రామాయణంలో మిథిలలో అహల్యానందనుడు శతానందుడు విశ్వామిత్రమహర్షి గొప్పతనం రామునికి తెలియజేసిన ఘట్టం గుర్తుకు వచ్చింది తిరుమలనంబికి. ఆయన చిరుమందహాసంతో, మేనల్లుని చూస్తూ, తన రెండుచేతులతో వారి తలను స్పృశిస్తూ, మూర్ధాన్ని ముద్దాడారు.

హృదయంలో మాలిన్యం ఉన్నవారు ఆరోగ్యవంతులు కాలేరు

ఆ తర్వాత ఆచార్యరత్నమైన ఆళవందారు గూర్చి చెప్పడం ప్రారంభించారు.

ఐహికాముష్మిక సుఖాన్ని అనుభవించడానికి భగవత్కృప కావాలి. భగవత్కృప కలగాలంటే జ్ఞానభక్తి వైరాగ్యాలుండాలి. అవి కలగడానికి వేదం సరిగా తెలియాలి. అలా తెలిసి అందరూ కృతార్థులు కావడానికే స్వామి కృప వల్ల ఆళ్వార్లు అవతరించారు. వారు ప్రబంధాలను అనుగ్రహించారు. భాష్యకారులు (ఉడయవరులు) బ్రహ్మసూత్రాలకు, ఉపనిషత్తులకు, భగవద్గీతకు భాష్యాలు రాశారు. పూర్వాచార్యులే భాష్యకారులకు ప్రమాణం. వారి పథాన్ని అనుసరించే వీరు భాష్యం చేశారు. భాష్యకారుల వాక్యమంటే వేదమే. భాష్యకారులు పూర్వాచార్యుల్ని ప్రమాణంగా స్వీకరించడం వల్ల ఆ ఆళ్వార్లు ఎంతో ముఖ్యులు.

వేదశాస్త్రపురాణాలకు అనేకవిధాలుగా అర్థాలు ఏర్పడ్డాయి. ఆ అర్థాలలో కొన్ని అపార్థాలకు కూడా దారి తీశాయి. వాటిని గ్రహించినట్లయితే అవి మనల్ని కాపాడవు. అర్థాలు సప్రమాణంగా ఎలా తెలియాలో అలాగే తెలియాలి. లేకుంటే అది కాపాడదు. ఔషధంలో వీరం, పూరం, పాషాణం చేరుతాయని మనం సొంతంగా తెచ్చి ఉపయోగిస్తే మరణం సంభవిస్తుంది. దాన్ని వైద్యుడే ఇవ్వాలి. మనం విపరీతంగా తలచి తీసుకుంటే చెడుతాం. ఒకే వేదం పరవిద్య అంటే గొప్పవిద్య అని, అపరవిద్య అంటే తగిన విద్య అని చెప్పబడుతుంది. చతుర్వేదాలు, ఇతర శాస్త్ర పురాణాలు, ఉపనిషత్తులు అపరవిద్యలు అనబడుతాయి. వేదాలు, ఉపనిషత్తులూ పరబ్రహ్మాన్ని చూపవా? వాటినేల అపరవిద్యలనాలని అంటే, అవి చూపుతాయి. అయితే వారు వారు వారి వారి బుద్ధికి తగ్గట్టు అర్థాల్ని చెప్పారు. వేదం లోపలి వస్తువును పెద్దలు ఎలా తెలిపారో అదే పరవిద్య.

వైకుంఠపాళి

:: 17 - సమాధానాలు ::

1 చా	రు	2 ద	త్త	3 డు		4 తా	డు	5 కు
కి		క్ష		కు		త		బే
6 త	క్షి	య		చి		7 తా	మ	ర
		జ్ఞం		రు		త		స
8 కాం	స్యం		9 ఫా		10 ది		11 త	తి
చ			12 ల	ల	న		మ	
13 న	భం		నే		14 క	ర్మ	సా	15 క్షి
మా			16 త్ర	స్త	రు			తి
17 ల	లా	ట	ము		18 డు	ము	గ	జం

వేదార్థాలను సరిగా తెలుసుకోవడానికి మనకు తగిన బుద్ధివివేకాలు లేనందువల్ల మూలపురుషుడై, దర్శనాచార్యుడైన అతడు తెలిపినట్లు తెలియాలి. ఆలోచించగా ఉడయవరులు అలాంటివారు. వారు అనేక దుర్మతాలను ధ్వంసం చేసి ప్రమాణయుక్తంతో వైష్ణవసిద్ధాంతాన్ని శాశ్వతంగా స్థాపన చేసారు.

వారు వెదకి చూసిన వస్తువును తెలియవలెనంటే ఉడయవరుల సూక్తులననుసరించే వేదశాస్త్ర పురాణాలను తెలుసుకోవాలని అర్థం.

సాధారణంగా పురుషులను కాపాడడం గొప్పకాదు. పురుషుడు ఎక్కడైనా ఉండగలుగుతాడు. మహిళల్ని కాపాడడమే కష్టం. కాబట్టి, స్త్రీలనే కాపాడాలి. పాండవులు జూదమాడి ఓడిపోయినప్పుడు శ్రీకృష్ణస్వామి రాలేదు. ఉపేక్షించాడు. కానీ, ద్రౌపదిని వస్త్రాపహరణ సమయంలో రక్షించాడు. దుర్వాసముని పరీక్షలో కూడా స్వామిని పాంచాలి వేడుకోగా స్వామి వచ్చి కథ రక్తికట్టించాడు.

యద్యదాచరతి శ్రేష్ఠస్తత్త దేవేతరోజనః
స యత్ ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే.

(భగవద్గీత, మూడవ అధ్యాయం, 21 శ్లోకం)

అన్నట్లు శ్రీకృష్ణస్వామి ఈ సంగతిని అనుసరించి చూపాడు. (ఇంకా ఉంది)

పున్నమికల్యాణసోముడు మన ఒంటిమిట్ట కోదండరాముడు

- శ్రీ కట్టా నరసింహులు

ఏప్రిల్ 10, ఒంటిమిట్ట కోదండరామస్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా...

కల్యాణ పరమార్థం

'కల్యాణం' అనే పదానికి నిర్వచనం చెప్పాలంటే ఎన్నో అర్థాలు, పరమార్థాలు గోచరిస్తాయి. అందులో శుభప్రదమనే అర్థాన్నే ఎక్కువగా తీసుకుంటాం. సాధారణంగా లోకంలో 'సీతారామకల్యాణం' అనే మాటే మనకు ఎక్కువగా వినిపిస్తుంది. కారణం కల్యాణపరమార్థమైన దాంపత్యానికి దివ్యత్వాన్ని ఆపాదించింది సీతారాములే కాబట్టి. భార్యా భర్తల అనుబంధానికి, అనురాగానికి ప్రేమాస్పదమైన అర్థాన్నిచ్చిన ప్రేమమూర్తులు వారు. ప్రతీ జంట సీతారాముల్లాగా జీవిస్తే సమాజంలో ధార్మిక జీవనం, దాంపత్యవైశిష్ట్యం వెల్లివిరుస్తాయి గదా! ధార్మిక జీవనంతో వెల్లివిరిసే సమాజం మూలంగా దేశమంతా సుఖ శాంతులు వర్ధిల్లుతాయని చెప్పొచ్చు. అందుకే సీతారామకల్యాణ మంటేనే జగత్కల్యాణమని అర్థం.



సీతారాముల కల్యాణతలంబ్రాలవిశిష్టత

సీతారామకల్యాణంలోని తలంబ్రాలకు ఓ విశిష్టత ఉంది. అక్షతలు అంటే సర్వశుభాన్ని కల్గించేది అని అర్థం. బియ్యపుధాన్యానికి పసుపుకుంకుమ కలిపి పెట్టేవాటినే అక్షతలు అని అంటారు. అందులో ధాన్యం అంటే పరబ్రహ్మ స్వరూపం. పసుపు మంగళప్రదాయకం. కుంకుమ సాక్షాత్తు అమ్మస్వరూపం. ఈ పసుపుకుంకుమ కలిసినవే సీతారాములస్వరూపం. అలాంటి అక్షతలను సీతారామకల్యాణంనాడు వారికి సమర్పిస్తారు. ఆ అక్షతలనే భక్తులందరూ ఎంతో భక్తిప్రపత్తులతో తీసుకొని, తమ నెత్తిన పెట్టుకుంటారు. అంటే ఆ అక్షతలను భక్తితో తలపై ధరిస్తే సర్వశుభాలూ కల్గుతాయని పురాణాలమాట. ఇకపోతే ముక్తా క్షతలు అని ఇంకో అక్షతలున్నాయి. అవి ముత్యాలతో కలిసిన తలంబ్రాలు. వీటిని తలపై ధరిస్తే అహింసాతత్త్వం అలవడుతుందని భక్తుల నమ్మిక. ముత్యం అంటే మనసుకు సంబంధించింది. చంద్రునికి పాలవలె స్వచ్ఛంగా ముత్యాల హారమే ఉంటుంది. కాబట్టి ఈ ముత్యం మనస్సుపై ప్రభావం చూపుతుంది. కాబట్టి ముత్యాలతలంబ్రాలు ఎంతో శ్రేష్ఠతనూ, సర్వశ్రేయస్సునూ, అహింసాభావాన్నీ పెంపొందిస్తాయి. కాబట్టి మనమందరమూ కూడా ఈ జగత్కల్యాణంలో పాల్గొని సర్వ శుభాలను పొంది, అహింసాతత్త్వాన్ని అలవరచుకుందాం. ఈ కల్యాణంలో పాలుపంచుకుందాం.

ఈ కల్యాణానికి సంబంధించి ఎక్కడెక్కడ ఎన్ని విశేషాలున్నాయో అనే క్రమంలో ఒంటిమిట్టలో కూడా ఒక విశేషముంది. ఆ కల్యాణం ఎప్పుడెలా జరిగిందో? ఎలా జరుపబడుతుందో? మొదలైన వివరాలను కూడా తెలుసుకుందాం.

తిరుపతి - కడపమార్గంలో, కడపనుంచి 23 కిలోమీటర్లదూరంలో ఒంటిమిట్ట ఉంది. ఏడుశతాబ్దాల కాలంనుంచి ప్రసిద్ధిగాంచిన కోదండరామాలయం ఇక్కడ ఉండడమే ఒంటిమిట్టకు పేరు, ప్రతిష్ఠ. ధర్మసంస్థాపనం కోసం కోదండం ధరించి సీతాలక్ష్మణులతో శ్రీరామచంద్రుడు ఒకే శిలలో ఇక్కడ కొలువుదీరి ఉన్నాడు.

ఇక్కడ చైత్రశుద్ధనవమిని పురస్కరించుకొని పది దినాలపాటు ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగుతాయి. ఈ ఉత్సవాల్లో నవమినాడు పోతనజయంతి, ఆ తర్వాత గరుడసేవ, హనుమద్వాహనం, చతుర్దశినాడు రాత్రి సీతారామ కల్యాణం, మరుసటిఉదయం బ్రహ్మ రథోత్సవం, ఆ తర్వాత ఏకాంతసేవ భక్తుల్ని విశేషంగా ఆకట్టుకొనే ఉత్సవాలు. మరెక్కడా కనిపించని రాత్రిపూట కల్యాణోత్సవం ఇక్కడ జరుగుతుంది. ఇందుకోసం వినిపించే కథనాలు ఆసక్తిదాయకంగా ఉంటాయి కూడ.

చంద్రునికోరికే రాత్రికల్యాణం

పాలసముద్రాన్ని చిలికినప్పుడు అందులోంచి లక్ష్మీదేవి, చంద్రుడు జన్మించారు. వారిద్దరూ ఒకరికొకరు తోబుట్టువులౌతారు. సీతాదేవిగా జన్మించిన లక్ష్మీదేవికి మిథిలానగరంలో పగటిపూట వివాహమైంది. ఈ కల్యాణాన్ని చంద్రుడు చూచే అవకాశం లేదు. కలియుగంలో ఒంటిమిట్టలో ఏటా రాత్రిపూట జరిగే సీతారామకల్యాణాన్ని పున్నమినాటి ముందురోజు తనివి తీరా చూడగల్గుతున్నాడు. ఈ ఏర్పాటు బ్రహ్మోత్సవాల్లోనిది కనుక బ్రహ్మదేవుడు ఏర్పాటు చేశాడని కథనం.

రామావతారం పగటిపూట జరిగింది. దేవతలందరూ వచ్చి పుష్పవృష్టి కురిపించారు. చంద్రుడు రాలేకపోయాడు. కృష్ణావతారం రాత్రిపూట జరిగింది. దేవతలతో పాటు చంద్రుడూ పూలవాన కురిపించి సంతోషించాడు. రామావతార జననమూ, కల్యాణమూ రెండూ చూడలేకపోయానే అని విష్ణువుతో చంద్రుడు తన గోడు వెళ్లబోసుకున్నాడు. ఆ మాటలకు కలియుగంలో నా కల్యాణం చూద్దువు లెమ్మని విష్ణువు వరమిచ్చాడట. అలా చంద్రుని కోరిక కలియుగంలో ఒంటిమిట్టలో తీరుతోంది.

బుక్కరాయలు చంద్రవంశీయుడు. శ్రీరాముడు సూర్యవంశీయుడైనా ప్రజలను చల్లగా చూచి శ్రీరామచంద్రుడుగా పిలువబడుతున్నాడు. అందుకని ప్రజా సంక్షేమం కోసం నిర్వహించే శ్రీరామకల్యాణాన్ని చల్లని వెన్నెలసమయంలో ఏర్పాటు చేశాడనీ కొందరి ఊహ.

ఐనా చరిత్రను గమనిద్దాం. శ్రీరాముడు పునర్వసు నక్షత్రంలో జన్మించాడు. సీతమ్మ ఉత్తరఫల్గుని నక్షత్రంలో



జన్మించింది. సీతారామకల్యాణం ఉత్తరఫల్గునీ నక్షత్రంలో నిర్ణయమయింది. ధర్మసంస్థాపనంకోసం వసిష్ఠమహర్షి ఈ ముహూర్తం నిర్ణయించాడంటారు. ఆ ముహూర్తాన్నే ఒంటిమిట్టగుడిలో నిర్ణీతం చేశారు. ఆనాడు ఆ మహర్షి నిర్ణయించినట్లే ఈ ముహూర్తాన్ని విద్యారణ్యమహర్షి నిర్ణయించి ఉంటాడు. బుక్కరాయలు శిరసావహించి బ్రహ్మోత్సవాలు ప్రారంభించి ఉంటాడు. హైందవ ధర్మసంస్థాపనంకోసమే విద్యారణ్యులు, బుక్కరాయలు కంకణబద్ధులయ్యారని చరిత్రకు తెలిసిందే! ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల్లో తొలికల్యాణమహోత్సవలగ్నం రాత్రిపూట వచ్చి ఉంటుంది. లగ్నశుద్ధి, సప్తమశుద్ధి గుర్తించి సీతారామ కల్యాణం జరిపించి ఉంటారు. ఆ క్రమంలోనే ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలను అనుసరించారు. శ్రీరామజననంతో ప్రారంభమై కల్యాణం, రథోత్సవం, చక్రస్నానాలతో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

రెండుసంవత్సరాలుగా ఒంటిమిట్ట సీతారామకల్యాణం రాష్ట్రప్రభుత్వాధికారలాంఛనాలతో నిర్వహిస్తున్నారు. ఆలయం లోపల జరుగుతున్న సీతారామకల్యాణాన్ని ఆలయం బయటకు మార్చారు. లక్షజనం చూడవచ్చే ఈ కల్యాణం ఆరుబయట నిర్వహించడం భక్తులకు ఆనందదాయకంగా ఉంది. ప్రతి పూర్ణిమనాడు సీతారామకల్యాణం భక్తుల్ని అలరిస్తుంది. ఒకమారు ఒంటిమిట్టగుడిని దర్శించుకొన్న భక్తులు పునర్దర్శనం కోరుకుంటూ ఉంటారు.

సంప్రదాయం

బొట్టు !
బొట్టులోని గుట్టు!!

- శ్రీ వెలవలపల్లి
చంద్రశేఖరశర్మ

ఏ ప్రాంతానికైనా వెళ్తే ఆ ప్రాంతంలో ప్రజల కట్టూ-బొట్టూ చూస్తాం. అది వాళ్ళ సంస్కృతిని సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. అందులో బొట్టు మీద విశేషంగా వచ్చిన వ్యాసం ఇది.

మన హిందూదేశం ఆసేతుహిమాచలపర్యంతం వ్యాపించి ఉంది. అనాదిగా వివిధమతాలకు, జాతులకు నిలయమౌతూ వచ్చింది మనదేశం. భిన్నత్వంలో ఏకత్వాన్ని చూడగల్గిన విశాలదృక్పథం మనది.


ఒక జాతికో మతం, ఆ మతానికో సంస్కృతి ఉంటాయి. ఆ జాతియొక్క సంస్కృతి "వేషము- భాష, ఆచారం-వ్యవహారం, కట్టు-బొట్టు"లను పునాదిగా చేసుకొని పరిఢవిల్లుతోంది. ఇట్టివి ఏవీ లేకుండా ఏ జాతీ నాగరకజాతిగా మలచ బడలేదు. భాషతో సాహిత్యం, కట్టు-బొట్టులతో వేషం, ఆచారంతో వ్యవహారాలు పెంపొందించి ఆ జాతి తేజోవంతమౌతుంది. వీటన్నింటి ప్రాధాన్యంతోబాటు బొట్టు యొక్క ప్రాధాన్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇంటికి గుట్టు, చేనుకు గట్టు ఎలాగో జాతిరక్షణకు బొట్టు అంతగా ఉపకరిస్తుందని చెప్పొచ్చు.

"ఊర్ధ్వపుండ్రం, తిర్యక్పుండ్రం, నామం, బొట్టు, తిలకం" మొదలైన ఈ పదాలన్నీ సమానార్థ ప్రతిపాదికాలే. అసలు నామము పెట్టుకోవటంలోనే అది ఎందుకు అనేది మనకు అవగతమౌతుంది.

నామం అంటే పేరు. ఇక్కడ ఆ నామాన్ని మనం బొట్టును ధరించటం అనే అర్థంలో వాడుతున్నాం. ఆ విధంగా ధరించటంచేత మనం ఏ జాతివాళ్లం? ఏ మత స్థలం? అని మనం స్మరించుకుంటూ, ఎదుటివారికి కూడా తెలియజేసినట్లౌతుంది.

ఈ నామధారణలో ఆశ్రమధర్మాన్నిబట్టి స్త్రీ, పురుషభేదాల్నిబట్టికూడా మన పెద్దలు అనేకరకాల భేదాలను ఏర్పరచారు. అందునా స్త్రీలవిషయంలో ఇంకా లోతుగా పర్యాలోచించి సువాసినికి ఒక రకంగా, పూర్వ సువాసినికి మరొకరకంగా ఈ బొట్టు ధరించటాన్ని ఏర్పరచారు.

ఆసేతుహిమాచలపర్యంతం మనదేశంలో మూడు భేదాలు ప్రధానంగా మనకు కనిపిస్తాయి. వైష్ణవులు నిలువుగా ఊర్ధ్వపుండ్రధారణ, స్మార్తులు, శైవులు అడ్డంగా తిర్యక్ పుండ్రధారణ, స్త్రీలు మొదలైనవారు గుండ్రనిబొట్టును ధరించడం సర్వసాధారణంగా మనహిందువుల్లో కనిపిస్తుంది. ఇందుకు గాను "గోపీచందనం, భస్మం, గంధం, కుంకుమ"లు ఉపయోగిస్తారు.



వైష్ణవులనామధారణలో.....

వీరు దీపపువత్తి, వెదురుఆకు, తామరమొగ్గ, కలువమొగ్గ, మత్స్య, కూర్మ, శంఖాల ఆకారంలో ఈ నామాన్ని ధరిస్తూంటారు. ఇది విష్ణువుదేహంనుండి పుట్టినట్లుగా, సర్వపాపాలను నశింప జేసేదిగా తలచి ధరిస్తారు. త్రిపుండ్రాల్ని ధరించకుండా చేసిన కర్మ అపవిత్రమూ, విఫలమూ ఔతుందంటారు. ఆ ధరించడంలో కూడా పదిఅంగుళాల పరిమాణంగా ఉండేట్లు ధరించి నట్లైతే అది ఉత్తమోత్తమపక్షమని చెప్పబడింది. 9, 7, 6, 5 అంగు ళాలుగా ధరిస్తే మధ్యమం. 4, 3, 2 అంగుళాలుగా ధరిస్తే కనిష్ఠం. కేశవాది దామోదరనామాలు పన్నెండింటిని ఉచ్చరిస్తూ 'లలాట-ఉదర-పార్శ్వ-బాహు మధ్య-కుక్షి- పృష్ఠ' భాగాలందు

నామమును ధరించాలి. ఆ నామమునకు "శ్వేత-రక్త-పీత-శ్యామల" వర్ణాలను వాడటం పరిపాటి.

అందు సత్త్వగుణానికి శ్వేతవర్ణాన్ని, వశీకరణానికి రక్త వర్ణాన్ని, సంపదకు పీతవర్ణాన్ని, శాంతికి శ్యామలవర్ణాన్ని ప్రతి నిధులుగా భావిస్తారు. త్రిపుండ్రాల్ని ధరించటంలో అంగుష్ఠ, తర్జని, మధ్యమ, అనామికలను ఉపయోగించొచ్చు.

బొటనవేలు పుష్టిని, చూపుడువేలు ముక్తిని, మధ్య వేలు ఆయుర్దాయాన్ని, ఉంగరపువేలు అన్నాన్ని సిద్ధింపచేస్తా యని విశ్వాసం. గోటితో మాత్రము బొట్టును దిద్దుకోకూడదు.

శైవులనామధారణలో.....

త్రిపుండ్రమందలి మూడుగీతలు వేదాలకు ప్రతీకలు. పైగీత సామవేదంతోను, మధ్యగీత యజుర్వేదంతోను, క్రిందగీత ఋగ్వేదంతోను తుల్యములు. ఈ త్రిపుండ్ర ధారణయొక్క పర మార్థం త్రియాయుషసంజ్ఞకమని వాయు పురాణవాక్కు. ఈ త్రిపుండ్రధారణనే 'విభూతిధారణ' అని కూడా అంటారు. శ్రాద్ధ-యజ్ఞ-జప-హోమ-వైశ్వదేవ- దేవతార్చనాదులందు భస్మాన్ని ధరించేవాడు మృత్యువును కూడా జయిస్తాడు అని కాత్యాయనునిమాట. త్రిపుండ్రాలు బ్రహ్మ, విష్ణు, శివాత్మకాలు. దానిని ధరించినవానిని చూచి ఘోరభూతప్రేతపిశాచాలు పారి పోతాయట.

తిలకధారణసందేశం

అసలు నిలువుబొట్టు, అడ్డబొట్టు, చుక్కబొట్టు ఏది పెట్టినా అది ఒకదేశంలోని ఒకజాతియొక్క ''మత-సాంస్కృతిక- నాగరిక, ఆచార" వైశిష్ట్యాన్ని తెలియజేయటం మాత్రమే. అలాగే ఈ బొట్టు ఉన్నవారిని వారి మతము, ఆశయం, సంస్కృతి, ఆచారం మొదలైనవి చెప్పకనే చెప్తాయి.

వైజ్ఞానికపరంగా చెప్పాలంటే....

ఫాలభాగమందు మాత్రం విధిగా ఈ నామాన్ని, తిలకాన్ని ధరించాలి. ఎందుకంటే.....

మనదేహంలో ఉన్న నాడీగణమంతా "మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, జీవ" చక్ర సంపుటిలో విభజింపబడి ఉంది. పైన శిరస్సులో సహస్రార కమలంలో పరమాత్మ తేజోబిందురూపంలో ప్రకాశిస్తూ ఉంటాడు. ముక్కుకు ఇరువైపులా ఇడా-పింగళనాడులున్నాయి.

శ్రీ వేంకటేశ్వర పరబ్రహ్మణే నమః
మీరు హిందువులు. అందుకు గర్వపడండి!

నుదుటిపైన మీకు నచ్చిన బొట్టు
(తిలకం / చందనం / విబూది / నామం) పెట్టుకోండి!

స్నానం చేసి రోజుకొక్కసారైనా
వీటిలో ఏదో ఒక నామాన్ని 108 సార్లు జపించండి!



శ్రీ వేంకటేశాయ నమః,
ఓం నమో నారాయణాయ,
ఓం నమో భగవతే వాసుదేవాయ

మూలాధారచక్రంనుండి సుషుమ్నానాడి షట్చక్రాల్ని వెన్న పూసను కలుపుకుంటూ భ్రూమధ్యాన్ని చేరుతుంది.


కుండలినీశక్తియూ మూలాధారంనుండి బయలుదేరి భ్రూమధ్యభాగము కంతా వ్యాపించి, తెల్లనిసర్పంగా చుట్టబెట్టు కుని సహస్రారచక్రాన్ని చేరుకునేమార్గంద్వారా భృకుటి యందు మార్గాన్ని బంధించి పడుకొని ఉంటుంది.

అష్టాంగమెరిగినవారు ప్రాణాయామాభ్యాసంద్వారా ఆ కుండలినీశక్తిని అటునుంచి లేపి గెంటేసినపుడు ఆ సహస్రా రకమలము వికసించి, ఆ పరమాత్మయొక్క తేజోబిందు సాక్షాత్కారమౌతుంది. తద్దర్శనంవలన కలిగే ఆనందం, అను భూతి వర్ణనాతీతం.

ఈ బ్రహ్మాండమంతా పరమేష్ఠియొక్క ఒకానొక మూలతేజంనుండి అవతరించింది. ఆ జగద్బీజము "దూరం గమం జ్యోతిషాంజ్యోతి రేకం" అయింది. అది తేజోబిందు రూపం. పరబ్రహ్మతత్త్వమెరిగినవాని నొసట తేజోబిందు రూపంలో ప్రకాశిస్తూ ఉంటుంది. దానిని నిత్యము స్మరిస్తూ మహాత్ములు తాము పునీతులై, చూపరులచే కన్నెత్తి చూడశక్యం గాని తేజస్సుతో ప్రకాశిస్తూ ఉంటారు. అట్టి తేజోబిందువును దర్శింపగల్గటానికి గుర్తుగా నొసలు చందనంతో సకుంకుమ లేపనంగా బొట్టును తీర్చిదిద్దుకోవాలి.

అందుకే పెద్దలు ప్రాతఃకాలంలో భస్మాన్ని ధరించినా, భోజనప్రారంభానికి ముందుగా గంధముపై గుండ్రంగా కుంకుమతో బొట్టును తీర్చిదిద్దుకొని "అన్నం పరబ్రహ్మ స్వరూపం"గా సేవిస్తారు. ఈ విధంగా బొట్టులో దాగిన గుట్లు ఎన్నో! ఎన్నో! మరెన్నెన్నో....!!

కాబట్టి మనమందరమూ కూడా తిలకధారణను తప్పక గావిద్దాం. మన ఆచారవ్యవహారాలను అందరమూ పాటించి, మన ఔన్నత్యాన్ని నలుదిశలా చాటుకుందాం.



ఎప్పటికీ నీ దాసుడనే! రామా..!!

- శ్రీ ఇట్లం ప్రభాకరరెడ్డి

రాముడు భక్తసులభుడు. ఈయన నిర్మలమైనభక్తిని మాత్రమే కోరుతాడు. అంతేగాని రంగులహంగులకు, పదవులకు, పాండిత్యాలకు, శిష్టరీతులకు ప్రాధాన్యమీయనివాడు. అందుకు నిదర్శనమే గుహుడనే భక్తుడు.

గుహుడు ఒక నిషాదరాజు. నాగరికతలు, శిష్టసంప్రదాయాలు ఏమీ తెలీని ఆటవికుడు. రాముని గుణగణాలను, అద్భుతశక్తి సామర్థ్యాలను గురించి ఆనోటా, ఈ నోటా విని రామునిపై భక్తి పెంచుకున్నవాడు. రాముణ్ణి చూడాలని ఎన్నో ఏండ్లు ఆశతో కన్నులు కాయలు గాచేలా ఎదురుచూసినవాడు.

అతని కోరిక ఫలించే రోజు రానే వచ్చింది. అదే అతని భక్తికి నిదర్శనం. రాముడు సీతా లక్ష్మణులతో కూడి వనవాసానికి వచ్చాడు. ఆ సమయంలో గుహుడు శృంగిబేరపురానికి వచ్చాడు. గుహుడు ఆశ్చర్యంతో, ఆనందంతో వారిని చూశాడు. వారికి ఆశ్రయమిచ్చి, తన నావలోనే వారిని నది దాటించాడు. అలాంటి భక్తగుహుని భక్తికిమెచ్చి రాముడు గుహుని తన గుండెలకు హత్తుకున్నాడు. అతనిపై ఎనలేని ప్రేమను చూపాడు. ఇక్కడ రాముని నిర్మలమనస్సును చూశాడు గుహుడు. ఎప్పటికీ నేను నీ దాసుడనే రామా! అంటూ రామునిపై తన భక్తిని చాటుకున్నాడు.

ఒక మహాపురుషుడికి కష్ట సమయంలో అతిథ్యమిచ్చే అవకాశం దొరకటం తన అదృష్టంగా భావించాడు గుహుడు. రామునకు ఆతిథ్యమిచ్చే అవకాశం లభించిన గుహుడి ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి.

రఘువంశీయులంటేనే ఎంతోభక్తి

గుహుడు ఆటవికప్రభువు. గంగా తీరం అతని నివాసం. అతడు నౌకా బలం, కాల్బలం కల్గినవాడు. కత్తులు, ఈటెలు, అమ్ములవంటి అనేక ఆయుధాలను కల్గినవాడు. అడవిలోని మృగ, పక్షి, పదార్థసంపద, గంగలోని జలచర సంపదతో జీవించేవాడు. ఆ అడవిలో, బోయలు, కోయలు, చెంచులు, బెస్తలు నాగరికజీవనానికి దూరంగా జీవిస్తున్నారు. గుహుడు వారికి దైవంలాంటివాడు.

నౌకాదళం, ఆశ్వికదళం కల్గి మొక్కవోని ధైర్యం కలవాడు. బుద్ధికుశలతను కల్గి ఆశ్రితసంరక్షణ, అతిథి పూజ, త్యాగం మొదలైన ధర్మాలు కల్గి శృంగిబేరపురాన్ని పరిపాలిస్తున్నాడు.

గుహుడు రఘువంశీయులపై గొప్పభక్తి కలవాడు. దశరథుడంటే అతనికి గౌరవమర్యాదలు మెండు. శ్రీరామచంద్రుడిపై అతనికి ప్రత్యేక భక్తి విశ్వాసాలున్నాయి. గుహుడు ఆటవి కులరాజు ఐనా అత్యంతరామభక్తిపరాయణుడు.

భగవంతుడికి, జాతి, కులమత వివక్షత ఉండదు. తనను మనస్ఫూర్తిగా ఎవరైతే పూజిస్తారో వారికి భగవంతుడు దాసుడౌతాడు. తన భక్తులను ప్రేమతో ఆదరిస్తాడు.

సహృదయం, కరుణ ఉన్న వ్యక్తి సమాజాన్ని జయించగలడు

శ్రీరామచంద్రుడు గంగాతీరాన చెట్టునీడలో నిల బడున్నాడని (తత్‌క్షణమే ఉన్నవాడు ఉన్నట్లే) చెప్పులు కూడ తొడుక్కోక కులపెద్దలు, హితులు, మంత్రులు మొదలైన పరివారంతో కూడినవాడై నడిచి శ్రీరామునివద్దకొచ్చాడు. తానెంత గొప్పవాడైనా భగవద్దర్శనానికి పోయేటప్పుడు పాదరక్షలు తొడుక్కొనికానీ, వాహనాలమీదకానీ పోకూడదనే భక్తిభావన గుహునిద్వారా మనకు తెలుస్తోంది. గుహుడు శ్రీరామచంద్రుణ్ణి భగవంతునిగా భావించాడు.

తమకోసం వస్తున్న గుహుణ్ణి దూరంనుండే చూశాడు శ్రీరాముడు. లక్ష్మణునితో కలిసి మునివేషంలో ఉన్న శ్రీరాముని చూచి మిక్కిలి దుఃఖిస్తూ "శ్రీరామా! నీకు అయోధ్య ఎలాంటిదో 'శృంగిబేరపురం' కూడ అలాంటిదే! నీకు ఇక్కడ ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇక్కడే హాయిగా ఉండుమన్నాడు.

రామయ్యా! "నీవంటి అతిథి ఎవ్వరికైనా, ఎప్పుడైనా లభిస్తాడా?" అని వారికి స్వాగతం పలికి మంచి రుచికరమైన ఆహారపదార్థాలు తెప్పించాడు. కందమూలాలు తేనె మొదలైన పదార్థాలతో విందు ఏర్పాటు చేశాడు.

"నాయనా! మేము నీ సేవకులం! ఈ రాజ్యం నీదే. అయోధ్యలో పట్టాభిషేకం భంగమైతే శృంగిబేరపురంలో పట్టాభిషిక్తుడవు కమ్ము! మమ్ములను పరిపాలించు. ఇక నుంచి మేమందరమూ నీవుచెప్పిన విధంగా నడుచుకుంటాము. దేవా! నీరాకతో మేము ధన్యులమయ్యాం. ఈ భూమండలమంతా నీదే. నీవు అయోధ్యలో ఉన్నట్లే ఇక్కడా ఉండు. నిర్మలాత్మా! మమ్మల్ని ధన్యులను చేయటానికి ఏదేని పని చెప్పుమంటూ" చేతులెత్తి నమస్కరించి వేడుకున్నాడు.

దీన్నిబట్టి గుహుని భక్తిభావాలు ఎంతగొప్పవో తెలుస్తాయి. ఈ విధంగా రాముడికి దగ్గరయ్యాడు గుహుడు.

తన్ను పూజించేవారికంటే తన ఆశ్రితులను పూజించే వారివిషయమున భగవంతుడు విశేషంగా సంతోషిస్తాడట.

శ్రీరామచంద్రుడికి కావాల్సిన సౌకర్యాలు కల్పించి రాత్రివేళ రక్షణవిషయంలో జాగరూకులై ఉండండని తన వారికి ఆజ్ఞ చేశాడు.

రాముడు కటికనేలపై పడుకోవటాన్ని చూసి గుహుని మనస్సు తల్లడిల్లిపోయింది. రాముడు నారబట్టలు ధరించడాన్ని జీర్ణించుకోలేకపోయాడు. బాధతో దుఃఖించాడు. తాను ఏర్పాటుచేసిన పడకలపై నిద్రించటానికి ఇష్టపడని సీతారామలక్ష్మణులను చూసి మరింత దుఃఖించాడు.

మిక్కిలి పరాక్రమశాలియైన దానవులను ఎదురించకల్గే ప్రియపుత్రుడైన రాముణ్ణి ఇలా అరణ్యంపాలు చేసిన దశరథుడు భూమీమీద చాలాకాలం జీవించటం సాధ్యమౌతుందా? భూమి దిక్కులేనిదైపోతుంది కదా అంటూ దశరథుని మనసు తెలిసిన గుహుడు మిక్కిలి రోదించాడు. దీన్నిబట్టి గుహుడికి దశరథుడిపైనా, అతని కుమారుడైన శ్రీరాముడిపైనా ఎంత మమకారం, భక్తిశ్రద్ధలున్నాయో మనకు తెలుస్తుంది.

శ్రీరాముడు గుహునితో ఇలా అన్నాడు.

'మిత్రమా! నీవు కోరినవిధంగా మేమిక్కడ నివసించవచ్చు. కాని మనుష్యసంచారం లేని అడవుల్లో, పదిండ్లైనా లేని ఆశ్ర మాల్లో నివసించుమని కదా మా తండ్రి ఆదేశం. పదునాల్గు సంవత్సరాలు నివసించాలని కదా తండ్రి ఆజ్ఞ' అని శ్రీరాముడు గుహునికి లాలనగా చెప్పాడు.

రావణవధానంతరం భరద్వాజాశ్రమం నుండి శ్రీరాముడు హనుమంతుని భరతునివద్దకు పంపేటపుడు ముందుగా శృంగిబేరపురంలో దిగినపుడు, ఆత్మసముడైన గుహునికి తన వృత్తాంతమంతా చెప్పుమన్నాడు. అలా శ్రీరాముడు గుహుని తనతో సమానంగా భావించాడు.

'ఆత్మ సమః' పదంలోని అర్థాన్ని బాగా గుర్తించిన ఆంజనేయుడు శృంగిబేరపురంలో దిగి "సఖాతుతవకాకుత్థ్సః రామస్సత్య పరాక్రమః" అన్నాడు గుహునితో. భవిష్యత్తులో శ్రీరాముడు గుహుని గురించి ప్రస్తావిస్తే "భగవాన్ గుహః" అని అంటాడు.

అంతకంటె గుహునిపాత్రయొక్క ఔన్నత్యానికి నిదర్శనం ఏం కావాలి?

గ్రంథసమీక్ష

వాగ్దేవీస్తుతిః

వ్యాఖ్యాత- శ్రీ మేళ్లచెఱ్వు వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, **పుటలు-** 54 , వెల - రూ.20/-, **ఆకృతి -** 1/8 డెమ్మి ఆకృతి
ప్రాప్తిస్థానం - ఆర్.మోహనరావు, 404, జంజనం కాంప్లెక్స్, చీరాల - 523 155. **చరవాణి-**94401 15411

సంస్కృతవాఙ్మయంలో భోజరాజుస్థానం అద్వితీయమైంది. ఆయన స్వయంగా కవియగుటయేగాక నవరత్నాలపేరుతో తొమ్మిది మంది కవులను పోషించాడు. ఇతను రత్నావళి, వాగ్దేవీస్తుతిః వంటి కావ్యాలు వ్రాశాడు. మానవసంబంధాలను నెరపుతున్నది వాక్కు. ఈ వాక్కుకు అధినేత్రి వాగ్దేవి. ఆమే సరస్వతి.

ఆ తల్లి కరుణాకటాక్షవీక్షణాలుంటే విద్య అబ్బుతుందని పెద్దలంటారు. ఆ మహాతల్లి ఔన్నత్యాన్ని ఆనాడే స్తుతిస్తూ భోజరాజు అద్భుతమైన కావ్యాన్ని వ్రాశాడు. ఈ కావ్యం రాశిలో చిన్నదైనా వాసిలో మిన్నయైంది. ఇది సంస్కృతభాషలో ఉండటంవల్ల చాలా మంది పాఠకుల వద్దకు చేరలేకపోతున్నది. మేళ్లచెఱ్వు వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు సంస్కృతంలో భోజరాజు రచించిన వాగ్దేవీస్తుతికి తెలుగులో చక్కనివ్యాఖ్యానం వ్రాసి వెలువరించారు.

ఈ గ్రంథంలో ప్రతిశ్లోకానికి ప్రతిపదార్థం, భావం, విశేషాలు ఇవ్వబడ్డాయి. వివిధపురాణ, ఉపనిషత్తులసారాంశంతో చక్కని వ్యాఖ్యానం వ్రాసి పాఠకులకు అందించారు. ఇందులో ఎన్నో ఆధ్యాత్మికరహస్యాలు దాగి ఉన్నాయి. వాటన్నింటిని పూసగుచ్చినట్లు వ్యాఖ్యాత వివరించారు.

అదేవిధంగా సరస్వతీ శ్లోకాలుగానీ, స్తుతులుగానీ నేర్చుకోవటానికి కూడా ముందుకు రావాలి. సకలవిద్యలకు ఆలవాలమైన ఆ తల్లిశ్లోకాలు పఠించడం అవశ్యం. ఈ పుస్తకం చదివినవారం దరికి అలాంటి భావనే కలుగుతుంది.

ఆసక్తి కలిగి అర్థం తెలుసుకోవాలనుకునే వాళ్ళకు ఈ ఆంధ్ర వ్యాఖ్య ఒక కరదీపికగా ఉపకరిస్తుంది. సకల విద్యా అధిష్ఠాన దేవతయైన వాగ్దేవీస్తుతిని కంఠస్థంచేసి ఆ తల్లి అనుగ్రహం పొందవచ్చు. విద్యార్థులు ఈ స్తుతిని నేర్చుకొనేటట్లుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ఈ స్తోత్రపఠనం ద్వారా విద్యాప్రాప్తి, వాక్శుద్ధి కలగటంతో పాటు చక్కని ఉచ్చారణ కూడా అలవడుతుంది.

– డా॥ నాదెండ్ల శ్రీమన్నారాయణ

మానసార వాస్తుశాస్త్రము

రచయిత- డా॥ పెదపాటి నాగేశ్వరరావు; **పుటలు-** 900 పుటలు(రెండుసంపుటాలు), **ఆకృతి -**1/8 డెమ్మి ఆకృతి,
వెల - రూ.900/- (రెండుసంపుటాలు కలిపి), **ప్రాప్తిస్థానం -** డా॥ పెదపాటి నాగేశ్వరరావు, ఇ.నెం.బి-64,
దుర్గాబాయిదేశ్‌ముఖ్‌కాలనీ, శివంరోడ్, హైదరాబాద్ - 500 007. ఆంధ్రప్రదేశ్. **దూరవాణి -** 040-2740 8792.

మన భారతదేశపు ప్రాచీనవిద్యల్లో వాస్తువిద్య ప్రధానమైంది. ఇది వేదాంగంగా కూడా ప్రశస్తి పొందింది. ఈ శాస్త్రాన్ని ఎనిమిది, పదునెనిమిది, పదునారు, ముప్పదిరెండుసంఖ్యలతో వివిధమహర్షులు వెలువరించారు. ఋషులు, ఆచార్యులు, మహాత్ములు చేసిన కృషివల్ల ఈ శాస్త్రం లోకంలో సర్వజనోపయోగకరంగా నిలిచింది. అంతేగాకుండా అరువదినాలుగుకళల్లో స్థానం సంపాదించుకుంది.

భారతదేశంలో ఆసేతుహిమాచలం వెలసిన బృహత్తర, మహత్తరనిర్మాణాలు, దేవాలయాలు, రాజమందిరాలు, కోటలు, దుర్గాలు, సేతువులు, ఉద్యానాలు, దిగుడుబావులు, గిరిదుర్గాలు మొదలగు వాటిని చూచి విదేశీయులెందరో మన పూర్వుల నిర్మాణకౌశలాన్ని యాంత్రిక, తాంత్రికపరిజ్ఞానాన్ని మెచ్చుకొన్నారు. హరప్పా, మొహంజదారో నగరాలను కనుగొన్న విద్వాంసులు మన పూర్వుల నిర్మాణనైపుణ్యానికి ఆశ్చర్యచకితులయ్యారు. ఈ వాస్తుశాస్త్రప్రభావం వ్యక్తులపైన, సమాజంపైన గాఢంగా ఉంటుందని పెద్దలంటున్నారు.

ఈ వాస్తుశాస్త్రాన్ని ఎందరో వ్రాశారు. దాదాపు అందరి రచనల సారాంశంఒక్కటే. అందరి శాస్త్రాలు సంస్కృతంలోనే ఉన్నాయి. వీటిలో ప్రముఖమైనది మానసార వాస్తుశాస్త్రము. ఇందులో డెబ్బై అధ్యాయాలున్నాయి. మొదటి పన్నెండుఅధ్యాయాల్లో గృహవాస్తు, అటు తర్వాత నలుబదిఏడువరకు నగరవాస్తువిషయాలు విపులంగా చెప్పబడ్డాయి. నలభైఎనిమిదినుండి యాభైవరకుగల అధ్యాయాల్లో అలంకారణ, భూషణాలు వివరించబడ్డాయి. యాభైఒకటినుండి యాభైతొమ్మిదివరకు విగ్రహలక్షణాలు వివరించబడ్డాయి. అరవై నుండి అరవైమూడువరకు వాహనాలు వివరించబడ్డాయి. అటు తర్వాత అరవైనాలుగునుండి డెబ్భైవరకు వివిధవిగ్రహాలనిర్మాణానికి తగిన కొలతలు ఇవ్వబడ్డాయి. అందువల్ల వాస్తుశాస్త్రాల్లో ఇది సమగ్రమైందిగా చెప్పబడింది. అనువాదరచయిత యథాతథంగా ఈ మానసార వాస్తుశాస్త్రగ్రంథాన్ని చక్కగా అనువదించారు.

ఈ మానసార వాస్తుశాస్త్రాన్ని డా॥ పెదపాటి నాగేశ్వరరావు సరళమైన తెలుగుభాషలో అనువదించారు. మూలశ్లోకాలను ఇస్తూ అనువాదాన్ని కూడా ఇచ్చారు. కొన్ని క్లిష్టమైనఅంశాలకు విపులవ్యాఖ్యానం కూడా ఇచ్చారు. నేడు శాస్త్రసాంకేతికపరంగా ఎంతో పురోగతి సాధించినా వాస్తుశాస్త్ర ఆవశ్యకత చాలా ఉందని మనవారు గుర్తించారు. ఈ క్రమంలోనే పండిత పామరులందరూ గృహనిర్మాణవిషయంలో వాస్తుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ స్థితిలో తమంత తామే వాస్తును తెలుసుకొని ఆచరించుటకు తగినరీతిలో ఈ గ్రంథం వ్రాయబడింది. వెల కొంచెం ఎక్కువనిపించినా గ్రంథప్రాధాన్యందృష్ట్యా ఫరవాలేదనిపిస్తుంది. వాస్తుపరిజ్ఞానంకోరే వారందరూ చదువదగిన గ్రంథమిది.

– డి.సరళ

విద్య కల్పలత వలె నానావిధ ఫలాలను ఇస్తుంది

సీతమ్మ మాయమ్మ.. రామయ్య మాకు తండ్రి!

ప్రత్యేకం

– శ్రీమతి వి.ఉమారాణి

శ్రీరాముడు తెలుగువారి ఆరాధ్యదైవం. భారతీయులకు పారమార్థిక చింతన ఎక్కువ. అందులోనూ ఆంధ్రులకు శ్రీరాముడంటే ఉండే భక్తి, ప్రేమ, ఆప్యాయత, గౌరవ చెప్పనక్కరలేదు. రామ భజనలరూపంలోనూ, సీతమ్మ మేలుకొలుపుల రూపంలోను 'శ్రీరామ' నామం ప్రతి తెలుగు హృదయంలోను ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. అసలు తెలుగుదేశమే రామమయమై విరాజిల్లుతుంది.

ఒకప్పుడు ప్రతి కుగ్రామంలోనూ ఒక రామ మందిరముండేది. అక్కడ ప్రతీ సాయంకాలం రామభజన జరిగేది. పల్లెపల్లెలోనూ ఒక దీపం వెలుగుగా, ఒక పటం వేలుపుగా, సదుద్దేశం, సదాచారం శిల్పాలుగా కట్టబడిన దేవాలయాలివి. రక్తికి కృష్ణుడైతే కావచ్చుగానీ భక్తికి మాత్రం రాముడే.

రామాయణం నేటికీ మన ఇళ్లలో పారాయణ గ్రంథం.

స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం
కవీనాం కో దోషస్సతు గుణగణానా మవగుణః
యదేతై ర్నిశ్శేషై రపరగుణలుబ్ధైరివ జగ
త్యసా వేకశ్చక్రేసతతసుఖసంవాసవసతిః -జయదేవుడు

శ్రీరాముని గుణకీర్తనం చేయడం కవులదోషం కాదట! రాముని గుణగణ దోషమేనట. అవును మరి. 'గుణాః పూజా స్థానం గుణిషు న చ లింగం న చ వయః' అని కదా ఆర్యోక్తి!

అడవుల పాలైగూడా ఆర్తజనులను రక్షించినవాడు రాముడు. అమలిన ధర్మంతో ఆత్మసుఖాన్ని కోల్పోయినవాడు రాముడు. బలముంది కదా అని బలహీనుల్ని హింసించనివాడు రాముడు. అయోధ్యలో ఉన్నా, అడవుల్లో ఉన్నా ధర్మాన్ని ఆయన రక్షించాడు; ధర్మం ఆయన్ను రక్షించింది.



'రామ' అనే శబ్దాన్ని తెలిసి పలికినా-తెలీక పలికినా ఎటువంటి పలుకుల్లో భాగంగా పలికినా అవి జీడిపప్పు పలుకులై ముక్తి సుగంధాన్ని మనస్సుకు అందిస్తాయట.

ఒకానొక అరణ్యంలో వేటాడుతూ తిరుగుతున్న కిరాతకుల్ని ఎవరు ప్రశ్నించినా వారు వారి దినచర్యను ఈ విధంగా వివరిస్తున్నారట.

వనే చరామః వసు చాహరామః
నదీ స్తరామః నభయం స్మరామః
ఇతీరయంతో విపినే కిరాతాః
ముక్తింగతా రామపదానుషంగాః

"మేం అడవుల్లో తిరుగుతూ ఉంటాం **(చరామః)**. జంతువుల్ని వేటాడి అమ్మి ధనం తెచ్చుకుంటాం **(ఆహరామః)**. నదీనదాలు సులువుగా దాటేస్తూ ఉంటాం **(త రామః)**. భయం మా మనస్సులోకే రాదు **(న స్మరామః)**" అంటూ ఉంటే అనుకోకుండా ఆ మాటల్లో 'రామః రామః' అని పలుమార్లు రావడంవల్ల రామనామ సంకీర్తనం చేసిన ఫలం లభించి, వాళ్లు మోక్షం పొందగలిగారట. ఎంత చమత్కారం! లీలామానుష వేషధారియైన భగవంతునిసృష్టి ఈ సృష్టికే ఒక పెద్దచమత్కారం.

ఇలా రాముడు ప్రతి విషయంలోనూ, ప్రతిసందర్భంలోనూ మన జీవితాల్లో కలిసిపోయాడు. నిత్యం 'కౌసల్యాసుప్రజా రామ' అంటూ 'సుప్రభాతం'తోనే కదా ఏ ఊరైనా మేల్కొనేది.

ఇదంతా పక్కకు పెడితే, ఎంత వ్యాఖ్యానించుకున్నా రాముడు మనవాడు, మన తెలుగువాడు, మన సోదరుడు, మన అన్న, మన

తమ్ముడు. సీత మన తల్లి, మన అక్క. ప్రతి ఇంట్లో రాముడి పేరును తమపేరుతో కలుపుకుని పేరుపెట్టుకొని మురిసిపోతారు. రాముడు అందరికీ బంధువు, ఆపదలు తీర్చే స్నేహితుడు, అన్నం పెట్టే తండ్రి, ముక్తినిచ్చే దేవుడు. రాముడు పడిన కష్టాలను చూచి కన్నీళ్లు పెట్టి, సీతమ్మను ఇంటి ఆడపడుచుగా చూసుకుంటారు. ఒక్కనింద పడనివ్వరు - ఆ ఆదర్శ దంపతుల మీద. రామయ్య తండ్రినీ, సీతమ్మ తల్లినీ మనవాళ్లు అడుగడుగునా మననం చేసు కుంటారు. సీతారాములకష్టాలు తమవి. సీతారాముల ఎడబాటు తమకు విరహం. వారిప్రణయం తమ జీవితాల్లో మకరందం చిమ్ముతుంది. సీతారాముల కథలు - ఎన్ని చెప్పుకున్నా తనివి తీరదు - మన ఆంధ్రులకు. వారిని మన జీవితాల్లో భాగస్వాము లుగా చేసేసుకున్నాం.

సీతమ్మ వాకిటా చిరుమల్లె చెట్టు
చిరుమల్లె చెట్టేమొ చితకపూసింది
చెట్టు కదలాకుండ కొమ్మ వంచండి
కొమ్మ విరగకుండ పూలు కోయండి
అందులో పెదపూలు దండ గుచ్చండి
దాచుకో సీతమ్మ రాముడంపేడు!

సీతకు రాముడు పూలు పంపించడం అనే మనోహర భావనను పాటలలో నిక్షిప్తం చేసుకుని పరవశించిపోతుంటాం మనం.

మనం అన్నం తింటున్నా, పరమాన్నం వండుకున్నా రామునికి నివేదించకుండా తినం. ఇప్పటికీ అన్నం తినడానికి కంచం ముందు కూర్చునేటప్పుడు 'రామచంద్రా' అని కూర్చునే వాళ్లు ఎంతమందో!

రామచంద్రుడు పదునాల్గేండ్లు అరణ్యవాసం పూర్తి చేశాడు. ఎన్నో కడగండ్లకూ, దుఃఖానికీ లోనయ్యాడు. భార్యా వియోగంలో పరితపించాడు. చివరకు రావణసంహారం చేసి, విజయుడై సీతాలక్ష్మణ సమేతుడై అయోధ్యకు తిరిగి వచ్చాడు. మహావైభవంగా పట్టాభిషేక మహోత్సవం కూడా ముగిసింది. మరి అంతటి ఆనందసమయంలో విందుభోజనం ఉండాలి కదా! అడవిలో కందమూలాలతో కడుపు నింపుకుని కాలం గడిపిన సీతారామలక్ష్మణులకు జిహ్వ లేచివచ్చి ఉంటుంది! ఆ వంటకాల వివరాలు ఎంత చక్కనిపాటగా రూపుదిద్దుకున్నాయో!

వడ్డించి రయోధ్య వల్లభుల పంక్తీ
ప్రథమమే వడ్డించె పాయసాన్నములూ
సజ్జపాయసము పరిమళబియ్యముల పాయసాన్నములూ
రాజాన్నములు మంచి రమణి పాకములు
చిక్కుడుకాయ సిరిపొట్లకాయ
కాకరకాయతో గార వడియమునూ
అరటికాయ మొదలైన అట్టికూరలనూ
పనసకాయ మొదలైన పాకంపు కూర్లూ
తాలింపు కూరలు తరచుగా తెచ్చీ
అచ్చంగ కాచినా ఆవునేతూలూ
కర్పూర రసముతో పరిమళింపగను
అల్లమ్ము మొదలైన అరవై పచ్చళ్ళు
కందాను చేమాను కాయపెండలము
పెసరపప్పు మంచిసిరిసెనగపప్పు
అమర వడ్డింతురా అచ్యుతుల పంక్తి!

పధ్నాలుగు సంవత్సరాలు వనవాసం చేసి వచ్చిన సీతా రామలక్ష్మణులకు ఈశాకపాకాలన్నీ ప్రియమార వడ్డించుకున్నారు మన తెలుగువాళ్లు. మనం ఆనాటికీ ఈనాటికీ ఇంటింటా చేసుకునే కూరలూ, వంటకాలు ఇవే. శుభసమయాల్లో చేసుకునే పాయ సాన్నాలూ ఇవే! ఇంతలా మన ఇళ్లల్లో మనుష్యుల్లా కలసి పోయారు సీతారాములు.

ప్రతి సంవత్సరమూ ఎన్ని పండుగలువచ్చినా, శ్రీరామ నవమి పండుగమాత్రం ఎప్పుడెప్పుడొస్తుందా? అని అందరూ ఎదురుచూస్తుంటారు. ఎందుకంటే శ్రీరామనవమిఉత్సవాలు కన్నులపండువుగా, కర్ణపేయంగా జరుగుతూ ఉంటాయి. తొమ్మిది రోజుల వేడుకలు శ్రీరామనవమితో ముగుస్తాయి. ఒక్కోసారి నవమినాడు మొదలై నవరాత్రులు సాగుతాయి. హరికథలు, నాటకాలు, భజనలు, సంగీత కార్యక్రమాలు ఈ తొమ్మిదిరోజుల్లో జరిగినంత ఒక్కుమ్మడిగా మరెప్పుడూ జరుగవు. ఆ శ్రీరామోత్స వాలు చైత్రశుద్ధనవమినాడు ఎంత వైభవంగా జరుపుకుంటుం టారు. ఆ పదిరోజులూ సందడే సందడి!

సీ॥ వడపప్పు మిరియాల పానకంబులతోడ
చలివేంద్రములు కడు సందడించ,
భజనలు హరికథల్ భక్తబృందాలతో
పగలురాత్రులు గొప్ప సొగసులీన,
ప్రతియింట రామయ్య ప్రతియింట సీతమ్మ
క్రొత్తదంపతులౌచు కొలువుదీర,
ప్రతిగుండె హనుమకు ప్రతిరూపమై రామ
దండుగ జగముల నిండుచుండ,

తే.గీ. చైత్రమాసంబు సరిక్రొత్త చలువలీన
భక్తి సామ్రాజ్యవిస్తారభావములకు
మూలమై రామకల్యాణములు వెలుంగ,
గ్రామగ్రామాన జరుగు శ్రీరామనవమి!

ఇదీ ఒకనాటి మన పల్లెసీమలలోని శ్రీరామనవమి పండుగ అందం.

ముఖ్యంగా శ్రీరామనవమి అంటే ఊరికి హరికథలు చెప్పే హరి దాసులు వచ్చేవాళ్లు. ఆ పదిరోజులూ వాళ్లు చెప్పే కథలకు ఎగబడుతూంటారు సామాన్య ప్రజలు.

భక్తిమార్గంలో వ్యక్తిని ముక్తికి చేర్చే సాధనం హరికథా శ్రవణం. భక్తితత్త్వ ప్రచారమే ప్రాణంగా హరిదాసులు అవతరించారు. సర్వలోక శరణ్యుడైన పరమేశ్వరుణ్ణి త్రికరణశుద్ధిగా సేవించడమే భక్తి. అందుకే బ్రహ్మమానసపుత్రుడైన నారదుడు హరిదాసుగా మారి భక్తిసూత్రాలను ఉపదేశిస్తూ నిష్కామయోగియై హరికథాగానం చేస్తుండేవాడని ప్రతీతి.

ఆ రోజుల్లో గ్రామాలలో హరిదాసులు కాలికి మువ్వలు ధరించి, చేతిలో చిడతలు పట్టుకుని దేవాలయ అరుగులపై హరి కథాగానం చేసేవారు. సంకీర్తనం కూడా స్వామిని గూర్చిన కైంకర్యాలలో ఒకటి కదా!

రాముడు కోదండపాణి. కోదండం దుష్టశిక్షణకూ, శిష్ట రక్షణకూ సంకేతం. అతని కోదండపాణిత్వమే అతనికి కల్యాణం చేకూర్చింది. స్వీయకల్యాణానికి చేతిలో పూనిన కోదండాన్ని లోకకల్యాణానికి ఉపయోగించాడు-రాముడు. జగత్కంటక నివారణమే కోదండ విద్యాసారాంశం. శిష్టులనూ, బలహీనులను సంరక్షించడమే కోదండ ధర్మం. రామసింహాసనం రాజ్యకాంక్షకు ప్రతీక కాదు. ప్రజారక్షకు ప్రాతిపదిక. రాముడు రాజుగా ప్రసిద్ధికెక్కినవాడు కాడు, ప్రజారక్షకు రాజధర్మంగా వెలుగొందిన వాడు. వ్యక్తి స్వార్థపరుడైతే వ్యక్తిగా నిలుస్తాడు. అతడే ధర్మస్వరూపుడైతే ఆదర్శప్రాయుడుగా వెలుగొందుతాడు. ప్రజలకోసం బ్రతికిన రాముడు ప్రజాశక్తికి ప్రతీక. అందువల్లనే రాముడు సుగుణాభిరాముడయ్యాడు. గుణకీర్తనమంటే సార్వకాలీనమైన ధర్మప్రశంస. మానవ సమాజాభ్యుదయచరిత్రలో వ్యక్తి నిమిత్తమాత్రుడు; అతడు సాధించే ధర్మం నిత్యం! అదే అన్నికాలాలలో కీర్తింపబడే సత్యం!

ఆధ్యాత్మికకేంద్రాలైన ఆలయాలలో భగవంతుడు విగ్రహ రూపంలో సుప్రతిష్ఠితుడై జనావళిలో దైవప్రీతిని, పాపభీతిని పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాడు. ఇటు నిరుపేదల నుంచి అటు శ్రీమంతుల వరకూ తమ స్తోమతకు తగినట్లుగా మూలవిరాట్టుకు ఆభరణాలను, కానుకలను, కల్యాణోత్సవాలను జరిపించడం మంచిదే. కానీ, సువిశాల దేశంలో మారు మూల గ్రామాలలో దైనందిన జీవితావసరాలకే తమశక్తి యుక్తుల్ని వినియోగించుకుంటున్న అతిసామాన్యుల మానసాలలో భక్తి భావాలను ప్రేరేపించే హరిదాసుల పాత్ర ప్రశంసనీయం. నిరాడంబర జీవనంతో సాధారణ జనులలో తాము కూడా కలిసిపోయి, పేదల ముంగిళ్ల వరకూ గరుడకంబాన్ని వెలిగించుకుని హరికీర్తనలను పాడుకుంటూ పల్లె పల్లెకూ తిరిగి భక్తిభావ ప్రచారాన్ని నిర్వర్తించే ఈ నిరాడంబర హరిదాసు ఈ భక్తి ఉద్యమప్రచారంలో అత్యంత కీలకపాత్రధారి. ఈ హరిదాసులు శ్రీరామనామసంకీర్తనలు, శ్రీరామనవమిరోజుల్లో విన్పిస్తూ, ఒక సంప్రదాయవేషధారణతో, ఒక ఆధ్యాత్మికబంధువులా గుడిసె తలుపును తడుతూ, గుండెతలుపులు తెరిపిస్తూ ఒక భక్తిపూరిత వాతావరణాన్ని అప్పట్లో సృష్టించిన దాసరయ్యలను ఈనాటికీ మరచిపోలేము. వారివల్లే మనసు కొంతలో కొంతైనా దైవంవైపు మళ్లింది.

అందర్నీ పొగిడేవాణ్ణి ఎప్పుడూ నమ్మొద్దు

అంతా రామమయం

డా॥ కె.రవిచంద్రన్



సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకము.....
తక్కువేమి మనకూ రాముండొక్కడుండువరకు....
నను బ్రోవమని చెప్పవే.....

- లాంటి రామదాసు కీర్తనలు తెలుగువారి లోగిళ్లలో నిత్యం పల్లవిస్తూనే ఉంటాయి. ఈ కీర్తనలు వ్రాసిన రామదాసు రామభక్తిసామ్రాజ్యంలో ఓలలాడిన వాగ్గేయకారుడు. మనకు తెలుగులో ముగ్గురే ముగ్గురు భక్తిసామ్రాజ్య రాజులున్నారు. పోతరాజు, గోపరాజు, త్యాగరాజు అని ప్రస్తుతించుకోవడంలోనే కంచెర్లగోపన్న ప్రాముఖ్యత తెలుస్తోంది.

రామదాసు పాటలు ప్రజానీకానికి బాగా దగ్గర కావడానికి కారణం వాటిలోని సౌలభ్యతే. కారాగారంగోడలమధ్య అమానుషశిక్షలకు, కఠినపరీక్షలకు గురి అయి, కృశించి, రామకటాక్షం కోసం తపించి బాధామయహృదయంతో ఆలపించిన అమరకీర్తనలే భక్తరామదాసు కీర్తనలు. ఇవి ఎవరైనా పాడుకుని ఆనందించే అవకాశం కలిగి ఉంటాయి.

రామదాసు ప్రజాకవి! రామనామకాంతిపుంజాన్ని జగమంతా వెదజల్లిన రామదాసు ధన్యుడు, భజనకూటాలకు ఈయనే ప్రామాణికుడు. తన్మయత్వంతో హృదయం నుంచి వచ్చిన సరళ సంగీతరచనలు ఈయన పాటలు. ఆ కీర్తనల్లో పాండిత్యం, ప్రగల్భం ఎక్కువగా కనిపించదు. నిష్కల్మషం, అమాయకత, హృదయక్షోభ, ఆర్తి అడుగడుగునా కళ్లకు కట్టినట్లు అగుపడతాయి. ఎన్నో మహాకావ్యాలు సాధించలేని ప్రయోజనాల్ని ఒక రామదాసు కీర్తన సాధించింది.

ఆయన చిరకాలంగా ఖైదుజీవితం అనుభవిస్తూ, అనేక కష్టాలు సహిస్తూ ఎంతో ఆర్తిగా, ఎంతో దీనంగా–"సీతారామస్వామీ నే చేసిన నేరములేమి?" అని ఆలపిస్తూ ఉంటే కరిగిపోని గుండె ఉంటుందా? కన్నీరు కార్చని హృదయమూ, ద్రవించిపోని మనసూ ఉంటాయా? రామదాసు ఒక కావ్యం రాయనూ లేదు, పెద్దగా కవితావస్తువుల్ని ఆయన ఊహించుకోనూ లేదు.

